LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,231 | పేజీలు -12 | ఆదివారం -21 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## ట్రంప్ మాట బేఖాతరు.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

- దక్షిణ లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు
- వైమానిక దాడుల్లో దాదాపు 16 మంది మృతి
- ఇటీవలే అమెరికా-ఇరాన్ మధ్య ఒప్పందం



ఇరాన్-అమెరికా మధ్య తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన గంటల్లోనే మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. లెబనాన్ దక్షిణ ప్రాంతాలపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 16 మంది మరణించినట్లు అక్కడి ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. మిగతా 2లో

## అమెరికానే ఒప్పందం కోసం ఆత్రుత చూపింది: ఖమేనీ

- అమెరికాతో కుదిరిన ఒప్పందంపై ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ఆసక్తికర వ్యాఖ్యలు
- నిరాశతో ట్రంప్ అనేక ఒత్తిళ్లు తెచ్చినట్లు వెల్లడి
- ఒప్పందంపై తనకు భిన్నాభిప్రాయం ఉందని వ్యాఖ్య
- భవిష్యత్తులో అదనపు డిమాండ్లు తెస్తే అంగీకరించమని స్పష్టీకరణ



అమెరికా-ఇరాన్ మధ్య ఇటీవల కుదిరిన అవగాహన ఒప్పందంపై ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి



- ఇష్టారాజ్యంగా భూ విక్రయాలకు పాల్పడుతూ హైకోర్టు చేతిలో మొట్టికాయలు తింటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు.
- రియల్ ఎస్టేట్ బ్రోకర్‌కు ఉన్న విలువలు రేవంత్ రెడ్డికి లేవని, సీఎం వ్యవహారంరియల్ ఎస్టేట్ వ్యాపారులు సిగ్గుపడే విధంగా ఉందని విమర్శించారు.
- సీఎం అనే పదాన్ని తీసేసి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అని మార్చుకోవాలని సూచించారు

హైదరాబాద్ : ఇష్టారాజ్యంగా భూ విక్రయాలకు పాల్పడుతూ హైకోర్టు చేతిలో మిగతా 2లో

## గాంధీ సరోవర్‌కు రక్షణశాఖ

# గ్రీన్ సిగ్నల్

**మనకు ఎప్పటికీ ఆయనే స్ఫూర్తి**

**రాహుల్ బర్త్‌డే సందర్భంగా రేవంత్ విషెస్**

**దేశ వ్యాప్తంగా వేడుకలు జరుపుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు**

- దేశానికి రాహుల్ సేవలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించిన రేవంత్
- తెలంగాణ అటవీశాఖకు బహుమతిగా రోబోటిక్ ఏనుగు
- తెలంగాణ ప్రజల భద్రతకు, జంతు సంక్షేమానికి ప్రాధ్యానత ఇస్తూ..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.
- ఇప్పటివరకు ఊరేగింపులకు, సినిమా షూటింగ్‌లకు సజీవ ఏనుగులను వినియోగించేవారు.
- గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు, సీఎం రేవంత్ రెడ్డి (శుక్రవారం) కృతజ్ఞతలు తెలిపారు.
- రక్షణ మంత్రిత్వ శాఖ సహకారానికి తెలంగాణ ప్రభుత్వం తరుపున ధన్యవాదాలని పేర్కొన్నారు.
- మూసీ పునరుజ్జీవనలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు కీలక మైలురాయిగా భావిస్తున్నామని... మూసీ పరివాహక ప్రాంతాన్ని సాంస్కృతిక ప్రజా వారసత్వ ఆస్తిగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తేల్చిచెప్పారు.



గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు, సీఎం రేవంత్ రెడ్డి (శుక్రవారం) కృతజ్ఞతలు తెలిపారు. రక్షణ మంత్రిత్వ శాఖ సహకారానికి తెలంగాణ ప్రభుత్వం తరుపున ధన్యవాదాలని పేర్కొన్నారు. మిగతా 2లో

## మధ్యలోకి వస్తే ఖబడ్దార్.. మళ్లీ వెంటబడి ఓడిస్తాం

మంత్రి శ్రీధర్ బాబుకు కవిత మాస్ వార్నింగ్

సింగరేణి బాయిబాట కార్యక్రమంలో పాల్గొన్న కవిత

కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుతామని భరోసా

కార్మికులను కలవకుండా పోలీసులు ఆంక్షలు పెడుతున్నారని మండిపాటు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహించిన సింగరేణి 'బాయిబాట' కార్యక్రమం తీవ్ర రాజకీయ వేడిని రగిల్చింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును టార్గెట్ చేస్తూ తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కార్మికులకు, మాకు మధ్య రావాలని చూస్తే ఖబడ్దార్. గతంలో చేసిన తప్పులకే నిన్ను వెంటబడి ఓడించాం. మళ్లీ అదే పునరావృతమైతే వచ్చే ఎన్నికల్లోనూ నిన్ను వెంటాడి మరీ ఓడిస్తాం" అంటూ మంత్రి శ్రీధర్ బాబుకు ఆమె మాస్ వార్నింగ్ ఇచ్చారు. మిగతా 2లో

## నీట్ సూసైడ్ బాధిత కుటుంబాలకు కోటి పరిహారమివ్వండి




- నీట్ పేపర్ లీకేజీ వల్ల కొందరు విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతున్నారు.
- దేశవ్యాప్తంగా కొన్ని చోట్ల విద్యార్థులు ఆ టెన్షన్ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారు.

న్యూఢిల్లీ: నీట్ పేపర్ లీకేజీ వల్ల కొందరు విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. దేశవ్యాప్తంగా కొన్ని చోట్ల విద్యార్థులు ఆ టెన్షన్ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారు. మిగతా 2లో

## మల్కాజ్‌గిరి రౌడీలకు భయపడొద్దు.. కార్యకర్తలకు అండగా ఉంటాం

**పీవీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి**

- పిల్లలతో గడిపే ప్రతిక్షణం ఆనందభరితమే
- స్వామిరామానందతీర్థలో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్
- మల్కాజ్‌గిరి లో రౌడీయిజానికి పాల్పడుతున్న నాయకుడికి బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు.



హైదరాబాద్ : మల్కాజ్‌గిరి లో రౌడీయిజానికి పాల్పడుతున్న నాయకుడికి బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. మిగతా 2లో

## "భారత్, ఫ్రాన్స్‌లను కలిపే మరో ప్రధానాంశం ఫుట్‌బాల్.

**'మంచి ఆరోగ్యం, దీర్ఘాయువు కలగాలి'.. రాహుల్ గాంధీకి మోదీ శుభాకాంక్షలు**

- రాహుల్ గాంధీ 56వ పుట్టినరోజు
- రాజకీయ విభేదాలు పక్కనపెట్టి శుభాకాంక్షలు తెలపడం విశేషం
- భారత్-ఫ్రాన్స్ ఫుట్ బాల్ కనెక్షన్... ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు
- భారత్, ఫ్రాన్స్‌ను ఫుట్‌బాల్ కలుపుతోందన్న ప్రధాని మోదీ



భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య ఫుట్‌బాల్ క్రీడ ఒక కీలకమైన సాంస్కృతిక వారధిగా నిలుస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. పారిస్‌లో నిర్వహించిన 'బొంజౌర్ మోదీ' కార్యక్రమంలో మిగతా 2లో

## నెలాఖరులో రాష్ట్రానికి నితిన్ నబిన్



- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ రాష్ట్ర పర్యటన ఈనెలాఖరులో కొనసాగనుంది.
- ఢిల్లీ వెళ్లిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆయనతో భేటీ అయ్యారు
- రాష్ట్రంలో పార్టీ సంస్థాగత బలోపేతం, తాజా రాజకీయ పరిణామాలను రాంచందర్‌రావు నితిన్‌కు వివరించారు.

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ రాష్ట్ర పర్యటన ఈనెలాఖరులో కొనసాగనుంది. ఢిల్లీ వెళ్లిన మిగతా 2లో

## రైతాంగాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ భేషరతుగా

# క్షమాపణ చెప్పాలి

**దాన్యం కొనుగోళ్ల నుంచి ప్రభుత్వం తప్పుకుంటోంది**

**కేంద్ర కోటాల పేరుతో రైతులను మార్కెట్‌కు వదిలేస్తున్నారు**

**పెండింగ్ రైతుభరోసా బకాయిలు వెంటనే చెల్లించాలి: హారీశ్‌రావు**

- కేంద్రం ఆదేశాల మేరకే పంటలను కొనుగోలు చేస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని, వెంటనే రైతాంగానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు.
- సిద్దిపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్ సర్కార్ రైతాంగం పట్ల అవలంభిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు
- కేంద్రం పంటలను ఎంత కొనమంటే అంతే కొనుగోలు చేస్తాం.. ఏ పంట కొనుగోలు చేయమంటే అదే పంట కొనుగోలు చేస్తామని కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించారు.
- కేంద్రం కొనుగోలు చేయకుంటే ఇక ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

సిద్దిపేట : కేంద్రం ఆదేశాల మేరకే పంటలను కొనుగోలు చేస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని, వెంటనే రైతాం గానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. సిద్దిపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా మిగతా 2లో



## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



- రాష్ట్రంలోని మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు
- ఇందుకోసం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించామని, వాటితో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన అమలు చేస్తున్నామన్నారు.

రాష్ట్రంలోని మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి మిగతా 2లో

# ట్రంప్ మాట బేఖాతరు..

# లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

దీంతో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ ఆందోళనకరంగా మారింది.దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాలపై గురువారం రాత్రి నుంచి దాడులు కొనసాగుతున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. మరోవైపు హెజ్బొల్లా కూడా ఆ ప్రాంతంలో తీవ్ర ఘర్షణ జరుగుతోందని తెలిపింది. ఈ పరిణామం ఇరాన్–అమెరికా మధ్య కుదిరిన తాజా ఒప్పందానికి సవాల్‌గా మారింది. ఆ ఒప్పందం ప్రకారం లెబనాన్‌తో సహా అన్ని ప్రాంతాల్లో సైనిక చర్యలు వెంటనే నిలిపివేయాలి. అలాగే లెబనాన్ సార్వభౌమాధికారాన్ని గౌరవించాల్సి ఉంటుంది.అయితే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాత్రం వెనక్కి తగ్గేది లేదనే సంకేతాలు ఇచ్చారు. హెజ్బోల్‌లా నుంచి ముప్పు పూర్తిగా తొలగే వరకు లెబనాన్‌లో సైనిక చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. మరోవైపు ఇరాన్–అమెరికా ప్రతినిధుల మధ్య స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన తదుపరి చర్చలు కూడా వాయిదా పడ్డాయి. శాశ్వత శాంతి ఒప్పందంపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు.అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ. వాన్స్.. స్విట్జర్లాండ్ పర్యటనను వాయిదా వేసుకున్నారు. అధికారికంగా సాంకేతిక కారణాలే కారణమని వైట్‌హౌస్ తెలిపింది. కానీ, లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతుండటంతో ఇరాన్ తన ప్రతినిధి బృందాన్ని పంపడంలో జాప్యం చేస్తోందన్న వార్తలు వెలువడ్డాయి.ఇటీవలే అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేశారు. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుతాయన్న ఆశలు వ్యక్తమయ్యాయి. కానీ లెబనాన్‌లో తాజా దాడులతో ఆ ఆశలపై నీళ్లు చల్లినట్లైంది. ఒప్పందం తర్వాత మాట్లాడిన వాన్స్.. ఇజ్రాయెల్‌కు పరోక్ష హెచ్చరిక కూడా చేశారు. ప్రస్తుతం ప్రపంచంలో ఇజ్రాయెల్ పట్ల అత్యంత సానుకూలంగా వ్యవహరిస్తున్న నాయకుడు ట్రంప్ మాత్రమేనని వ్యాఖ్యానించారుఇప్పటికే యుద్ధంతో అల్లకల్లోలంగా మారిన పశ్చిమాసియాలో పరిస్థితులు ఏ దిశగా వెళ్తాయన్న దానిపై ప్రపంచ దేశాలు నిశితంగా గమనిస్తున్నాయి. లెబనాన్‌లో హింస ఆగకపోతే ఇరాన్–అమెరికా శాంతి ప్రయత్నాలకు గండిపడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## అమెరికానే ఒప్పందం కోసం ఆత్రుత చూపింది: ఖమేనీ

ఈ ఒప్పందం కోసం అమెరికానే ఎక్కువగా ప్రయత్నించిందని, అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ఒత్తిళ్లు, వివిధ రకాల దౌత్య ప్రయత్నాలు ఉపయోగించి ఒప్పందాన్ని సాధించారని పేర్కొన్నారు.సోషల్ మీడియా వేదికగా చేసిన ప్రకటనలో ఖమేనీ "అమెరికా అధ్యక్షుడు నిరాశతో అన్ని రకాల ప్రభావాలను ఉపయోగించి ఈ ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ప్రయత్నించారు. ఇరాన్ అధికారులు నిజాయతీగా చర్చలు జరిపారు. అయితే ఈ ఒప్పందంపై నాకు సూత్రప్రాయంగా భిన్న అభిప్రాయం ఉంది" అని తెలిపారు. అయినప్పటికీ ఇరాన్ ప్రజల హక్కులు, దేశ ప్రయోజనాలు, 'రెసిస్టెన్స్ ఫ్రంట్' ప్రయోజనాలు కాపాడతామన్న హామీతో ఒప్పందానికి అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు.భవిష్యత్తులో ఒప్పందానికి మించి అమెరికా అదనపు డిమాండ్లు చేయాలని ప్రయత్నిస్తే వాటిని ఇరాన్ అంగీకరించబోదని ఖమేనీ స్పష్టం చేశారు. దేశ ప్రజలు ఓర్పుతో ఉండాలని, ఒప్పందంలో పేర్కొన్న షరతులు అమలవుతాయో లేదో గమనించాలని ఆయన సూచించారు.ఈ ఒప్పందంపై సంతకాలు ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ ఆతిథ్యంలో వెసాయ్ ప్యాలెస్‌లో జరిగిన ప్రత్యేక విందు సందర్భంగా జరిగాయి. జీ7 సదస్సు ముగిసిన అనంతరం ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. మేక్రాన్ ఈ ఒప్పందాన్ని స్వాగతిస్తూ ఇది పశ్చిమాసియాలో శాశ్వత శాంతికి మార్గం సుగమం చేస్తుందని, అలాగే ప్రపంచ ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని తిరిగి పూర్తిస్థాయిలో తెరవడానికి సాయపడుతుందని పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

మొట్టికాయలు తింటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రియల్ ఎస్టేట్ బ్రోకర్‌కు ఉన్న విలువలు రేవంత్ రెడ్డికి లేవని, సీఎం వ్యవహారంరియల్ ఎస్టేట్ వ్యాపారులు సిగ్గుపడే విధంగా ఉందని విమర్శించారు. సీఎం అనే పదాన్ని తీసేసి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అని మార్చుకోవాలని సూచించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో బెదిరించి ప్రయివేటు భూములు లాక్కుంటున్నారని ఆరోపించారు.హిల్ట్ పాలసీ దేశంలో అతి పెద్ద భూ కుంభకోణమని పేర్కొన్నారు. హిల్ట్ పేరుతో 6 లక్షల కోట్ల రూపాయల దందా చేస్తున్నారని పేర్కొన్నారు.హిల్ట్ పాలసీపై ఛార్జ్ షీట్ రిలీజ్ చేస్తామని హెచ్చరించడంపై మండిపడ్డారు. పేద ప్రజలు బంజారాహిల్స్‌లో ఉండవద్దా...? అంటూ ప్రశ్నించారు.ఏసీబీ ఆఫీసు ముందు ఉన్న భూమిని వేలానికి పెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్‌ది ప్రజా పాలన కాదు. ప్రజా దోపిడీ పాలన ని విమర్శించారు. కేంద్రం కోటా ప్రకారమే ధాన్యం కొంటామని చేసిన ప్రకటననరైతులు రోడ్ల మీదకు రాకముందే ప్రభుత్వం ఇచ్చిన స్టేట్మెంట్ ను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.

## నీట్ సూసైడ్ బాధిత కుటుంబాలకు కోటి పరిహారమివ్వండి

అయితే ఆ బాధిత కుటుంబీకులకు కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే .. ఇవాళ ప్రధాని మోదీకి లేఖ రాశారు. ప్రవేశ పరీక్షల వివాదాల వల్ల ఆందోళనకు గురై ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని దీప్కే డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణపై విద్యార్థుల్లో ఆందోళన నెలకొన్నదని, దీని వల్ల ఆ విద్యార్థుల మానసిక ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు దీప్కే తన లెటర్‌లో ఆరోపించారు.మరో వైపు జూన్ 20వ తేదీన కాక్రోచ్ జనతా పార్టీ భారీ స్థాయిలో రెండో నిరసన ప్రదర్శనకు సిద్ధం అవుతున్నది. భారమైన హృదయంతో లేఖ రాస్తున్నానని, మన భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారిన ఈ అంశంపై మీరు తక్షణమే స్పందించాలని దీప్కే తన లేఖలో ప్రధానిని కోరారు. మన విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని వేడుకున్నారు. ఇటీవల దేశవ్యాప్తంగా 11 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. రీ–ఎగ్జామ్‌పై అపనమ్మకం ఏర్పడడం వల్ల విద్యార్థుల్లో ఆందోళన ఎక్కువైందన్నారు. జీవితం మొత్తం కష్టపడి పిల్లలను చదవిస్తే, ఆ కుటుంబాలు ఇప్పుడు పిల్లల్ని కోల్పోతున్నాయని దీప్కే తన లెటర్‌లో ఆరోపించారు.పరీక్షల వత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారంగా కోటి ఇవ్వాలని దీప్కే డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని కోరారు. మరో వైపు జూన్ 21వ తేదీన నీట్–రీఎగ్జామ్‌ను నిర్వహించనున్న విషయం తెలిసిందే.

# నెలాఖరులో రాష్ట్రానికి నితిన్ నబిన్

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ సంస్థాగత బలోపేతం, తాజా రాజకీయ పరిణామాలను రాంచందర్‌రావు నితిన్‌కు వివరించారు. రైతులకు మద్దతుగా చేపట్టిన బస్సుయాత్రతో రాష్ట్ర ప్రభుత్వంలో చలనం వచ్చిందని తెలిపారు. రైతాంగానికి మద్దతుగా నిలుస్తూ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నితిన్ నబిన్ ప్రశంసించారు. కాంగట?స్రకు బీజేపీనే ప్రత్యామ్నాయంగా ప్రజలు భావిస్తున్నారని రాంచందర్‌రావు తెలిపారు. బీఆర్‌ఎస్ రోజురోజుకూ బలహీనమవుతోందని, అంతర్గత తగాదాలు, నాయకత్వ బలహీనతల వల్ల ఆ పార్టీ అస్తిత్వం కోల్పోతోందని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలను గట్టిగా తిప్పిగొడుతున్నానని, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితర నేతలతో కలిసికట్టుగా కార్యాచరణ చేపట్టామని చెప్పారు. తెలంగాణలో పార్టీ కార్యక్రమాలను ఇదే జోష్‌తో కొనసాగించాలని రాంచందర్‌రావుకు నితిన్ సూచించారు. కాగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి నితిన్ నబిన్‌ను ఆహ్వానించినట్లు రాంచందర్‌రావు తెలిపారు. రాష్ట్ర పర్యటన సందర్భంగా నితిన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి హాజరవడంతో పాటు ఒక జిల్లాలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని పార్టీవర్గాలు తెలిపాయి. పార్టీ జాతీయ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత, మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నితిన్ తొలిసారిగా రాష్ట్రానికి వచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఈసారి ఉత్తర తెలంగాణ (వరంగల్ జిల్లా)లో ఆయన పర్యటన కొనసాగే అవకాశం ఉందని పార్టీవర్గాలు వెల్లడించాయి.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందుకోసం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించామని, వాటితో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన అమలు చేస్తున్నామన్నారు. గురువారం సచివాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ పనుల పురోగతిపై ఆ శాఖ మంత్రి అజహ రుద్దీన్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ మైనార్టీ సంస్థల చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉర్దూ అకాడమీ గోల్డెన్ జూబ్లీ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉర్దూ సంస్కృతిని ప్రతిబింబించేలా భారీ స్థాయిలో 'ముషాయిరా' కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే ప్రధాన కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఆధునిక సదుపాయాలతో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, ఇప్పటికే 20 పాఠశాలలు పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని, మరో 17 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. మైనార్టీ యువత స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు 'రాజీవ్ యువ వికాసం' పథకం ద్వారా పెద్దఎత్తున ఆర్థిక సహాయం అందించనున్నట్లు చెప్పారు. అలాగే క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం కోసం ప్రత్యేకంగా రూ.50 కోట్లను కేటాయించి, యువతకు ఉపాధి, స్వయం ఉపాధి రంగాల్లో ప్రోత్సాహకాలు అందించనున్నట్లు వెల్లడించారు. మొహరం వేడుకల సందర్భంగా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమానికి హాజరుకా వాలని మంత్రి అజహ రుద్దీన్ కోరగా భట్టి సాను కూలంగా స్పందించారు.దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో ఉద్యోగుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్‌ను గురువారం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సందర్శించారు. అక్కడ ఉద్యోగులకు కల్పించిన వివిధ రకాల మౌలిక సదుపాయాలను పరిశీలించారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్వావలంబన, ఉద్యోగులకు నాణ్యమైన భోజనం అందజేయడమే లక్ష్యంగా ఈ క్యాంటీన్లను ప్రభు త్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధప్రసాద్, టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేశ్ పాటిల్, డైరెక్టర్లు చక్రపాణి, శివాజీ, నరసింహ ఉన్నారు.

# గాంధీ సరోవర్‌కు రక్షణశాఖ గ్రీన్ సిగ్నల్

మూసీ పునరుజ్జీవనలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు కీలక మైలురాయిగా భావిస్తున్నామని... మూసీ పరివాహక ప్రాంతాన్ని సాంస్కృతిక ప్రజా వారసత్వ ఆస్తిగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెల్చిచెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్‌లోని బాపూఘాట్ (ఈసీ, మూసీ నదుల సంగమ ప్రాంతం) వద్ద 'గాంధీ సరోవర్' ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా బాపూఘాట్ వద్ద సుమారు 150 మీటర్ల ఎత్తులో మహాత్మా గాంధీ భారీ విగ్రహం, మ్యూజియం, లండన్ ఐ తరహా రాట్నం, సైక్లింగ్ ట్రాక్‌లు, బోటింగ్ సదుపాయంతో పాటు పలు పర్యాటక ఆకర్షణలు అభివృద్ధి చేస్తున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన డిజైనింగ్, డీపీఆర్ ఇదివరకే సిద్ధమయ్యాయి.తాజాగా పనుల నిర్వహణకు రక్షణ శాఖఅనుమతులు మంజూరు చేసింది. గోల్కొండ ఆర్టిలరీ సెంటర్ పరిధిలోని 83.818 ఎకరాల రక్షణ శాఖ భూమిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ భూమికి ఈ కీలకమైన క్లియరెన్స్ లభించడంతో బాపూఘాట్ వద్ద ప్రాజెక్టు నిర్మాణ పనులు మరింత వేగవంతం కానున్నాయి.నేడు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం. ఏఐసీసీ పిలుపు మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున బర్త్‌డే వేడుకలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాహుల్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. "మనకు ఎప్పటికీ స్ఫూర్తిదాయక నాయకుడైన రాహుల్ గాంధీ గారికి నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. భారతదేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడటం, సామాజిక న్యాయం అందించడం, ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపిస్తున్న అచంచలమైన నిబద్ధత కోట్లాది మందికి నిరంతరం కొండంత స్ఫూర్తినిస్తోంది. ఆయన దేశానికి, దేశ ప్రజలకు ఇలాగే తన నిరంతర సేవలను కొనసాగించాలి. రాహుల్ గాంధీ గారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సంతోషంతో, మరింత శక్తితో వర్ధిల్లాలని నేను మనస్ఫూర్తిగా దేవుడిని కోరుకుంటున్నాను" అంటూ సీఎం రేవంత్ రెడ్డి తన ట్వీట్ లో పేర్కొన్నారు.రాహుల్ గాంధీ బర్త్‌డే సందర్భంగా తెలంగాణవ్యాప్తంగా ఉన్న గాంధీ భవన్ సహా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కాంగ్రెస్ నాయకులు కేకులు కట్ చేసి స్వీట్లు పంచుతున్నారు. పలు ప్రాంతాల్లో పేదలకు అన్నదానాలు, ఆసుపత్రుల్లో పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.'కొంతమంది చేసిన కబ్జాలతో వేలాది మంది మునిగిపోతున్నారు. జీవితాంతం కష్టపడి సంపాదించిన సొమ్ము వరదలో కొట్టుకుపోతోంది. చెరు వులు, కుంటలను మనుషులు ఆక్రమిస్తే.. నీళ్లు మనుషులు నివాసం ఉండే కాలనీలను ఆక్రమిస్తున్నాయి. కబ్జాదారుల కోరలు పీకేందుకే హైడ్రాను తెచ్చాం. ఇది వారి వీపును సున్నం సున్నం చేస్తుంది. కబ్జాదారులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. అయితే కొంతమంది దీన్ని ఓ భూతంలా చూపిస్తున్నారు. అది ఏనాడైనా ప్రైవేటు ఆస్తుల జోలికి వచ్చిందా? చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల్లో వెలిసిన ఆక్రమణలను మాత్రమే కూల్చివేసింది. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా గండిపేట నుంచి గౌరెల్లి వరకు మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం.భారత్ ఫ్యూచర్‌సిటీ నిర్మించి తీరుతాం..' అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం గుర్రంగూడలోని అర్బన్ ఫారెస్ట్‌లో వనమహోత్సవం-- 2026 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి 'నాగలింగం' మొక్కను నాటారు. రోబోటిక్ ఎలిఫెంట్‌ను ఆవిష్కరించారు.రూ.17.82 కోట్ల అంచనాతో 102 ఎకరాల్లో చేపట్టబోయే ఎకో అర్బన్ పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.17.66 కోట్ల అంచనా వ్యయంతో పలుజిల్లాల్లో చేపట్టే అర్బన్ పార్కులు, ఎకో పార్కులు, వన్యప్రాణి సంరక్షణ, జూ ఆధునీకరణ, నివాస భవనాలు, పర్యావరణ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. 'హైడ్రా వనస్థలిపురంలోని దేవుడి భూములు సహా కబ్జాలో ఉన్న అనేక ప్రభుత్వ స్థలాలకు ఇప్పటికే విముక్తి కల్పించింది. చెరువులు, కుంటలు, నాలాలను పునరుద్ధరించింది. ముంపు ప్రాంతాల నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తోంది. రాష్ట్రపతి, ప్రధాని, ప్రధాన న్యాయమూర్తి, అనేక మంది కోటీశ్వరులు నివసించే దేశ రాజధాని ఢిల్లీ నాటి పాలకుల నిర్లక్ష్యం వల్ల నేడు విష వలయంలో చిక్కుకుపోయింది.అక్కడి గాలి, నీరు విషమైంది. రోడ్లు, పాఠశాలలు బంద్ చేయాల్సిన దుస్థితి తలెత్తింది. ముంబైలో వర్షం వస్తే 24 గంటలు బయటికి వెళ్లలేని పరిస్థితి. బెంగళూరులో ఎప్పుడు ఏమౌతుందో తెలియని దుస్థితి. అక్కడి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మన నగరాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించాం. విశ్వ నగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నాం. కాలుష్య రహిత నగరాన్ని ప్రజలకు అందివ్వడమే లక్ష్యం. జూబ్లీహిల్స్‌లోని కాసు బ్రహ్మానందరెడ్డి పార్కు తరహాలో 424 ఎకరాల విస్తీర్ణంలోని గుర్రంగూడ అర్బన్ పార్కును అభివృద్ధి చేస్తాంఆనాడు ఒక్క సిరీస్ ఫ్యాక్టరీతో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాలన్నీ కలుషితమయ్యాయి. అనేక మంది బతుకులు ఆగమయ్యాయి. ఆ కంపెనీ మూసివేత తర్వాతే ఇక్కడి భూములకు విలువ పెరిగింది. మూసీ కాలుష్యం వల్ల నల్లగొండ జిల్లాలో పుట్టే పిల్లల కాళ్లు, చేతులు వంకరపోతున్నాయి. సాయంత్రమైతే చాలు దోమలు దిల్‌సుఖ్‌నగర్ వాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.నల్లగొండ జిల్లా ప్రజలు విషంలోనే బతకాలా? మూసీ ప్రక్షాళన చేపట్టాలని, కాలుష్య రహిత అహ్లాదకరమైన నగరాన్ని ప్రజలకు అందించాలని 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తుంటే.. ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎన్జీటీ సహా ఇతర కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకుంటోంది. ఫ్యూచర్‌లేని వాళ్లు ఫ్యూచర్ సిటీని అడ్డుకుంటారా..?' అని సీఎం మండిపడ్డారు. నువ్వెట్టా గెలుస్తావో చూస్తా అంటూ పరోక్షంగా మాజీమంత్రి హరీశ్‌రావును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. 'ఇప్పటివరకు అభివృద్ధి అంతా నగరానికి అవతలి వైపే జరిగింది. ఎల్బీనగర్‌లో మాత్రం జరగలేదు. సంతోష్ నగర్, సైదాబాద్ అభివృద్ధి బాట పట్టలేదు. పాతబస్తీ, చిన్న గ్రామాలను వదిలేశారు. నిధులు ఇవ్వలేదు. మన ఓట్లతో గెలిచి మరోవైపు అభివృద్ధి పనులు చేసేవారు. మేం కోహెడలో అంతర్జాతీయ స్థాయి పండ్లు, పూల మార్కెట్‌ను తీసుకొచ్చాం. తాజాగా ఎల్బీనగర్ వాసులకు మంచి పార్కు అందించబోతున్నాం. ఎల్బీనగర్ అంటే నాకు ప్రత్యేక అభిమానం.

# రైతాంగాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి

సమావేశంలో రేవంత్ సర్కార్ రైతాంగం పట్ల అవలంభిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు.కేంద్రం పంటలను ఎంత కొనమంటే అంతే కొనుగోలు చేస్తాం.. ఏ పంట కొనుగోలు చేయమంటే అదే పంట కొనుగోలు చేస్తామని కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించారు. కేంద్రం కొనుగోలు చేయకుంటే ఇక ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.వరంగల్‌లో రైతు డిక్లరేషన్ పేరిట రాహుల్ గాంధీ రైతులకు బోనస్ కల్పిస్తామని, ఎంత పంట పండిస్తే అంత పంటను కొనుగోలు చేస్తామని ప్రకటించి నేడు చేతులెత్తేయడం శోచనీయమని అన్నారు. రాహుల్ గాంధీ జన్మదినం రోజున రేవంత్ రెడ్డి రైతు డిక్లరేషన్‌ను బొంద పెట్టాడని విమర్శించారు. రైతులకుబోనస్ లేదు. అన్ని పంటలకు మద్దతు ధరకు కొనదు. కేంద్రం ఏ పంటను కొనమంటే అదే పంటను కొంటం. ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.కేంద్రం మక్కలు, జొన్నలు కొనుగోలు చేయదని అటువంటప్పుడు మక్కలు, జొన్నలు కొనలేమని చేతులెత్తేస్తుందని విమర్శించారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ భేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అన్ని పంటలను కొనుగోలు చేశారని , రైతుకు మద్దతు కల్పించారని వెల్లడించారు.

ఇకపై ఎకరానికి రెండు యూరియా బస్తాలు మాత్రమే

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల జీవితాలతో ఆడుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎకరానికి రెండు యూరియా బస్తాలు మాత్రమే ఇస్తామని కొత్త సర్క్యులర్ ఇచ్చారని, ఆ రెండు కూడా ఒకటి ఈ నెలలో, ఇంకోటి వచ్చే నెలలో ఇస్తారని హరీష్‌రావు వెల్లడించారు. కేసీఆర్ హయాంలో ఆటో డ్రైవర్లకు చెప్తే యూరియా ఇంటి దగ్గర వేసి పోయేవారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతులంటే ఎందుకు ఇంత చిన్నచూపని అన్నారు.పంట బోనస్‌కు కోతలు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ధాన్యం కొనుగోళ్ల బాధ్యత నుంచి కూడా తప్పుకోవాలని చూస్తోందని బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. డిజిటల్ కేబినెట్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాలు రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసేలా ఉన్నాయని మండిపడ్డారు. ఇకపై కేంద్రం నిర్దేశించిన కోటాకు లోబడి మాత్రమే ధాన్యం కొనుగోళ్లు చేస్తామని చెప్పడం అంటే రాష్ట్ర ప్రభుత్వం వద్ద కొనుగోళ్ల నుంచి చేతులెత్తేసినట్టేనని పేర్కొన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనకపోతే వారు ఏం చేయాలన్న ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని హరీశ్‌రావు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పంట బోనస్ విషయంలో కూడా ప్రభుత్వం రైతులపై కొత్త షరతులు విధిస్తోందని హరీశ్‌రావు మండిపడ్డారు. కేవలం ఏడు రకాల సన్న ధాన్యాలకు మాత్రమే బోనస్ వర్తింపజేయడం ద్వారా సాగుపై ఆంక్షలు విధిస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు ధాన్యం కొనుగోళ్లకు పరిమితులు విధించడం రైతులను మార్కెట్ దయాదాక్షిణ్యాలపై వదిలేయడమేనన్నారు.కేసీఆర్ రైతన్నను రాజుగా నిలబెట్టారని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం రైతును ఆర్థికంగా దెబ్బతీసే విధానాలు అవలంబిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో నీటి నిర్వహణ విషయంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు విమర్శించారు. ప్రాజెక్టుల్లో నీటి కొరత ఉందని చెబుతూనే ఆంధ్రప్రదేశ్‌కు 10 టీఎంసీల నీటిని ఎందుకు వదిలారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుభరోసా చెల్లింపుల విషయంలో బహిరంగ సభలు నిర్వహించడం హాస్యాస్పదమని, గతంలో పెండింగ్‌లో ఉన్న మూడు విడతలతోపాటు ఈ వానాకాలం సీజన్‌కు సంబంధించిన రైతుభరోసా నిధులు కలిపి మొత్తం రూ.16,545 కోట్లను ఈ నెల 30న మధిర వేదికగా రైతుల ఖాతాల్లో జమ చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. స్థానిక మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ముఖ్య నాయకులు హాజరు. జగన్ 2.0లో కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని, ప్రతి కార్యక్రమం వారి చేతులమీదుగానే జరిపిస్తామని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. వచ్చే రెండేళ్లు పార్టీకి ఎంతో కీలక సమయం అన్న ఆయన, ఈ రెండేళ్లు ప్రతి కార్యకర్త పార్టీని భుజాన వేసుకోవాలని, పేద ప్రజలకు అండగా నిలుస్తూ, వారి సమస్యలపై పోరాడాలని కోరారు. నిత్యం ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు.నియోజకవర్గాల వారీగా ముఖ్య నాయకులతో భేటీ అవుతున్న శ్రీ వైయస్ జగన్, ఆ దిశలో రంపచోడవరం నియోజకవర్గంలో పార్టీకి చెందిన స్థానిక సంస్థల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలతో పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమయ్యారు.

# మల్కాజ్‌గిరి రౌడీలకు భయపడొద్దు.. కార్యకర్తలకు అండగా ఉంటాం

శుక్రవారం మల్కాజ్‌గిరి బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్కాజ్‌గిరిలో ఒకడు నేను గూండాను, రౌడీని అంటున్నాడు. నిన్ను కొట్టే రౌడీలు, గూండాలు మా దగ్గర కూడా చాలా మంది ఉన్నారని స్పష్టం చేశారు.ఏ రౌడీ వచ్చినా భయపడ వద్దని అవసరమైతే తానే అక్కడికి వస్తానని భరోసా ఇచ్చారు. పొరపాటున నాయకులు, కార్యకర్తలపై ఏ చిన్న కేసు పెట్టినా విడిపించుకుంటామని కార్యకర్తల్లో జోష్ నింపారు. అడ్డగోలు మాటలు చెప్పి నోటికొచ్చిన హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, 100 రోజుల్లోనే 420 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి 900 రోజులు అయింది. హామీల అమలు ఇంకెప్పుడు చేస్తారని నిలదీశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విద్యార్థులకు సూచించారు. గురువారం బేగంపేట బ్రాహ్మణవాడిలోని స్వామి రామానందతీర్థ మెమోరియల్ స్కూల్‌ను సందర్శించి ఆయన విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. అలాగే తలసాని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ 16 భాషల్లో ప్రావీణ్యం సంపాదించిన పీవీ నరసింహారావు దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని చెప్పారు.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ విద్యార్థులు జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. 2023లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రారంభించిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పిల్లలతో గడిపే ప్రతి క్షణం ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యా ర్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం కూడా అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు.స్వామి రామానందతీర్థ మెమోరియల్ స్కూల్‌కు అవసరమైన అదనపు తరగతి గదులు, ఆధునిక లైబ్రరీ నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తామని కేటీఆర్ హామీనిచ్చారు. విద్యార్థులకు అండగా నిలుస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్సీ వాణీదేవి సేవలను ప్రశంసించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు చేయూత అందించడం సమాజ బాధ్యత అని తల సాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ట్రస్ట్ కార్యక లాపాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యా సేవలను విస్తరింపజేస్తున్న ఎమ్మెల్సీ వాణీదేవిని ఆయన అభినందించారు. తలసాని ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం స్వచ్ఛందంగా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి నాణ్యమైన విద్యతో పాటు సరైన పోషకాహారం కూడా అవసరమని ఎమ్మెల్సీ వాణీదేవి పేర్కొన్నారు. పిల్లలకు సమతుల్య పోషకాహారం అందించినప్పుడే వారి మేధస్సు వికసిస్తుందన్నారు.

# "భారత్, ఫ్రాన్స్‌లను కలిపే మరో ప్రధానాంశం ఫుట్‌బాల్.

కార్యక్రమంలో భాగంగా ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఇరు దేశాల ప్రజలను ఈ క్రీడ ఎంతగానో అనుసంధానిస్తోందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు."భారత్, ఫ్రాన్స్‌లను కలిపే మరో ప్రధానాంశం ఫుట్‌బాల్. ప్రస్తుతం ఫుట్‌బాల్ ఫీవర్ తారాస్థాయికి చేరింది" అని మోదీ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం జరుగుతున్న 2026 ఫిఫా ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న ఫ్రాన్స్ జాతీయ జట్టుకు ఆయన ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.జీ7 సదస్సులో పాల్గొనడంతో పాటు ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే లక్ష్యంతో మోదీ ఫ్రాన్స్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో సాంకేతికత, నూతన ఆవిష్కరణలపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో సమావేశమైన ప్రధాని, పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. అలాగే, 'వివాటెక్ 2026' వంటి ప్రతిష్ఠాత్మక సాంకేతిక సదస్సులోనూ ఆయన పాల్గొన్నారు.రక్షణ, సాంకేతికత, సంస్కృతి వంటి కీలక రంగాల్లో భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య ఇప్పటికే బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. ఈ నేపథ్యంలో, క్రీడల ద్వారా కూడా ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను మరింత సుదృఢం చేయాలనే ఉద్దేశంతో ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ప్రధాని మోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవుడు ఆయనకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షించారు.శుక్రవారం రాహుల్ గాంధీ 56వ పుట్టినరోజు జరుపుకొంటున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా 'ఎక్స్'లో ప్రత్యేక సందేశం పోస్టు చేశారు. "లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు. ఆయన మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో ఉండాలని ప్రార్థిస్తున్నాను" అని మోదీ పేర్కొన్నారు. రాజకీయంగా తీవ్ర విభేదాలు ఉన్నప్పటికీ రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం.1970 జూన్ 19న జన్మించిన రాహుల్ గాంధీ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, మాజీ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ దంపతుల కుమారుడు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2004లో అమేథీ నుంచి తొలిసారి లోక్‌సభకు ఎన్నికయ్యారు. తర్వాత కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టారు. 2013లో పార్టీ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. 2017లో కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆ పదవికి రాజీనామా చేశారు. 2024 జూన్ 9న రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టారు.

# మధ్యలోకి వస్తే ఖబడ్దార్.. మళ్లీ వెంటబడి ఓడిస్తాం

బాయిబాట కార్యక్రమంలో భాగంగా కల్వకుంట్ల కవిత అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు అండర్‌గ్రౌండ్ మైన్‌లోకి దిగి కార్మికులతో ముఖాముఖి మాట్లాడారు. నల్లబొగ్గు బావుల్లో కార్మికులు పడుతున్న కష్టాలను, ప్రాణసంకట పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక కార్మికుడు తను అనుభవిస్తున్న ఇబ్బందులను వివరిస్తుండగా కవిత తీవ్ర చలనానికి లోనై మైన్ లోపలే కంటతడి పెట్టారు. కార్మికులకు తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, హక్కుల సాధన కోసం పోరాడుతామని భరోసానిచ్చారు.అనంతరం బొగ్గు గని వద్ద నిర్వహించిన భారీ గేట్ మీటింగ్‌లో కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, సింగరేణి యాజమాన్యంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర తెలంగాణకు ఆర్థిక వెన్నెముకగా నిలిచిన సింగరేణి సంస్థకు ప్రస్తుత ప్రభుత్వమే పెద్ద విద్రోహిగా మారిందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి దాదాపు రూ. 50 వేల కోట్ల బకాయిలు పెట్టడం వల్లే సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. అధికారులకు ప్రొడక్షన్ టార్గెట్లు పెంచడంపై ఉన్న శ్రద్ధ... కార్మికులకు కనీస సౌకర్యాలు, ఆధునిక పనిముట్లు కల్పించడంపై లేదని మండిపడ్డారు."అండర్‌గ్రౌండ్ మైనింగ్‌లో మెషినరీని అప్‌గ్రేడ్ చేయడం లేదు. మ్యాన్ చైర్ మీద 45 నిమిషాల పాటు ప్రయాణించడం వల్ల కార్మికులు తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడుతున్నారు. సింగరేణిలో ఇప్పటికీ బ్రిటిష్ కాలం నాటి దోపిడీ వ్యవస్థ నడుస్తోంది. జేఎంఐటీ లో ఉన్న వారికి తొమ్మిదేళ్లు గడుస్తున్నా ప్రమోషన్లు ఇవ్వకుండా అధికారులు వేధిస్తున్నారు" అని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు.తాను సింగరేణి కార్మికులను కలవకుండా ఉండేందుకు గత నాలుగు రోజులుగా పోలీసులు ఆంక్షలు పెడుతూ అడ్డుకుంటున్నారని కవిత ఆరోపించారు. అసలు సింగరేణి పరిధిలోకి పోలీసులకు అనుమతే లేదని, గేట్ మీటింగ్‌కు వస్తే కార్మికుల జీతాలు కట్ చేస్తామని యాజమాన్యం బెదిరించడం దుర్మార్గమన్నారు. ఒక్క కార్మికుడి జీతం కట్ చేసినా తాను ఇక్కడే గని ముందే ధర్నాకు కూర్చుంటానని హెచ్చరించారు. రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో హెచ్ఎంఎస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలోని కేసీఆర్ నగర్ కాలనీ, అంకుసా పూర్‌లో మంగళవారం రాత్రి, బుధవారం సాయంత్రం పానీపూరి తిన్న 31 మంది అస్వస్థతకు గురయ్యారని తెలిసిందే. వీరిని కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు.కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను గురువారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కేటీఆర్, హరీశ్‌రావు అస్వస్థతకు లోనైన వారు పూర్తిగా కోలుకునేలా వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు.ముందుగా ఈ ఘటన జరిగిన వెంటనే కేటీఆర్ స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు, అధికారులతో ఫోన్‌లో మాట్లాడి బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారని తెలిసిందే.హైదరాబాద్‌లోని బేగంపేట బ్రాహ్మణవాడిలో ఉన్న స్వామి రామానంద తీర్థ మెమోరియల్ స్కూల్‌ను బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సందర్శించారు.

## ప్రతిభకు పట్టం.. బోథ్ రెసిడెన్షియల్ విద్యార్థుల ఘనత

### టాపర్లను సత్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అదిలాబాద్ జిల్లా జూన్ 20 (లోకల్ గైడ్) విద్యాభ్యాసంలో పట్టుదల, కృషి ఉంటే లక్ష్యాలను సునాయాసంగా చేరుకోవచ్చని బోథ్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు మరోసారి నిరూపించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆ పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో ప్రత్యేకంగా సత్కరించారు.పదో తరగతి వార్షిక పరీక్షల్లో బోథ్ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఆర్. స్వాతి, కె. రిషిత అద్భుతమైన మార్కులు సాధించి ప్రతిష్టాత్మక బాసర ట్రిపుల్ ఐటీ లో సీట్లు దక్కించుకున్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు అత్యున్నత విద్యాసంస్థల్లో స్థానం సంపాదించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులతో టాపర్లుగా నిలిచిన విద్యార్థినులు అక్షయ, శ్రీజలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించారు. వారి ప్రతిభను కొనియాడుతూ, ఇదే స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదువును కొనసాగించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ విజయాల్లో భాగస్వాములైన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థుల ప్రతిభ జిల్లా గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సంగీత, వైస్ ప్రిన్సిపాల్స్ లత, మాధవి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీస్... మీ పోలీస్

## క్రమశిక్షణ, ఫిట్నెస్ పోలీస్ శాఖకు మూలాధారం

### వీక్లీ పరేడ్‌తో పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వం

### ఆరోగ్య పరిరక్షణతోనే సమర్థవంతమైన విధినిర్వహణ

### విధినిర్వహణ ఎంత ముఖ్యమో, ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం

### వీక్లీ పరేడ్ లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 20 (లోకల్ గైడ్) ఈ రోజు నిర్మల్ జిల్లా పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లాలోని సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, సిబ్బందికి వీక్లీ పరేడ్, జిల్లా ఎస్పీ ఆదేశానుసారం నిర్వహించడం జరిగింది.సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్ ప్రదర్శనని ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాగా ఉపయోగపడుతుందని, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విధులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది. ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు.పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని జిల్లాకు, తెలంగాణ పోలీస్ శాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు ,చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించి పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని హెచ్చరించారు. మరియు రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలన్నారు.మరియు సమయం దొరికినప్పుడు కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడపాలని, క్రమశిక్షణతో కూడిన విధులు నిర్వహించాలని తెలిపారు.ఈ పరేడ్ లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, నిర్మల్ డిఎస్పీశ్రీనివాస్,ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, కృష్ణ,సమ్మయ్య,రిజర్వ్ఇన్స్పెక్టర్లు రామ్ నిరంజన్ రావ్, శేఖర్,ఎస్ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరేడ్ గ్రౌండ్స్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం 24 గంటల కౌంట్‌డౌన్ కార్యక్రమంలో ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారు..



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 20 (లోకల్ గైడ్)హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం 24 గంటల కౌంట్‌డౌన్ కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి గారి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గౌరవనీయులు, వెంకయ్య నాయుడు, బండారు దత్తాత్రేయ, ఈటల రాజేందర్ తదితర ప్రముఖులు, సహచర ఎమ్మెల్యేలు మరియు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.కార్యక్రమంలో యోగ ప్రాముఖ్యతపై వక్తలు ప్రసంగిస్తూ, యోగ కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ మరియు ఆరోగ్యకరమైన జీవన విధానానికి మార్గమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగను నిత్య జీవితంలో భాగంగా చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## .ఓటర్ లిస్ట్ నవీకరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై ఖమ్మం క్యాంపు కార్యాలయంలో బూత్ లెవెల్ ఏజెంట్ల అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి తుమ్మల



లోకల్ గైడ్' ఖమ్మం మంత్రి తుమ్మల కామెంట్స్.సర్ పట్ల బీ.ఎల్. ఏ లు అప్రమత్తంగా ఉండాలి. ప్రత్యేక సమగ్ర సవరణ సర్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు క్రియాశీలకంగా ఉండాలి.సర్ అస్త్రంతో బెంగాల్ తమిళనాడు లో రాజకీయ తలరాత మార్చారు.మమత బెనర్జీ.... స్టాలిన్ ప్రభుత్వాలను సర్ దెబ్బకు గద్దె కూల్చారు.ఖమ్మం నియోజక వర్గంలో మ్యాపింగ్ అనుకున్న స్థాయిలో లేదు.ఓటర్ లిస్ట్ నవీకరణ లో కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్లు బూత్ లెవెల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలిఏ ఐ సీసీ...పీసీసీ ఆదేశాల ప్రకారం సర్ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్లు పార్టీ నాయకులు ఎంతో జాగ్రత్తగా ఉండాలి కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావాలంటే సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సప్తపది ఫంక్షన్ హాల్ లో మహిళా కాంగ్రెస్ సన్నాక సమావేశం



లోకల్ గైడ్ ' ఖమ్మం' ఈరోజు' మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సన్నాక సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబల్లి స్వర్ణ పాల్గొంటారు అలాగే తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కరాష్ట్ర తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రులు లితుమ్మల నాగేశ్వరావ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మా ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదర వైరా ఎమ్మెల్యేరాందాస్ నాయక్సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయ రాష్ట్ర గిడ్డంగ సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరావు రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యంమువ్వా విజయబాబు కార్పొరేషన్ చైర్మన్ ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కావున ఈ సన్నగ సమావేశంలో పాల్గొంటారు కావున మాజీ కార్పొరేటర్లు మరియు మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు గ్రామపంచాయతీ మహిళ సర్పంచులు మరియు వార్డ్ మెంబర్లు జిల్లా మహిళా కమిటీ సభ్యురాళ్లు మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాళ్ళు మండల కమిటీ సభ్యురాళ్లు గ్రామ కమిటీ సభ్యురాళు ఈ సన్నాక సమావేశం లో అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము

## లోక్ అదాలత్‌తో కేసుల సత్వర పరిష్కారం: జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు




అదిలాబాద్ జిల్లా జూన్ 20 (లోకల్ గైడ్)కోర్టుల్లో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా త్వరగా, సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు తెలిపారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్‌ను ఘనంగా నిర్వహించి జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు సివిల్, క్రిమినల్ కేసులను ఇరుపక్షాల రాజీ మార్గం ద్వారా విజయవంతంగా పరిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారమైతే కక్షిదారులకు కోర్టు ఫీజును తిరిగి ఇస్తామని వెల్లడించారు. ఎలాంటి ఖర్చు లేకుండా, ఇరుపక్షాలకు న్యాయం జరిగే ఈ సువర్ణ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా, సమయం, డబ్బు వృథా కాకుండా చూసుకోవడానికి లోక్ అదాలత్ ఒక అద్భుతమైన వేదికని కొనియాడారు. కక్షిదారులు పాత పగలను వీడి, పరస్పర అంగీకారంతో కేసులను ముగించుకుని ప్రశాంత జీవనాన్ని గడపాలని సూచించారు.అనంతరం జిల్లా న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీలు సైబర్ క్రైమ్ బాధితునికి లక్ష రూపాయల ప్రొసీడింగ్ కాపీని, భూసేకరణ లబ్ధిదారులకు 65,33,437/- విలువ గల రూపాయల చెక్కు ను అందజేశారు చేశారు.ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు నగేష్, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదుల సంఘం ప్రతినిధులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు, పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలపై బీఆర్ఎస్ నేతల సంచలన ఆరోపణలు!



అశ్వారావుపేట : లోకల్ గైడ్రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. స్థానిక శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ మంత్రి తుమ్మలపై సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్లలో ఆయన చూపిన భూముల వివరాలపై, అలాగే రాష్ట్రంలో మొక్కజొన్న రైతుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై పలు ప్రశ్నలు సంధించారు. ఈ మేరకు వారు మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు.షెడ్యూల్డ్ ఏరియాలో భూములు ఎలా వచ్చాయి తుమ్మల నాగేశ్వరరావు 2014 ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్‌లో దమ్మపేట మండలం, నాగుపల్లి గ్రామంలో తనకు 26 ఎకరాల 9 గుంటల భూమి ఉందని పేర్కొన్నారు. అయితే, ఇటీవలి 2023 నవంబర్ ఎన్నికల అఫిడవిట్‌లో అదే నాగుపల్లి గ్రామంలో 36 ఎకరాల 11 గుంటల భూమి ఉన్నట్లు చూపించారు. అంటే 2014 నుండి 2023 మధ్య కాలంలో అదనంగా 10 ఎకరాల 2 గుంటల భూమి పెరిగింది అని బీఆర్ఎస్ నేత వివరించారు. నాగుపల్లి 1/70 చట్టం వర్తించే షెడ్యూల్డ్ గిరిజన ఏరియా పరిధిలోకి వస్తుందని, గిరిజనేతరులకు ఇక్కడ రిజిస్ట్రేషన్లు నిషేధమని పేర్కొంటూ, ఈ 10 ఎకరాల భూమి ఆయనకు ఏ విధంగా దక్కిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మొక్కజొన్న కొనుగోళ్లలో ఘోర వైఫల్యం తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న అత్యధికంగా పండుతుందని నేతలు గుర్తుచేశారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో వేసిన పంట మార్చి నాటికే కల్లాల్లోకి వచ్చినప్పటికీ, ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్ట పోయారని ఆరోపించారు. ?వ్యవసాయ శాఖ సమాచారం ప్రకారం రాష్ట్రంలో 11 లక్షల 21 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని, ఎకరానికి 26 క్వింటాళ్ల చొప్పున లెక్కించినా దాదాపు 30 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు. కానీ, ప్రభుత్వం కేవలం 27.51 శాతం మాత్రమే కొనుగోలు చేసిందని, వ్యవసాయ శాఖ నివేదికలో 53.9 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని మండిపడ్డారు. రైతులు నష్టపోయి దళారులకు అమ్ముకున్న తర్వాత, ఏప్రిల్, మే నెలల్లో కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయడం మంత్రిగారి చేతగానితనానికి నిదర్శనమని విమర్శించారు.ఆంధ్రా కంపెనీకి మేలు.. ప్రభుత్వ ఖజనాకు గండి!బుగ్గపాడు ఫుడ్ ప్రాసెసింగ్ జోన్‌లో ఒక ఆంధ్రా కంపెనీకి ప్రయోజనం చేకూర్చేలా మంత్రి వ్యవహరించారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ అక్కడ ఎకరా భూమి ధరను రూ. 40 లక్షల 75 వేలుగా నిర్ణయిస్తే, సదరు కంపెనీకి మాత్రం ఎకరా రూ. 20 లక్షల చొప్పున 70 ఎకరాల భూమిని కేటాయించేందుకు క్యాబినెట్ ఆమోదం పొందేలా చేశారని దుయ్యబట్టారు.అంతేకాకుండా, సీతారామ ప్రాజెక్ట్ పరిధిలోని మొండివర్రె గ్రామం నుండి నిబంధనలకు విరుద్ధంగా 24 గంటల పాటు గ్రావెల్ మట్టి తరలిస్తూ మైనింగ్, ఇరిగేషన్, పోలీస్ శాఖలను గుప్పిట్లో పెట్టుకున్నారని ఆరోపించారు. రైతుల ప్రయోజనాలను విస్మరించి, తన అనుచరులకు, మిత్రులకు మేలు చేయడమే ధ్యేయంగా మంత్రి పనిచేస్తున్నారని నేతలు విమర్శించారు. అర్హత లేకున్నా రూ.1900 కోట్ల ప్రాజెక్ట్ రాఘవ లీలలు!?మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ టెండర్ల వ్యవహారంలో జరుగుతున్న అక్రమాలను బీఆర్ఎస్ నేత విపులంగా వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం కింద హైదరాబాద్ మురుగునీటి శుద్ధి కోసం రూ. 4,000 కోట్ల నిధులు కేటాయించగా, అందులో ఒక ప్యాకేజీ కింద రూ. 1,973 కోట్ల ప్రాజెక్ట్‌ను రాఘవ కన్‌స్ట్రక్షన్స్ దక్కించుకుందని తెలిపారు. ఈ టెండర్ దక్కించుకోవడానికి రాఘవ కంపెనీకి అర్హత లేదని, అందుకోసం వారు బి.వి.ఎస్.ఆర్ అనే అర్హత కలిగిన కంపెనీని 51 శాతం లీడ్ పార్ట్నర్‌గా పెట్టుకుని టెండర్ దక్కించుకున్నారని, కట్ చేస్తే టెండర్ చేతికి రాగానే, సదరు బి.వి.ఎస్.ఆర్ కంపెనీని పక్కనబెట్టి, రాఘవ కన్‌స్ట్రక్షన్స్ 51 శాతం లీడ్ పార్ట్నర్‌గా మారేలా రాష్ట్ర మంత్రిమండలితో జీవోపై సంతకం చేయించుకున్నారన్నారు. అర్హత లేని కంపెనీకి అంత పెద్ద ప్రాజెక్ట్ కట్టబెట్టడానికేనా ఈ మంత్రిమండలి పనిచేస్తోంది? అని ప్రశ్నించారు.చరిత్రలో ఎరుగని విచిత్రం: 'ఆర్థిక మంత్రి' పేషీ ముందే కాంట్రాక్టర్ల ధర్నా! ?10 శాతం టాక్స్ కమిషన్లు మేము ఇచ్చుకోలేం!?రాష్ట్ర సచివాలయంలో ఎన్నడూ లేని విధంగా డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేషీ ముందు 300 నుండి 400 మంది కాంట్రాక్టర్లు వచ్చి ధర్నాకు దిగడం దేశ చరిత్రలోనే విచిత్రమైన సంఘటన అని బీఆర్ఎస్ నేత ఎద్దేవా చేశారు. ఆ కాంట్రాక్టర్లు తమ బిల్లులు విడుదల చేయాలని ధర్నా చేయడం లేదని ప్రభుత్వం అడుగుతున్న 10 శాతం టాక్స్ కమిషన్లు మేము ఇచ్చుకోలేం అంటూ ధర్నాకు దిగారు. సచివాలయంలో ఆర్థిక మంత్రి పేషీ చుట్టూ ఇండో-పాక్ బోర్డర్ తరహాలో పోలీస్ సెక్యూరిటీ ఎందుకు పెట్టాల్సి వచ్చింది? కాంట్రాక్టర్లు కమిషన్ల ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటారనే భయంతోనే కదా!" అని వ్యాఖ్యానించారు.?సవాల్‌కు సిద్ధం.. ముగ్గురు మంత్రులూ ఫెయిల్!?ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులూ ప్రజా ప్రయోజనాలను గాలికొదిలేసి, స్వంత లాభాలు, కమిషన్ల కోసమే పనిచేస్తున్నారని, ప్రజా సేవలో వంద శాతం వైఫల్యం చెందారని బీఆర్ఎస్ ధ్వజమెత్తింది. తాము చేసిన ఈ ఆరోపణలన్నీ పక్కా ఆధారాలతో చేస్తున్నామని, దమ్ముంటే మంత్రులు తమ సవాల్‌ను స్వీకరించి బహిరంగ చర్చకు రావాలని, తాము అన్ని ఆధారాలు ప్రజల ముందు ఉంచుతామని బీఆర్ఎస్ నేతలు సవాల్ విసిరారు.

## నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గుడే ), జూన్ 20 : ఈ నెల 21న (ఆదివారం) జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. నీట్ పరీక్ష పునః నిర్వహణ ఏర్పాట్లపై శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా నీట్ పరీషను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 3456 మంది పరీక్షకు హాజరు కానున్నారని, ఈ మేరకు జిల్లా కేంద్రంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నాగారంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల/కళాశాల, బోధన్ పట్టణంలో రైల్వే గేట్ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో, డిచ్పల్లిలోని తెలంగాణ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బిల్డింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కళాశాల బిల్డింగ్, మాక్లూర్ లోని శ్రీ బిగాల కృష్ణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామని అన్నారు. కాగా, అభ్యర్థులు పరీక్ష ప్రారంభం అయ్యే సమయానికి కనీసం అరగంట ముందే లోనికి చేరుకోవాల్సి ఉన్నందున, నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని అన్నారు. నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు. బయోమెట్రిక్ సమయంలో ఏదైనా సమస్య తలెత్తి ధృవీకరణ పూర్తి కాకపోయినా, అభ్యర్థులను పరీక్షా గదిలోకి ప్రవేశించడానికి అనుమతిస్తారని, అయితే అభ్యర్థులు లిఖితపూర్వక హామీ పత్రాన్ని సమర్పించాలని, హామీ పత్రం నమూనా పరీక్షా కేంద్రంలో అందించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, గుర్తింపు కార్డు, అడ్మిట్ కార్డు తమ వెంట తెచ్చుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్ ఉపకరణాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబడవని అన్నారు. అన్ని కేంద్రాలలో తాగునీటి వసతి, ప్రథమ చికిత్స సదుపాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని, పకడ్బందీ నిఘా నడుమ సజావుగా పరీక్ష జరిగేలా చర్యలు తీసుకున్నామని, కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. కాగా, నీట్ పరీక్ష రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలు ఉండే అవకాశం ఉన్నందున విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టాలని అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలే కు సూచించారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రశ్నాపత్రం, సమాధాన పత్రాల తరలింపునకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 164 (బీఎన్ఎస్) నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని, అభ్యర్థుల సౌకర్యార్థం పరీక్ష సమయాలకు అనుగుణంగా బస్సు సర్వీసులు నడపాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో పరీక్షా కేంద్రాల నోడల్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వంగూరి వాచకం- నవరత్నాలు

1. మాటలు కోటలు
దాటితే వార్తలు
చేతలు మేతలు
అయితే వాతలు.

2.పువ్వు వికసిస్తే
పంచేది పరిమళం
నవ్వు ధరిస్తే
పెంచేది పరిచయం.

3.ఎన్నికలు వస్తున్నాయంటే
మారును నాయకుల తీరు
కోడెనాగు లాంటివారు సైతం
వానపాములు అవుతారు.

4.ఏకాంతం
ఓ అపురూప వరం
ఒంటరితనం
ఓ కంపర కలవరం.

5.ముక్కులను మురిపించేను
కాగిన కాఫీ
నరాలను పురికొల్పేను
తాగిన కాఫీ.

6.కాలములా
కరిగిపోని
త్యాగమిలా
మిగిలిపోని.

7.నాడు
స్నేహబంధం
నేడు
స్నేహమధ్యం.

8.ప్రవహిస్తూ వచ్చిన నది
సముద్రంలో కలిసి
పరవశించు పరవశిస్తూ
వచ్చిన మది
సమస్యల్లో కలిసి ప్రవహించు.

9.యాక్షన్
తీసుకునేవారు కొందరు
యాక్షన్
చేసే వారెందరో

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్



## పేట లో ముమ్మరంగా నాగు రావు నామాజీ సంపర్క్ అభియాన్



నారాయణపేట, జూన్ 20 (లోకల్ గైడ్ ),:భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశానికి నాయకత్వం వహిస్తూ విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భార తీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు నాగురావు నామాజీ ఆధ్వ ర్యంలో ముమ్మరంగా నారాయణపేట పట్టణంలో సంపర్క్ అభియాన్ కార్య క్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖ మేధావులు, విశిష్ట వ్యక్తులు, సమాజంలో గౌరవనీయ స్థానంలో ఉన్న పెద్దలను కలిసి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో గత 12 సంవత్సరాలుగా దేశంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం, దేశ భద్రత, సాంస్కృతిక పునరుజ్జీవనం, ధర్మ పరి రక్షణ మరియు భారతదేశ అంతర్జాతీయ ప్రతిష్ఠ పెరిగిన విధానాన్ని వివరించారు. పట్టణంలోని 10వ వార్డుకు చెందిన ప్రముఖ రిటైర్డ్ ఉపాధ్యాయులు పోలప్పని కలిసి, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదు పాయాల అభివృద్ధి, రైతు లు, మహిళలు, యువత, పేదల కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. అనంతరం సంబంధిత పుస్తకాలు, కరప త్రాలను అందజేసి వారి ఆశీర్వాదాలను పొందారు.అదేవిధంగా ఈనెల 21న నారాయణపేట పట్టణంలో నిర్వహించబడనున్న మేధావుల సమా వేశానికి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ పాల్గొనే కార్యక్రమానికి హాజ రుకావాలని పోలప్పని ఆహ్వానించారు.అనంతరం రిటైర్డ్ టెలికాం శాఖ అధికారి అనంతశయన స్వామి దేవాలయ అర్చకులు రఘుప్రేమాచార్య జోషి ని కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, భారతదేశ భద్రత, ధర్మస్థాపన కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి మరింత శక్తి, సామర్థ్యాలు ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంల పార్టీ నాయకులు శ్రీపాద కులకర్ణి , మాజీ కౌన్సిలర్ కృష్ణ , ఉషేనప్ప, పాండు,సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కిరణ్ ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వానాకాలం సిద్ధంలో రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేకుండా సరపర చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది.

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



లోకల్ గైడ్ .నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఈ వానకాలం సీజన్లో రైతులు పంటలు సాగు చేసుకునేందుకు ఎలాంటి ఎరువుల కొరత లేకుండా అవసరమైన ఎరువులను సరఫరా చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.శనివారం అయన నల్గొండ లోని తన క్యాంప్ కార్యాలయం ఇందిర భవన్ లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కలిసి "ఫర్టిలైజర్ బుకింగ్ యాప్" ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి



మాట్లాడుతూ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా ఎరువులకు సంబంధించిన సమస్త సమాచారాన్ని తెలుసుకోవచ్చని, ముఖ్యంగా ఎరువుల అందుబాటు, ప్రస్తుత పరిస్థితి, నిలువలు, సులభంగా తెలుసుకోవచ్చన్నారు. ప్రత్యకించి యూరియా అవసరమైన రైతులు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చని, పట్టాదారు పాసుపుస్తకం, పంట వివరాలను నమోదు చేస్తే రైతు పేరు పైన యూరియాను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఎకరాకు 2 బస్తాల చొప్పున ఇవ్వడం జరుగుతుందని, ఒక ఎకరా ఉన్నవారికి ఒకేసారి, 1 నుండి 5 ఎకరాలు ఆ పైన ఉన్న వారికి విడతలవారీగా యూరియాను సరఫరా చేయడం జరుగుతుందని, ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల వరకు యూరియాను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో సొసైటీలు, డిసిఎంఎస్ లు, 650 కేంద్రాలకు పైగా సరిపోను యూరియా ఉందని, ప్రతి రైతుకు యూరియా ఇవ్వడం జరుగుతుందని,ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.విద్యుత్తు అధికారులతో మంత్రి సమీక్షిస్తూ జిల్లాలో ఎలాంటి విద్యుత్ సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. ముఖ్యంగా పట్టణాలతో పాటు, గ్రామాలలో సమస్య రాకూడదని, విరిగిన స్తంభాలను సరిచేయాలని, ఎక్కడైనా కొత్త ట్రాన్స్ఫార్మర్లు అవసరం ఉంటే తక్షణమే ప్రభుత్వం ద్వారా ఇప్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. లోవోల్టేజి సమస్య రాకూడదన్నారు.మున్సిపల్ అధికారులతో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఈనెల 21న నిర్వహించనున్న యోగా దినోత్సవానికి సంబంధించిన టీషర్టులను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, విద్యుత్ అధికారులు, జిల్లా వ్యవసాయ అధికారి వి. వినోద్ కుమార్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, తదితరులు ఉన్నారు .

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు బయలుదేరిన నేతలు



నారాయణపేట జూన్ 20 (లోకల్ గైడ్ ),: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాలుగవ రాష్ట్ర మహాసభలకు మాగనూరు మండలం నుండి 300 మంది కూలీలు, వ్యవసాయ కార్మికులు అంగన్వాడి ఆశ కార్మికులు బయలుదేరి తరలి వెళ్లారు.శనివారంమాగ నూర్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రారంభించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు ,సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్ ప్రసంగించారు.ఉపాధి కూలీలకు కనీస వేతనం 600 రూపాయలు కల్పించాలని 200 పని దినాలు కల్పించాలని గత సంవత్సరం పనిచేసిన డిపెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ఉపాధి హామీ క్షేత్ర సహకులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలకు బయలుదేరిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మంగలి అశోక్, కృష్ణ మండల నాయకులు బోల్ల దేవప్ప, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే నర్సింలు, పుంజనూర్ బాలు, గొల్ల నరేష్, రాఘవేంద్ర,ఎస్ఎఫ్ఐ జిల్లా ంతీనాయకులు నయీామ్ అమ్రేష్, భద్ర మందిపల్లి విష్ణు, కొత్తపల్లి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వడ్డే రాజు, భూమానంద్, కురువ శంకరప్ప కొన్నిటి నర్సప్ప, శివప్ప ,హనుమంతు, గణేష్, అనిల్ మారెప్ప పరశురాం తయప్ప నాగరాజు తదితరులు ఉన్నారు

# రేవంత్ ది ఇందిరమ్మ రాజ్యం కాదు! హిట్లర్ రాజ్యం!!

### కాంగ్రెస్,బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కడైన యూరియా యాప్ ఉందా..?




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 20: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులు రైతులకు ఇచ్చిన ప్రతి హామీలు నెరవేర్చే వరకు , రైతులకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన పూర్తి మద్దతుగా ఉంటుందని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవనరెడ్డి అన్నారు.ఆర్మూర్ లో శనివారం ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ది ఇందిరమ్మ రాజ్యం కాదు, హిట్లర్ రాజ్యమని హెద్దెవా చేశారు. కాంగ్రెస్, బిజెపి పాలనలో ఉన్న ఏ రాష్ట్రాలలో ఎక్కడైనా యూరియా యాప్ ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి రోజురోజుకు దారుణంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. రైతుల సమస్యలపై స్పందిస్తూ ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోదీ, బాబు కనుసైగల్లో పని చేస్తున్నారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ సినిమాలు హిట్ అయినంత మాత్రాన ముఖ్యమంత్రి అవుతానని అనుకుంటే అది భ్రమేనని అన్నారు. పాన్ డబ్బాల లెక్క పది పార్టీలు పుడితే అందులో ఒక తోక పార్టీ జనసేన పార్టీ అని విమర్శించారు. తమ కౌన్సిలర్లకు ప్రోటోకాల్ ఇవ్వకుంటే 2 వేయిల మందితో మున్సిపాలిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు రైతు మిత్రుడిగా రైతు బంధు అందిస్తే, రేవంత్ రెడ్డి బూతు బంధుగా మారారని అన్నారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగుల పాలిట రేవంత్ రెడ్డి ఒక హిట్లర్‌లా మారాడని విమర్శించారు. ఇది ఇందిరమ్మ రాజ్యం కాదని, హిట్లర్ రాజ్యంగా, ఎమర్జెన్సీ రాజ్యంగా మార్చారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు బంధు, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలతో రైతులకు అండగా నిలిచామని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని మండిపడ్డారు. ఎకరానికి రెండు యూరియా బస్తాలు మాత్రమే ఇస్తామని ప్రభుత్వం కొత్త సర్క్యులర్ తీసుకువచ్చిందని, వాటిని కూడా విడతల వారీగా ఇస్తామని చెప్పడం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. కేసీఆర్ హయాంలో అవసరమైన ఎరువులు రైతుల ఇంటి వద్దకే చేరేవని గుర్తు చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతులంటే ఎందుకు ఇంత చిన్నచూపు అని ప్రశ్నించారు. రైతుల మోచేతులకు బెల్లం పెట్టి పంటలు కొనుగోలు చేయడం కుదరదన్నారు. వడ్లు, మక్కలు, జొన్నలు కొనుగోలు చేయకపోతే కాంగ్రెస్ నాయకుల ఇళ్ల ముందు రైతులతో కలిసి పంటలను పారబోస్తామని హెచ్చరించారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నెరవేర్చారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆర్మూర్ ప్రాంతంలో ఎర్రజొన్నల డబ్బులు రైతులకు అందకపోయిన సమయంలో రైతుల కోసం నిరాహార దీక్ష చేసి, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.13 కోట్లు చెల్లింపులు జరిగేలా చేసిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. రాహుల్ గాంధీ పుట్టినరోజు నాడే రైతు డిక్లరేషన్‌ను బొందపెట్టారని విమర్శించారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పి, ఇప్పుడు కేంద్రం ఎంత కొనమంటే అంతే కొంటామని చెప్పడం మాట తప్పడమేనన్నారు.ఎంత పంట పండితే అంత పంట కొనుగోలు చేస్తామని అనేక సందర్భాల్లో చెప్పి, ఇప్పుడు మాట మార్చడం రైతులను మోసం చేయడమేనని ఆరోపించారు. కేంద్రం చెప్పినట్టు వినడానికే అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. షాపులో లేని యూరియా యాప్‌లో ఎలా వస్తుందని ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా యూరియా యాప్ ఉందా అని ప్రశ్నించారు.రైతులతో పెట్టుకున్నవారు, కేసీఆర్‌తో గోక్కున్నవారు ఎవరూ మిగలలేదని పేర్కొంటూ, రైతులు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ప్రభుత్వ అసమర్థత వల్ల వేలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, దీనికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగుతుందని తెలిపారు.చివరిగా రైతులకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన పూర్తి మద్దతు ఉంటుందని, రైతుల హక్కుల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పి మాజీ ఛైర్మన్ దాదన్నగారి విఠల్ రావు,పట్టణ అధ్యక్షులు పూజ నరెంధర్,మాజీ జడ్పిటిసి సంతోష్,పట్టణ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న అశ్వారావుపేటకు హరీష్ రావు రాక

### హరీష్ రావు పర్యటనతో క్యాడర్‌లో కొత్త జోష్!



లోకల్ గైడ్ : అశ్వారావుపేట నియోజకవర్గంలో గులాబీ దళం సరికొత్త వ్యూహాలతో కదనరంగంలోకి దూకుతోంది. పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ ఈ నెల 23వ తేదీన బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అశ్వారావుపేట నియోజకవర్గానికి రానున్నారు. ఈ పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీ ముఖ్య నేతలు, క్షేత్రస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసేందుకు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో టిఆర్ఎస్ జిల్లా ఇన్చార్జి ఉప్పల వెంకటరమణ మీడియాకు వివరాలు వెల్లడించారు.?ఐదు మండలాల్లో సమన్వయ కమిటీలు హరీష్ రావు పర్యటనను గ్రాండ్ సక్సెస్ చేయడం కోసం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో ప్రత్యేక సమన్వయ కమిటీలను కో-ఆర్డినేషన్ కమిటీలు ఏర్పాటు చేశారు. ప్రతి మండల కమిటీలో 6 నుండి 8 మంది చొప్పున సభ్యులు ఉంటారని, మొత్తంగా దాదాపు 40 మందితో కూడిన ఈ భారీ సమన్వయ బృందం హరీష్ రావు పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తుందన్నారు.

**బూత్ స్థాయి కమిటీలతో పటిష్ట కార్యాచరణ!**

నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న 183 పోలింగ్ బూత్‌లలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి తిరుగులేని శక్తిగా మార్చేందుకు బీఆర్ఎస్ నాయకత్వం ఒక పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందులో భాగంగా ఒక బలమైన బూత్ ఆర్మీని రంగంలోకి దించుతోంది. ఈ వ్యూహాత్మక ప్రణాళిక ద్వారా ప్రతి బూత్ పరిధిలో ముగ్గురు చొప్పున నియోజకవర్గం మొత్తంలో దాదాపు 550 మందికి పైగా కార్యకర్తలు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పార్టీ బాధ్యతలను భుజాన వేసుకోనున్నారు.23న అవగాహన సదస్సు శ్రేణులకు దిశానిర్దేశంఈ నెల 23వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్థానిక శ్రీ శ్రీ కళ్యాణ మండపం హాల్‌లో భారీ అవగాహన సదస్సు జరగనుంది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొనబోతున్న హరీష్ రావు రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. నియోజకవర్గంలోని గులాబీ కార్యకర్తలు, నాయకులు అంతా భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ముఖ్య నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ నాయకులు కాసాని చంద్రమోహన్, జల్లిపల్లి శ్రీరామమూర్తి, జూపల్లి రమణారావు, సత్యవరపు సంపూర్ణ, రాజమోహన్ రెడ్డి, వగ్గెల పూజ, భూక్య ఉదయ జ్యోతి, సీతారామ స్వామి, భూక్య ప్రసాద్, జుజ్జురపు ఎంకన్న బాబు, దుజారపు శ్రీరామ్మూర్తి, స్వయం వీరభద్రం, రావు జోగేశ్వరరావు, పాలవలస జీవన్రావు నియోజకవర్గ వ్యాప్తంగా టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా చేసిన భూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి



ప్రజా ఆస్తులను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

భూ కబ్జాదారులకు ప్రభుత్వం అండగా నిలవడం సిగ్గుచేటు

ప్రజల భూములను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.

భూ కబ్జాను పరిశీలించిన ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి

నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 20: నిజామాబాదు జిల్లా ఆర్మూర్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వద్ద జరిగినట్లు ఆరోపిస్తున్న భూ కబ్జాను జనతా గ్యారేజ్ క్రైమ్ నెం.20 -- కబ్జా నెం.02 కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి శనివారం పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా కాకుండా హిట్లర్ గా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలది ఫెవికాల్ బంధమని, ప్రజలను మోసం చేసే రాజకీయాలకు రెండు పార్టీలు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే (బి జే పి ) దాదాపు రూ.20 కోట్ల విలువైన భూమిని కబ్జా చేశారని, సర్వే నంబర్లు 444, 445, 446, 462/2లోని 5 ఎకరాల అసైన్‌మెంట్ భూమిని ఆక్రమించారని పేర్కొన్నారు. అసైన్‌మెంట్ భూమిలో నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను వెంటనే తొలగించాలని, కబ్జా చేసిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.1.35 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మధ్యలో కంచె వేయడం ఆర్మూర్ ఎమ్మెల్యే అవినీతికి నిదర్శనమని మండిపడ్డారు. విద్యార్థినుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లా మంత్రి, కలెక్టర్, ఆర్డీఓ వెంటనే జోక్యం చేసుకుని భూ కబ్జాపై సమగ్ర విచారణ జరపాలని, కబ్జా చేసిన భూమి నుంచి అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజా ఆస్తులను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, భూ కబ్జాదారులకు ప్రభుత్వం అండగా నిలవడం సిగ్గుచేటని విమర్శించారు.చర్యలు తీసుకోకపోతే ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలే ఉద్యమించి కబ్జాలను తొలగిస్తారని హెచ్చరించిన ఆశన్నగారి జీవన్ రెడ్డి. ప్రజల భూములను కబ్జా చేసిన వారిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనతా గ్యారేజ్ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజా ఆస్తుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు పూజ నరెంధర్,బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు చిన్నారెడ్డి,సుంకరి రవి,రాజేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# హ్యాం రోడ్ల నిర్మాణ శంకుస్థాపనకు పనులు వేగవంతం చేయాలి.

హ్యాం రోడ్ల శంకుస్థాపన పైలాన్ పనులను పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి.



లోకల్ గైడ్ .నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్ర లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలో త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించనున్న హ్యాం రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న దృష్ట్యా శనివారంరాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హ్యాం రోడ్ల శంకుస్థాపన పైలాన్ పనులను పరిశీలించారు.పనులు వేగవంతం చేయాలని ఆయన ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. శనివారం మంత్రి కనగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలో హ్యాం రోడ్ల శంకుస్థాపనకై నిర్మిస్తున్న పైలాన్ పనులను తనిఖీ చేశారు.ఈ



సందర్భంగా పైలాన్ పనులను పరిశీలించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ 13500 కోట్లకు సంబంధించిన పైలాన్ ఎప్పుడు గుర్తుండిపోయేలా నిర్మించాలని, ముఖ్యంగా పైలాన్ చుట్టూ కిందివైపున మూడు రంగుల కలర్ వేయించాలని, అలాగే పెద్ద అక్షరాలతో రోడ్లు, భవనాల శాఖ పేరు అగుపించేలా రాయించాలని, రైలింగ్ తో పాటు, పైలాన్ చుట్టూ అందంగా తీర్చిదిద్దాలని, సాయంత్రం సమయాల్లో గ్రామస్తులు, ప్రజలు పైలాన్ వద్ద గడిపే విధంగా పచ్చ గడ్డి తో తీర్చిదిద్దాలని మంత్రి ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.అంతకుముందు మంత్రి ఎన్జి కళాశాల మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. బహిరంగ సభకు హాజరయ్యే ప్రజలు, ఏర్పాటు చేయాల్సిన కుర్చీలు, టెంట్లు, ఎల్ఈడి స్క్రీన్లు, పార్కింగ్ ఇతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్లతో చర్చించారు. అంతేకాక ఆ రోజు పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని, బహిరంగ సభకు హాజరయ్యే వారికి అవసరమైన ఏర్పాట్లను చేయాలని అధికారులు ఆదేశించారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ , స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ గణేష్, ఇరిగేషన్ సి ఈ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కనగల్, నల్లగొండ మాజీ జెడ్పిటిసిలు నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, గుమ్ముల మోహన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్ , పలువురు అధికారులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# పేటలో నేడు జరిగే మేధా వుల సదస్సును జయప్రదం చేయండి.రఘువీర్ యాదవ్



నారాయణపేట జూన్ 20:బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యం లో జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ అధ్యక్షతన జూన్ 21న మధ్యాహ్నం మూడు గంటలకు పోలేపల్లి ఫంక్షన్ హాల్ లో జరగుతున్న మేధా వుల సదస్సు విజయవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ కోరారు.ఈ సదస్సులో విశిష్ట అతిథు లుగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు, మాజీ ఎమ్మెల్సీ,మాజీ భారత బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు ముఖ్య అతిథిగా పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ, అతిథులుగా నాగురావు నామాజి, కొత్త కాపు రతంగపాణి రెడ్డి పాల్గొంటారనీ తెలిపారు.. ప్రపంచం మెచ్చిన విశ్వ నాయకుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ గత 12 సంవత్సరాల కేంద్ర ప్రభుత్వ పాలనలో అట్టడుగు బడుగు బలహీన వర్గాల వారికి అందించిన పథకాల గురించి,భారత భద్రత గురించి ప్రపంచవ్యాప్తంగా తీసుకున్న చర్యల వల్ల యుద్ధ వాతావరణంలో కూడా ప్రశాంత భారతాన్ని మనకు చెసి చూయించిన భారత ప్రధాని గురించి మేధావులు తెలుసుకొని సామాన్య జనానికి అర్థం చేయించే విధంగా మేధావు లు ఈ మేధావుల సభలో పాల్గొని సభను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# నానక్ రామ్ గూడా రోడ్డుకు ట్రంపు పేరు పెట్టి ఆలోచన విరమించుకోవాలి .



లోకల్ గైడ్ .నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.హైదరాబాద్ నగరంలోని నానక్ రామ్ గూడా రోడ్డుకి ట్రంప్ పేరు పెట్టే ఆలోచన విరమించుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు.శనివారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సుభాష్ విగ్రహం దగ్గర నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ఫైనాన్స్ డిస్ట్రిక్ట్, నానక్ రామ్ గూడ ప్రాంతంలోని అమెరికన్ కాన్సులేట్ ప్రాంతంలో ఉన్న రోడ్డుకు అమెరికా అధ్యక్షులు డ్రోనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి వైఖరి పట్ల అభ్యంతరాన్ని, నిరసనను వ్యక్తం చేస్తున్నమని అన్నారు. స్వాతంత్ర సమరయోధులు ప్రజా కవులు ఉద్యమకారుల స్మారకార్థం పెట్టుకోవలసిన రోడ్ల పేర్లను యుద్ధోన్మాది, దుర్మార్గుడైన డోనాల్డ్ ట్రంప్ పేరు పెట్టడం దుర్మార్గమైన చర్య అని అన్నారు ఈనిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రపంచ పోలీస్ గా వ్యవహరిస్తూ దేశాల పై పెత్తనం చేస్తు యుద్దాలు సృష్టిస్తూ ఆయుధాలు అమ్ముకొని ప్రపంచ అశాంతికి కారణమవుతున్న ట్రంపు పేరు రోడ్డుకు పెట్టడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని ఎడల రాష్ట్రవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశం, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం, జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, సాగర్ల మల్లయ్య నర్సిరెడ్డి జేరిపోతుల యాదయ్య, తాలూకా వెంకన్న, సుంకరబోయిన రవి, ఉంగరాల సైదులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలి : ఐటిడిఏ పీవో రాహుల్



దుమ్ముగూడెం : లోకల్ గైడ్ : గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతో పాటు విద్యార్థుల్లోని కళా, క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ సూచించారు. శనివారం దుమ్ముగూడెం మండలంలోని ఆర్లగూడెం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, లైబ్రరీ, డైనింగ్ హాల్, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర అంశాలను పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం చిన్న ఆర్లగూడెం, కొంగవాగు జీపీఎస్ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించారు. ఉద్దీపకం వర్క్‌బుక్‌లోని అంశాలను సమర్థవంతంగా బోధించడంతో పాటు వ్యాసరచన, క్విజ్‌లు, నాటికలు, ఏకపాత్రాభినయాలు, క్రీడలపై కూడా విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడి వారికి పలు మెలకువలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సోమశేఖర్, వార్డెన్ లక్ష్మణరావు, ఎస్సీఆర్పీ విటల్, జీపీఎస్ పాఠశాలల హెచ్ఎంలు పాపారావు, కన్నారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ చరిత్రలో చెరగని మైలురాయి..

చారిత్రాత్మక "వంటా-వార్పు"కు నేటితో 15 వసంతాలు!

తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్ పిలుపుతో..

స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా తెలంగాణ సమాజం కదం తొక్కింది.

వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):పల్లె, పట్నం అనే తేడా లేకుండా సబ్బండ వర్ణాలు నడిరోడ్లపైకి వచ్చి, స్వచ్ఛందంగా నిర్వహించిన "వంటా-వార్పు" దేశం దృష్టిని ఆకర్షించింది.ఈ కార్యక్రమంలో కేసీఆర్ స్వయంగా గరిటె పట్టి "వంట" చేయడంతో ప్రారంభం అయింది మొదలు... తెలంగాణ లోని పల్లె పల్లె, నుండి మొదలుకుని హైదరాబాద్ పట్నం వరకు కళాకారుల ఆటా పాటలతో, సబండ వర్గాలు, ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగులు, డాక్టర్లు, న్యాయవాదులు, పత్రికేయులు, కార్మిక, కర్శక, రైతు కూలీలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు,నాయకులు,ఉద్యమకారులతో కలిసి రోడ్డుపైనే "వంటా వార్పు "చేసుకుని సహపంక్తి భోజనం చేయడం. తెలంగాణ ఉద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ చిరస్మరణీయ ఘట్టం అన్నారు.తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలో అద్వితీయమైన ఆనాటి ఉద్యమ స్ఫూర్తికి వందనాలు! బందులు, రాస్తారోకొలు, పోలీసులకు అలవాటైపోయింది. కానీ "వంటా వార్పు " చూసి ఢిల్లీ కూడా ఉలిక్కిపడింది అన్నారు.జనం వంట మానరు", ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకునేవరకు పోరాటం మానరు"అనే నినాదం 'మీడియా' దేశమంతా ఢిల్లీ వరకు చేరేలా కవర్ చేసింది.తెలంగాణ జైత్రయాత్రలో ఇదో అద్భుత ఘట్టం ఈ "వంటా వార్పు' జూన్ 19,2011--నాడు తెలంగాణ రాష్ట్ర సాధన పోరాట చరిత్ర లో మైలురాయి గా నిలిచిన "వంటా వార్పు" కు నేటితో 15 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భం గుర్తుచేశారు.తెలంగాణ ఉద్యమ పోరాట చరిత్ర వరంగల్ జిల్లా లో 'నర్సంపేట ' కు ప్రత్యేక భూమిక వుండేది అన్నారు.. ముఖ్యం గా ప్రొఫెసర్ డా. కోదండరాం తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ టి జె ఏ సి ఆధ్వర్యంలోప్రముఖ సీనియర్ నాయావాది అంబటి శ్రీనివాస్, తో పాటు మేధావి వర్గం నాయకత్వం లో రాజకీయ పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ పోరాటం,నర్సంపేట అంబేద్కర్ సెంటర్ కేంద్రము గా నిరంతర తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా నిరసన దీక్షలు ప్రతి రోజు కొనసాగిస్తూ.. ర్యాలీ లు, దిష్టిబొమ్మల దహనలు, బందు లు, రాస్తారాకోలు, ప్రభుత్వ కార్యాలయల ముట్టడి ల తో ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న తరుణములో "వంటా వార్పు " 'అగ్గికీ ఆజ్యం'తోడు అయిన చందం లా ఉద్యమానికి మరింత ఊపు రావడం జరిగిందని తెలియజేశారు..జోహార్లు తెలంగాణ ఉద్యమవీరులకు జోహార్లు తెలంగాణ అమరవీరులకు జోహార్లు,జోహార్లు నర్సంపేట అమరవీరుల స్థూపం (గెస్ట్ హౌస్) ముందు జరిగిన ""వంటా వార్పు " కార్యక్రమము లో అప్పటి టి జె ఏ సి సభ్యులు,ఉద్యమకారుల తో..గుంటి కిషన్.నర్సంపేట....

# ప్రజా సేవయే నా ప్రథమ కర్తవ్యం

పుట్టిన ఊరికి సేవ చేయడం కన్న తల్లికి సేవ చేసినట్లే .

నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఎంతో వేగంగా జరుగుతున్నాయి.

తల్లిదండ్రులు తమ పిల్లలను బాధ్యతగా ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే పంపించాలి. మౌలిక సదుపాయాలు కల్పించడం నా బాధ్యత.

కంటి , పళ్ళ సమస్యలను అశ్రద్ధ చేయవద్దు . మెగా కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ఈ నెల 20 తేదీ నుండి 26 తేదీ వరకు ఉరుమడ్ల గ్రామంలో మెగా కంటి వైద్య పరీక్ష శిబిరం.

రోజుకు 200 వందల మందికి ఉచిత భోజనం, వైద్య పరీక్షలు.

నల్గొండ జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తునే ఉంటా .

తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి






లోకల్ గైడ్ .నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే వేముల విరేశం , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గార్ల సహకారం , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాలను పాటిస్తూ , నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. సొంత ఊరికి సేవ చేస్తే కన్న తల్లికి సేవ చేసిన తృప్తి కలుగుతుందని ఆయన వివరించారు. ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను బాధ్యతగా పంపించాలని , వారికి మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత వారిదని ఆయన హామీనిచ్చారు. నల్గొండ జిల్లా అభివృద్ధి కోసం తాను నిరంతరం శ్రమిస్తునే ఉంటానని గుత్తా సుఖేందర్ రెడ్డి వివరించారు. శనివారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో 10 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ బిల్డింగ్, మరియు 10 లక్షలతో నిర్మించిన గ్రంథాలయం భవనాలను అలాగే గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం , తెలంగాణ డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి లతో కలిసి సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. కంటి , పళ్ళ సమస్యలను అశ్రద్ధ చేయవద్దని ఆయన సూచించారు. ఈ నెల 20 తేదీ నుండి 26 వ తేదీ వరకు ఉరుమడ్ల గ్రామంలోని తన నివాసంలో ఉచిత కంటి పొర వైద్య పరీక్ష శిబిరం నిర్వహించడం జరుగుతుందని , రోజుకు 200 వందల మందికి ఉచిత భోజన వసతి , వైద్య పరీక్షల వసతి కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు చేరువ కావాలనే ఉద్దేశంతో ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. పేద ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షల కోసం మెగా శిబిరాన్ని ఏర్పాటు చేసిన తన తనయుడు గుత్తా అమిత్ రెడ్డిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్ , చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి , ఉరుమడ్ల గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీ , ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్ , మండల ప్రత్యేక అధికారి వినోద్ , ఇంచార్జ్ ఎంపీడీఓ మనోహర్ , స్థానిక సీనియర్ నేతలు , అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత, యువతకు నైపుణ్యాభివృద్ధి మాదకద్రవ్యాల నిర్మూలనకు సమష్టి కృషి అవసరం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అదిలాబాద్ జిల్లా జూన్ 20 (లోకల్ గైడ్)జిల్లాలో మహిళా సాధికారత, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాల కల్పనతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రభుత్వ చొరవతో మహిళా సాధికారతను పెంపొందించడం లక్ష్యంగా నిర్వహిస్తున్న నూతన 'ఎంప్లాయబిలిటీ స్కిల్స్ ట్రైనింగ్' కార్యక్రమం, 'నషా ముక్త్ భారత్ అభియాన్' పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలకు ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా ఎంప్లాయబిలిటీ స్కిల్స్ శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అలాగే మత్తు పదార్థాల వినియోగ నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, నషా ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని యువతుల కోసం ప్రత్యేకంగా ఉచిత 'ఎంప్లాయబిలిటీ స్కిల్స్' శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళల్లో నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.2023, 2024, 2025, 2026 సంవత్సరాల్లో డిగ్రీ పూర్తి చేసిన 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల యువతులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. శిక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్ స్కిల్స్, ఫ్రంట్ ఎండ్ డెవలప్‌మెంట్, ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్, పైథాన్ ప్రోగ్రామింగ్, ఫండమెంటల్స్ వంటి అంశాలపై 45 రోజులపాటు శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు.ఈ తరగతులు 2026 జూన్ 29 నుంచి స్థానిక టీటీడీసీ డీఆర్‌డీఏ ట్రైనింగ్ సెంటర్‌లో ప్రారంభమవుతాయని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ జూన్ 26, అర్హులైన యువతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 95027 864380 నంబర్‌ను సంప్రదించవచ్చని, క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించామని తెలిపారు.అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, ఈగల్ ఫోర్స్ సంయుక్త ఆధ్వర్యంలో "నషా ముక్త్ భారత్ సప్తాహ్" కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా జూన్ 17 నుంచి 26 వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు."నషా ముక్త్ భారత్ అభియాన్, వికసిత్ భారత్ కి పహచాన్" అనే థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కల్పించడం, సమాజంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.మాదకద్రవ్యాల బారిన పడిన వారు లేదా సహాయం అవసరమైన వారు 14446 టోల్ ఫ్రీ నేషనల్ డీ-అడిక్షన్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు. అలాగే క్యూఆర్ కోడ్ ద్వారా మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ స్వీకరించడం, "నషా ముక్త్ మిత్ర" గా నమోదు చేసుకోవడం ద్వారా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాల రహిత సమాజమే అభివృద్ధి చెందిన భారత నిర్మాణానికి పునాది అని పేర్కొంటూ, యువత, విద్యార్థులు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి "నషా ముక్త్ భారత్ సప్తాహ్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగదీశ్వర్ రావు, డీడబ్ల్యూఓ మిల్కా, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే, భూసేకరణ ప్రక్రియలు వేగవంతం చేయాలి : కలెక్టర్ అంకిత్

అక్కినేపల్లి, లింగంపల్లి ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన -- సీతారామ ప్రాజెక్టు భూసేకరణపై సమీక్ష



దమ్మపేట : లోకల్ గైడ్ :జిల్లాలో ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే, నాన్-క్యాడస్ట్రల్ సర్వే, నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం దమ్మపేట మండలంలోని అక్కినేపల్లి, లింగంపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అక్కినేపల్లి గ్రామంలో చేపడుతున్న నాన్-క్యాడస్ట్రల్ సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్, భూముల హద్దుల గుర్తింపు, రికార్డుల నమోదు ప్రక్రియలను సమీక్షించి పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లింగంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1458లో కొనసాగుతున్న ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే పనులను పరిశీలించారు. అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా నిర్వహిస్తున్న సర్వేలో భూముల సరిహద్దుల నిర్ధారణలో ఖచ్చితత్వం పాటించాలని, శాఖల మధ్య సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని సూచించారు. అధికారులు కలెక్టర్‌కు వివరాలు అందిస్తూ అక్కినేపల్లి గ్రామ పరిధిలో సుమారు 4,400 ఎకరాల్లో జాయింట్ సర్వే పనులు కొనసాగుతున్నాయని, మరో రెండు నెలల్లో సర్వే పూర్తయ్యే అవకాశముందని తెలిపారు. తదనంతరం దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశమైన కలెక్టర్, సీతారామ ప్రాజెక్టు అలైన్‌మెంట్‌ను మ్యాప్ ద్వారా పరిశీలించి భూసేకరణ, సర్వే, సరిహద్దుల నిర్ధారణ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రాజెక్టు పనులకు ఆటంకాలు లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే ద్వారా అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులు స్పష్టంగా నిర్ధారణ కావడంతో పాటు భవిష్యత్తులో తలెత్తే వివాదాలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. సర్వే, భూసేకరణ ప్రక్రియలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, దమ్మపేట తహసీల్దార్ రామ్ నరేష్, ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్ రావు, సర్వేయర్ నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యున్నత వైద్యం అందించేలా చర్యలు

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 20 (లోకల్ గైడ్)జిల్లాలోని పేద ప్రజలందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు.శనివారం ఆయన నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఆన్‌లైన్ విధానంలో జరుగుతున్న ఓపీ సేవల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ సగటున నమోదవుతున్న ఓపీ వివరాలతో పాటు, ఏ విభాగాలకు చెందిన చికిత్సల కోసం ఎక్కువ మంది రోగులు వస్తున్నారో ఆరా తీశారు.అనంతరం ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని సందర్శించి, రోగులకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందించాలని, అవసరమైన వారికి తక్షణమే రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. రోగుల సౌకర్యార్థం వివిధ విభాగాలను సూచించే సైన్ బోర్డులను ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను పరిశీలించిన కలెక్టర్, ప్రతి రికార్డును పకడ్బందీగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ విభాగాన్ని పరిశీలించిన ఆయన, ఇంకా పూర్తి కావాల్సిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శారద, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం షీ టీం పోలీసులు.



నారాయణపేట జూన్ 20(లోకల్ గైడ్): నారాయణపేట జిల్లా కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు మహిళల రక్షణ కొరకు పోలీసు చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు.ర్యాగింగ్ ఇవిటీజింగ్ ,పోక్సో,షీ టీమ్స్ ,యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు అని సూచించారు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది అని మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం, మహిళల భద్రత మా ముఖ్య బాద్యత అని అన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరు చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్,ఇతర మత్తు పదా ర్థాలపై అప్రమత్తంగా ఉండా లన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్ల లను చదివించటానికి తల్లి దండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదు వుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదనీ సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువు కోవడం చాలా ముఖ్యమని అన్నారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే,అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా షి టీమ్ చీశీ. 8712670398 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని షి టీమ్ పోలీసులు బాలరాజు, చేనప్ప, జ్యోతి, కవిత అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మూడేళ్ళ కాంగ్రెస్ పాలన లో అన్ని వర్గాల ప్రజలకు అవస్థలు

మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్....వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్20(లోకల్ గైడ్ న్యూస్):మూడేళ్ళ కాంగ్రెస్ పాలన చూస్తే అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని, ఆత్మహత్యల వైపు పయనిస్తున్నారని, చంద్రబాబు డైరెక్షన్ లో రేవంత్ పాలన నడుస్తోందని ఆయన తెలిపారు సమైక్య పాలనలో రైతు ఆగం అయ్యారు. నాడు ఎరువులు, విత్తనాలు, కరెంటు కోతలు రైతులు ఆత్మహత్యలు. కేసీఆర్ పాలనలో రైతులకు రైతు బంధు,24 గంటల కరెంటు, విత్తనాలు, మిషన్ కాకతీయ, ప్రాజెక్ట్ లు కట్టి సాగునీరు అందించి రైతు ను రాజును చేశారు. కాంగ్రెస్ 420 హామీలు,6 గ్యారంటీలు ఇచ్చి అధికారం లోకి వచ్చింది అన్నారు. ఈ రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పంటలు కొనలేదు, బోనస్ బోగస్ అయ్యిందని అన్నారు.రైతుకు జరుగుతున్న అన్యాయాన్ని కేటీఆర్ రైతు సంగ్రామ సదస్సు పెట్టి రైతుల తరపున ప్రశ్నించారు. చంద్రబాబు డైరెక్షన్ లో నడుస్తున్న రేవంత్ ప్రభుత్వం గద్దె దించే వరకు పోరాడుతామని అన్నారు. వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్మాట్లాడుతూ 22న కేటీఆర్ వర్ధన్నపేట నియోజకవర్గ బి ఎల్ ఏ లు, సభ్యత్వ నమోదు, సోషల్ మీడియా ప్రతినిధులు 2000 మందికి ఒక్క రోజు శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అవుతారని ఆయన తెలిపారు. వేదిక మడికొండ సత్య సాయి గార్డెన్స్ లో, రైతులను రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారు. హామీలు ఇచ్చి అమలు మరిచి రైతులను గోస పెడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్ళల్లో కన్నీళ్లు వస్తున్నాయి,కేసీఆర్ పాలనలో నీళు,, నిధులు, నియామకాలు వచ్చాయి. మిషన్ కాకతీయ తో 42 వేల చెరువుల్లో పూడికతీత చేపట్టారు. 75 వేల కోట్ల రూపాయలను రైతు బంధు ద్వారా కేసీఆర్ రైతుల ఖాతాల్లో నేరుగా వేశారు.ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో రైతు బంధు ఎగొట్టారు, రైతు భీమా బంధు చేశారు, బోనస్ బోగస్ అయ్యింది. రైతులు పండించిన పంటలను కొనుగోళ్లు చేయడం లేదు, అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసింది. కాంగ్రెస్, రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ రైతులను ఆగం చేస్తున్నడని రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రైతు పక్షాన పోరాడుతుందని తెలిపారు. రేవంత్ రెడ్డి 70 సార్లు ఢిల్లీ వెళ్లి తెలంగాణ కు తెచ్చింది ఏమీ లేదు అన్నారు నాడు కేసీఆర్ రైతుల పక్షాన ఢిల్లీ కి వెళ్లి కేంద్రంపై పోరాడాడు అని తెలియజేశారు.రైతు రుణ విమోచన కమిషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లుమాట్లాడుతూ మొన్న తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో రైతు వ్యతిరేక తీర్మాణాలు చేశారు. కేసీఆర్ 10 ఏండ్ల పాలనలో తెలంగాణ దేశానికే అన్నం పెట్టె రాష్ట్రంగా మారిందని ఆయన తెలిపారు. ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించారు, అనేక ప్రాజెక్టులు కట్టారు. రైతు ను రాజును చేసిన మహనీయుడు కేసీఆర్, తెలంగాణ రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతాం అన్నారు. కేసీఆర్ పంటలకు జూన్, డిసెంబర్ నెలలో పెట్టుబడి సాయం రైతుల ఖాతాలో వేశారు. వయసు ను, అనుభవాన్ని మరిచి రేవూరి చౌకబారు విమర్శలు చేశారని ఆయన అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం మా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా సొంత నిధులతో కృషి చేస్తున్నారు, రాజకీయాల కోసం పోచంపల్లి పై అసత్య ఆరోపణలు చేశారు, ఎక్కడో జరిగిన ఘటన కు అందులో లేని విషయాల్లో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని విమర్శించడం తగదు అన్నారు. పరకాల ప్రజలు నీకు అధికారం ఇచ్చింది ప్రజలకు సేవ చేయమని, చౌకబారు విమర్శలు మాని ప్రజలకు సేవ చేయండి అని తెలియజేశారు.

# పంటలు కొనుగోలు చేయకుంటే కాంగ్రెస్ నేతల కాలర్ పట్టుకోండి - కేటీఆర్

,కాంగ్రెస్ నాయకులను ఎక్కడికి అక్కడ నిలతీయండి కానీ ఆత్మ స్థైర్యం కోల్పవద్దు

ఈరోజు రాష్టంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యల్లన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేయించిన హత్యలే

రెండేళ్లు రైతన్నలు ధైర్యంగా ఉండండి మళ్లీ కేసీఆర్ వస్తాడు

ఒక్కొక్క రైతన్నను కళ్ళల్లో పెట్టుకుని చూసుకుంటాడు

కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం అస్తవ్యస్తమైంది ...సంక్షోభంలో కురుకుపోయింది

“ప్రాణాలు తీసుకుని కుటుంబాలను అనాధలు చేయవద్దు

ఆత్మ స్థైర్యంతో ఉండండి.. 2 సంవత్సరాల తర్వాత మేము మీకు అండగా ఉంటాము

అప్పటిదాకా కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూనే ఉంటాము పోరాడుతూనే ఉంటాము

ఆదిలాబాద్ లో జొన్న పంట కొనుగోలు చేయకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న పాండురంగ కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్

పాండురంగ కుటుంబానికి మూడు లక్షల ఆర్థిక సాయం అందజేత



అదిలాబాద్ జిల్లా సిరికొండ పొన్నం గ్రామం జూన్ 20 లోకల్ గైడ్)పాండురంగ కుటుంబానికి 25 లక్షల తక్షణ ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలిపాండురంగ పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలితాను పండించిన జొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న ఆదిలాబాద్ జిల్లా, సిరికొండ మండలం పొన్న గ్రామానికి చెందిన ఆదర్శ రైతు పాండురంగ కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఆత్మహత్య చేసుకున్న రైతన్న పాండురంగ ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ. 3,720 వస్తుందని ఆశించి నెల రోజుల పాటు మార్కెట్ యార్డ్‌లోనే జొన్నల కుప్ప వద్ద ఆయన పడిగాపులు కాశారని, కానీ ఆఖరికి క్వింటాల్‌కు రూ. 50 లంచం అడిగే దుస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో విసిగిపోయి ఆఖరికి తన పంట కుప్పపైనే పాండురంగ విషం తాగి చనిపోవడం రాష్ట్ర వ్యవసాయ దుస్థితికి అద్దం పడుతోందని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్లు రూ. 500 బోనస్ ఇవ్వకపోగా, ప్రైవేటు మార్కెట్లో రూ. 2,000 కే అమ్ముకునే దయనీయ పరిస్థితిని ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందని మండిపడ్డారు.రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు. పాండురంగ కుటుంబానికి ఉన్న రూ. లక్షన్నర రుణంలో ఒక్క రూపాయి కూడా మాఫీ కాలేదని ఆయన భార్య కన్నీరుమున్నీరుగా విలపించారని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం మూడు సార్లు రైతుబంధును ఎగ్గొట్టిందని, కనీసం రైతు బీమా ప్రీమియం కూడా కట్టకపోవడం వల్ల దాదాపు 7 వేల క్లెయిమ్స్ పెండింగ్‌లో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాండురంగ బాధిత కుటుంబానికి అండగా నిలబడాలన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ పార్టీ తరఫున రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందజేశామని తెలిపిన కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆ కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా (నష్టపరిహారం) చెల్లించి తీరాలని డిమాండ్ చేశారు. అలాగే చదువుకుంటున్న ఆయన ముగ్గురు పిల్లల బాధ్యతను ప్రభుత్వమే తీసుకుని, వారికి ప్రత్యేకంగా ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని స్పష్టం చేశారు.రైతులెవరూ ఆత్మహత్యలు చేసుకుని తమ కుటుంబాలను అనాథలను చేయవద్దని, ధైర్యంగా పోరాడాలని కేటీఆర్ రాష్ట్ర రైతులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం పంటలు కొనకపోతే నాయకుల కాళ్లు పట్టుకోవద్దని, వాళ్ళ కాలర్ పట్టుకుని నిలదీయాలని, రోడ్డెక్కకుండా కాంగ్రెస్ నాయకుల ఇళ్ల ముందు కూర్చొని తమ హక్కుల కోసం ప్రశ్నించాలని సూచించారు. రైతులకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రెండేళ్లలో మళ్ళీ కేసీఆర్ గారు వస్తారని ఆయన భరోసా ఇచ్చారు. వ్యవసాయ వ్యతిరేక విధానాలతో రైతుల ఉసురు తీసుకుంటున్న ఈ మరణాలు ఆత్మహత్యలు కావని, ఇవి ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయించిన ప్రభుత్వ హత్యలేనని కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, పాడి కౌశిక్ రెడ్డి, డాక్టర్ సంజయ్, పార్టీ నాయకులు జాన్సన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి గద్దల సిరిని సన్మానించిన సర్పంచ్-శ్రీమతి సులోచనదావీదు




బోనకల్ :లోకల్ గైడ్ :జానకిపురం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో బాగంగా గ్రామ సర్పంచ్ సులోచనదావీదు,పంచాయతీ కార్యదర్శి శ్రీ శ్రీనివాస్ వార్డు సభ్యుల తో గ్రామసభ నిర్వహించారు.గ్రామ సభ అనంతరం టేబుల్ టెన్నిస్ క్రీడలలో పాల్గొంటున్న ఇదే గ్రామానికి చెందిన గద్దల సిరిని సన్మానించారు.క్రీడాకారిణి సిరిని ఉద్దేంచి శ్రీమతి కర్లకుంట సులోచనదావీదు మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ క్రీడల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సి.యం కప్ క్రీడా పోటిలలో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించిందని సర్పంచ్ అన్నారు.రిటైర్డ్ ూూ× శ్రీ కర్లకుంట దావీదు మాట్లాడుతూ సిరి క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడల్స్ తో పాటు ఇంకా అనేక పథకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యి తెలంగాణ రాష్ట్రం నుండి అండర్ -17 బాలికల విభాగంలో కేరళ,తమిళనాడు రాష్ట్రల వేదిక గా జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడలలో పాల్గొని తన ప్రతిభ ను కనబరిచిందని తెలిపారు.జానకీపురం గ్రామం నుండి జాతీయ స్థాయిలో ఆడుచున్నందుకు తన ఆనందాన్ని వ్యక్త పరుస్తూ క్రీడాకారిణి సిరిని మోమెంట్ తో పాటు శాలువా కప్పి తన బహుమతిగా ఐదు వేల రూపాయలు నగదును ఇచ్చి సత్కరించారు.అంతేకాకుండా క్రీడా రంగంలో రాణించి జానకీపురం గ్రామం నుండి తెలంగాణ రాష్టానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రీడల యందు జాతీయ స్తాయి లో రాణిస్తున్న సిరిని గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీ శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.చిన్న వయసులోనే టేబుల్ టెన్నిస్ క్రీడల్లో రాణించి చక్కటి ప్రతిభను కనబరుస్తున్న సిరిని గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ శ్రీ భూపతిరావు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు అభినందించారు.టేబుల్ టెన్నిస్ క్రీడలో రాణించడానికి ఖమ్మం ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇస్తున్న కోచ్ శ్రీ ఓలేటి సాంబమూర్తి కఠోరమైన క్రీడా శిక్షణ,క్రమశిక్షణ సూచనలు,సలహాల వల్లే ఈ స్థాయి కి వెళ్లగలిగిందని సిరి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## బోయిన్ పల్లి తాండా రోడ్డు ను వెంటనే పూర్తి చేయాలి



నారాయణపేట జూన్ 20లోకల్ గైడ్ ::నారాయణపేట మండలం బోయిన్ పల్లి నుండి బోయిన్ పల్లి తండా బిటి రోడ్డు చాలా కాలంగా నిర్మాణం అసంపూర్తిగా ఉన్నందున తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు,ఈ రోడ్డు ను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ తాండా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ ఏవో అనిల్ కుమార్ కి గ్రామ ప్రజలు అందరూ కలసి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమం లో వార్డు సభ్యులు దేవమ్మ, కళ్యా నాయక్ , రవినాయ క్,శంకర్, కృష్ణ, తుల్చ, గోపాల్,గంగ్య, లోక్య, ఆటో హన్మంతు,చందర్,వెంకటేష్, పాండు , సునీల్, వెంక్య, బుగ్గమ్మ ,మాణిక్యమ్మ,దేవమ్మ, చంద్రమ్మ,శాంతమ్మ, పార్వతమ్మ, బుజ్జమ్మ మహిళలు పాల్గొన్నారు.

## ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై సమగ్ర నివేదికలు అందించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 20 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల వివరాలను పొందుపరుస్తూ ఆయా శాఖల వారీగా నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం అన్ని శాఖల అధికారులు, ఆయా మండలాల ఎంపీడీఓలు, తహసిల్దార్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల నిర్వహణ తీరును పర్యవేక్షించి, తగిన దిశా నిర్దేశం చేసేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతి జిల్లాకు స్పెషల్ ఆఫీసర్లను నియమించిందని అన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లాకు



స్పెషల్ ఆఫీసర్ గా నియమితులైన రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, సీనియర్ ఐ.ఏ.ఎస్ డాక్టర్ యోగితారాణా త్వరలోనే జిల్లాకు విచ్చేసి ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలును సమీక్షించడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆయా శాఖల ఆధ్వర్యంలో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో, వార్డులు, మున్సిపల్ పట్టణాల వారీగా నిర్వహించిన గ్రామ సభలు, ఇతర కార్యక్రమాల వివరాలను తెలియజేస్తూ సోమవారం సాయంత్రం లోపు సమగ్ర నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో నిర్దేశించిన అంశాలతో పాటు కొత్తగా వినూత్న రీతిలో ట్రాన్స్ జెండర్ల నిషేధంపై సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించడం, మారుమూల పల్లెలకూ ఆర్టీసీ బస్సు సర్వీసుల విస్తరణ, శ్రమదానం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు విస్తృత స్థాయిలో చేరవేసేందుకు సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ల సేవలను వినియోగించుకోవడం వంటి వినూత్న కార్యక్రమాలను కూడా జిల్లాలో నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. వాటి వివరాలను కూడా నివేదికలో పొందుపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రగతి ప్రణాళిక సభల నిర్వహణ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన అభ్యర్థనలు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆయా వర్గాల వారికి చేకూర్చిన లబ్ది గురించి నివేదికల్లో వివరాలు పొందుపరచాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.ఈ.ఓ అశోక్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వర్షాకాల సవాళ్లను ఎదుర్కొనేందుకు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసన్నద్ధం

### 24 గంటల కంట్రోల్ రూమ్ -- టౌన్-1, టౌన్-2 ప్రత్యేక రెస్క్యూ బృందాలతో ప్రజలకు భరోసా.

### కమిషనర్ బి. శరత్ చంద్ర నేతృత్వంలో విస్తృత ఏర్పాట్లు -- అత్యవసర సమస్యలపై తక్షణ స్పందన.



లోకల్ గైడ్ .నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు, నీటి నిల్వలు, డ్రైనేజీల పొంగిపొర్లడం, చెట్లు కూలిపోవడం, రోడ్లు దెబ్బతినడం, తాగునీటి సరఫరా అంతరాయాలు, విద్యుత్ సమస్యలు మరియు ఇతర అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. మేయర్ ఆదేశాలు, మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర ప్రత్యక్ష పర్యవేక్షణలో నగరవ్యాప్తంగా ప్రత్యేక మాన్సూన్ సన్నద్ధత చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ప్రజల భద్రత, ఆస్తుల రక్షణ , అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయ చర్యల కోసం 24 గంటల మాన్సూన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు నగరాన్ని టౌన్-1 , టౌన్-2, ప్రాంతాలుగా విభజించి ప్రత్యేక రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేశారు.కమిషనర్ బి. శరత్ చంద్ర ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ బృందాలలో వార్డు అధికారులు, శానిటరీ జవాన్లు, వాటర్ సప్లై సిబ్బంది, ఎలక్ట్రిషియన్ సిబ్బంది, హరితహారం బృందాలు, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ విభాగాల అధికారులు , సిబ్బంది సహా 150 మందికి పైగా సిబ్బంది పాల్గొంటున్నారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన అందించేందుకు ఈ బృందాలు 24 గంటలూ సిద్ధంగా ఉండనున్నాయి.కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ : 08682 -- 220100.ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వెంటనే సంబంధిత బృందాలకు చేరవేసి సమస్యలను పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్‌లో మూడు షిఫ్టుల్లో సిబ్బంది విధులు నిర్వహించనున్నారు.వర్షపు నీరు ఎటువంటి అవరోధం లేకుండా ప్రవహించేలా నగరంలోని ప్రధాన డ్రైన్లు, వర్షపు నీటి కాలువలు, కల్వర్టులు , లోతట్టు ప్రాంతాలలో విస్తృత స్థాయిలో డీసిల్టింగ్ పనులు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు.వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో అధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారని పేర్కొన్నారు.డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను నివారించేందుకు నగరంలోని అన్ని డివిజన్లలో ప్రతిరోజూ ఫాగింగ్, యాంటీ లార్వా స్ప్రేయింగ్ , పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారీ వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం కాకపోతే ఇళ్ల నుండి బయటకు రావద్దని కమిషనర్ బి. శరత్ చంద్ర సూచించారు. ప్రజలు ఇంటి చెత్తను డ్రైనేజీలు, కాలువలు మరియు రోడ్లపై వేయకుండా ప్రతిరోజూ వచ్చే మున్సిపల్ పారిశుద్ధ్య వాహనాలకు మాత్రమే అందించాలని కోరారు. డ్రైనేజీలలో చెత్త వేయడం వల్ల నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి వరద పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.సమస్య కనిపిస్తే వెంటనే నగరంలో ఎక్కడైనా సమాచారం ఇవ్వండి అని కోరారు చెట్లు కూలిపోవడం డ్రైనేజీలు మూసుకుపోవడం నీటి నిల్వలు ఏర్పడటం తాగునీటి సరఫరా సమస్యలు వీధి దీపాల లోపాలు రోడ్లు దెబ్బతినడం ప్రమాదకర భవనాలు లేదా గోడలు కూలే పరిస్థితులు ఇతర అత్యవసర సమస్యలుగమనించిన వెంటనేనల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 24ఇ7 కంట్రోల్ రూమ్. 08682 -- 220100కు సమాచారం అందించాలని కమిషనర్ బి. శరత్ చంద్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత... అత్యవసర పరిస్థితుల్లో ప్రతి నిమిషం విలువైనదే. ప్రజలు అప్రమత్తంగా ఉండి మున్సిపల్ కార్పొరేషన్‌కు సహకరించాలి."అని కోరారు

## తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ, పిలుపు మేరకు,




లోకల్ గైడ్' ఖమ్మం నాయకులు షేక్ షానవాజ్ గారి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని చారిత్రాత్మకమైన ఖిల్లా లో ఘనంగా "తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ" కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ౨=ూ రాష్ట్ర నాయకులు బానోత్ కిషన్ నాయక్ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ, తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రతిపాదించిన "పాంచజన్యం" అనే ఐదు ప్రధాన అస్త్రాలు తెలంగాణ భవిష్యత్తు నిర్మాణానికి, సామాజిక తెలంగాణ స్థాపనకు బాటలు వేస్తాయని తెలిపారు. ఈ లక్ష్య సాధన కోసం ప్రతి తెలంగాణ వాది కవితమ్మ గారితో కలిసి ముందుకు రావాలని, అలాగే తెలంగాణ ప్రజల ఆశీస్సులు, సహకారం పార్టీకి అందించాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి వనం నాగేంద్ర కుమార్, ఆరిఫ్,కర్లపూడి రఫీ, శౌకత్ , గౌస్ పాషా, జాహెద్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 22న ప్రజావాణి రద్దు -- కలెక్టరేట్‌కు రావద్దని ప్రజలకు కలెక్టర్ కే. హైమావతి విజ్ఞప్తి

**99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమీక్షకు ప్రత్యేక అధికారి అహ్మద్ నదీమ్ రాక**



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 20: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక అమలుపై పర్యవేక్షణ కోసం జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన సీనియర్ ఐఏఎస్ అధికారి అహ్మద్ నదీమ్ ఈ నెల 22న జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.ఈ నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22న తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కే. హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమం కోసం కలెక్టరేట్‌కు రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.జిల్లా అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

## రైతులకు పంట బీమా సౌకర్యం కల్పించాలి

### వ్యవసాయ శాఖ డైరెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి





లోకల్ గైడ్ తెలంగాణ/ రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం రైతుల సంక్షేమం, ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని రైతులకు పంట బీమా సౌకర్యం పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ షాద్‌నగర్ నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితులు, పంటల నష్టాల కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన తో పాటు ఇతర పంట బీమా పథకాలను రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.గ్రామ స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులకు పంట బీమా ప్రాముఖ్యతను వివరించాలని, బ్యాంకులు మరియు సంబంధిత శాఖలు పంట బీమా అమలులో పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంట నష్టపోయిన రైతులకు సకాలంలో బీమా పరిహారం అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.రైతుల భవిష్యత్తు భద్రత కోసం పంట బీమా అత్యంత అవసరమని పేర్కొంటూ, ప్రభుత్వం ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హాజీపల్లి గ్రామ డిప్యూటీ సర్పంచ్ గంగాధర్ శ్రీనివాస్ చారి సీనియర్ బీజేపీ నాయకుడు బాలిరెడ్డి భాస్కర్ పటేల్ కృష్ణ ప్రభాకర్ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓం శాంతి ఆశ్రమంలో యోగసనాలు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 20: దిన చర్యలో భాగంగా యోగసనాలు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకొంది. ఓం శాంతి ఆశ్రమంలో బ్రహ్మకుమారీలు శనివారం ఉదయం యోగసనాలు చేశారు. ప్రతినిత్యం చేయడం వల్ల శరీర ఆరోగ్యత చేకూరుతుందని



బ్రహ్మకుమారి సంతోషి తెలిపారు. అష్టాంగ యోగ మనమందరం మహర్షి పతంజలి యోగాసనాలు అనగా యోగ పద్ధతి గురించి వింటూ వచ్చాం. అందులో యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యానము, ధారణ మరియు సమాధి ఈ ఎనిమిది రకాల గురించి తెలియజేశారు. ఇందులో రెండింటిని మాత్రమే మన సౌకర్యార్థం పట్టుకున్నాము. అవి ఆసనాలు, ప్రాణాయామాలు.కాగా మిగతా ఆరింటిని వదిలేశారు. కానీ ఎవరైనా పూర్తిగా అనుసరిస్తేనే మంచి ఫలితాలను పొందగలుగుతారని పేర్కొన్నారు. అయితే యమ యొక్క అర్థము బ్రహ్మ ముహూర్తంలో అనగా ఉదయం లేవాలి. మరియు నియమ అనుసారంగా అన్ని కర్మలు చేయాలి. ఆ తర్వాత ఆసనాలు చేయాలి. తర్వాత ప్రాణాయామం చేయాలి. తర్వాత ప్రత్యాహా రమ్ అనగా ఇంద్రియాలు నిగ్రహించుకోవడం అయితేనే ధ్యానం కుదురుతుంది, ధారణ జరుగుతుందని వివరించారు.తర్వాత సమాధిలో ఉండగలుగుతాము. ఇది పద్ధతి ప్రకారంగా చేయడం అంటే మహర్షి పతంజలి తెలియజేసిన యోగ పద్ధతి ఇది. రోజు దినచర్యలో రెండింటిని మాత్రమే ఉపయోగించుకుంటున్నారు . కానీ మనం ఆచరించేది పూర్తిగా ఆచరించట్లేదు. అష్టాంగ యోగంలో 8 రకాల యోగాకి ప్రాధాన్యత ఇచ్చి పాటించగలిగితే సంపూర్ణ ఆరోగ్యాన్ని మనం పొందగలుగుతాము అని పేర్కొన్నారు.

## సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు -- డీజే సౌండ్లపై నిషేధం

### జూన్ 22 నుంచి జూలై 7 వరకు ఆంక్షలు అమలు -- అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సభలకు నో



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 20: సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు సిటీ పోలీస్ యాక్ట్ నిబంధనలను ఈ నెల 22వ తేదీ ఉదయం 6 గంటల నుంచి జూలై 7వ తేదీ ఉదయం 6 గంటల వరకు అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ తెలిపారు.ఈ కాలంలో కమిషనరేట్ పరిధిలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. అత్యవసరంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తే సంబంధిత ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని తెలిపారు.బంద్‌ల పేరుతో వ్యాపార సంస్థలు, కార్యాలయాలు లేదా ఇతర సంస్థలను బలవంతంగా మూసివేయాలని ఒత్తిడి చేయడం, బెదిరించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు జూన్ 22 నుంచి జూలై 7 వరకు భారీ శబ్దాలతో కూడిన డీజే సౌండ్ వ్యవస్థల వినియోగంపై కూడా నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.మైక్ సెట్ వినియోగం అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి డీజేలు వినియోగించినా, అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహించినా సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ తెలిపారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలి: కలెక్టర్ కే. హైమావతి

### కొండపాక కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 20: ప్రభుత్వ విద్యా సంస్థల్లో కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం కొండపాక మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న అన్నం, పప్పు, బెండకాయ కూర, సాంబారు, రసం, గుడ్డు తదితర ఆహార పదార్థాలను పరిశీలించిన కలెక్టర్ రసం నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. పచ్చిపులుసు



మాదిరిగా కాకుండా రుచికరంగా తయారు చేయాలని వంట సిబ్బందిని హెచ్చరించారు.వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతిరోజూ కామన్ డైట్ మెనూను పాటిస్తూ నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు చదువుతో పాటు భోజనం, వసతి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారిని (ఎస్ఓ) ఆదేశించారు.ఈ తనిఖీలో ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓ తదితరులు పాల్గొన్నారు.

## 40వ ఒలింపిక్ డే రన్ ను ప్రారంభించిన

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



కామారెడ్డి లోకల్ గైడ్ జూన్ 20 అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్నిపురస్కరించుకుని కామారెడ్డి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 40వ ఒలింపిక్ డే రన్‌ను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిప్రారంభించారు. అనంతరం



జెండా ఊపి ఒలింపిక్ డే రన్‌ను ప్రారంభించారు. జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల, కామారెడ్డి వద్ద ప్రారంభమైన రన్ కాకతీయ నగర్‌లోని సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల వరకు కొనసాగింది. ఈ రన్‌లో విద్యార్థులు, క్రీడాకారులు, యువత, క్రీడాభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఒలింపిక్ స్ఫూర్తి, క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఐక్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విక్టర్ చీఎ గిరి, సంబంధిత జిల్లా అధికారులు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కన్వీనర్ డా. కె.పి. అనిల్ కుమార్, చైర్మన్ డా. ఎం. జైపాల్ రెడ్డి, క్రీడా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు , క్రీడాకారులు పాల్గొన్నారు.

## 2.5 కోట్లతో సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

### లంబాడా జాతిని ఎస్టీలో కలిపిన ఘనత కాంగ్రెస్ పార్టీది..

దొంతి మాధవరెడ్డి





వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,జూన్20(లోకల్ గైడ్ న్యూస్):తండాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం,నర్సంపేట మండలంలోని ఇప్పల్ తండా , ఏనుగుల తండా, కొండ సముద్రం తండ లతోపాటు చుట్టుపది గ్రామాలకు ఉపయోగపడే విధంగా రెండున్నర కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఇప్పల్ తండాలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి శిలాఫలకం వేసి భూమి పూజ చేయడం జరిగింది.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా గ్రామాలకు, తండాలకు విద్యుత్ సౌకర్యం కోసం సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని నియోజకవర్గంలో ఈ సంవత్సరం ఐదు సబ్ స్టేషన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని ముందస్తుగా ఇప్పల తండ గ్రామంలో భూమి పూజ చేస్తున్నామని అన్నారు. తండాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని 50 సంవత్సరాల క్రితం లంబాడ జాతిని ఎస్టీలో చేర్చి లంబాడ జాతి అభివృద్ధికి పాటుపడింది ఇందిరమ్మ, ఇందిరమ్మ ప్రభుత్వం ,కాంగ్రెస్ పార్టీ అని లంబాడ జాతిలో ఈరోజు రాజకీయ చైతన్యం, ఉన్నత పదవులు గాని, ఉన్నత విద్యాగాని ఉన్నత ఉద్యోగాలు కానీ సాధించారంటే అది కాంగ్రెస్ పార్టీ వారికి అందించిన చేయూత అని తద్వారా లంబాడజాతి అభివృద్ధి చెందిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ లంబాడా జాతికి చేసిన సేవకు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి పది కాలాలపాటు కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు గ్రామ సర్పంచ్ మండల నాయకులు ప్రజా ప్రతినిధులు విద్యుత్ శాఖ అధికారులు రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ స్పాట్ ప్రవేశాలు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 20: 2026-27 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కొరకు లిఈ నెల 23న మోపాల్ మండలం కంజర్ ఎంజేపీ పాఠశాల కంజర్ స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడునని ఆర్ సి వో సత్యనాథ్ రెడ్డి తెలిపారు. గ్రూపుల వారీగా అర్హత మార్కులు ఈ విధంగా ఉండాలి.

1.MPC గ్రూప్:

10వ తరగతిలో 500 మార్కులు లేదా అంతకంటే ఎక్కువ సాధించిన బాలురు, బాలికలు అర్హులు.

2. BiPC గ్రూప్:

బాలురు: 450 మార్కులు లేదా అంతకంటే ఎక్కువ

- బాలికలు: 475 మార్కులు లేదా అంతకంటే ఎక్కువ

3.CEC గ్రూప్: 450 మార్కులు లేదా అంతకంటే ఎక్కువ సాధించిన బాలురు, బాలికలు అర్హులు.

అవసరమైన డాక్యుమెంట్స్:అర్హత కలిగిన విద్యార్థులు ఎస్ ఎస్ సి మార్కుల మెమో ఒరిజినల్ తో పాటు 2 జిరాక్స్ సెట్లు, ఆన్లైన్ దరఖాస్తు ఫారం ప్రింట్తో కళాశాలకు హాజరై స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు.

## నీట్ పరీక్షా కేంద్రాల వద్ద పతిష్టమైన బందోబస్తూ ఏర్పాటు చేయాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్20(లోకల్ గైడ్ న్యూస్): నీట్ పరీక్ష జరిగే పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా 15 కేంద్రాల్లో నేడు(ఆదివారం) నిర్వహించబడే నీట్ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై వరంల్ పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయము నుండి శనివారం సంబందిత పోలీస్ అధికారుల వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కేంద్రంలో ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి పర్యవేక్షణలో పోలీసులు పతిష్టమైన బందోబస్తు నిర్వహించాలని, పరీక్ష కేంద్రంలోనికి వచ్చే ప్రతి విద్యార్థిని ముమ్మరంగా తనిఖీలు చేయడంతో పాటు, వారితో పాటు ఎలాక్ట్రానిక్ పరికరాలను అనుమతించవద్దని, పరీక్ష కేంద్రం వద్ద కేంద్ర బలగాలకు చెందిన సి.ఆర్.పి.ఎఫ్ పోలీసులు సైతం విధులు నిర్వహిస్తారని కావున స్థానిక పోలీసులు సమన్వయంతో కలిసి పనిచేయాల్సి వుంటుందని. పరీక్షకు సంబంధించిన పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయం తో పాటు పరీక్ష అనంతరం పరీక్ష పత్రాలను సేఫ్ హౌస్‌లకు తరలించే సమయం లో పోలీస్ అధికారులు అప్రమత్తంగా వుండాలని. అలాగే పరీక్ష జరిగే సమయంలో పరీక్ష కేంద్రం పరిసరాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడం తో పాటు, పరీక్ష జరిగే ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయించాలని. అదే విధంగా నీట్ పరీక్షకు సంబంధించి ఎలాంటి పుకార్లు ప్రచారం కాకుండా జాగ్రత్త పడటంతో పాటు, ఇందుకు సంబంధించి సోషల్ మీడియాలో కథనాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు.

## సిద్దిపేటలో అల్పాహార పథకం అమలు చేయాలి: బీఆర్ఎస్ నేతల డిమాండ్

### అమలు చేయకపోవడం కక్షపూరిత వైఖరికి నిదర్శనమని ఆరోపణ

### -- విద్యార్థులతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరిక



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 20: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న అల్పాహార పథకాన్ని సిద్దిపేటలో అమలు చేయకపోవడం జిల్లా పట్ల కక్షపూరిత వైఖరికి నిదర్శనమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల సాయిరాం ఆరోపించారు. శనివారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సిద్దిపేటకు మంజూరైన పలు అభివృద్ధి పనులను ఇతర నియోజకవర్గాలకు తరలిస్తున్నారని, ఇప్పటికే సగం వరకు పూర్తయిన పనులను కూడా పూర్తి చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటిస్తున్న ప్రజా పాలన మాటల్లోనే ఉందని, ఆచరణలో కనిపించడం లేదన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా సిద్దిపేటలో ఇప్పటివరకు మార్కెట్ కమిటీ చైర్మన్‌ను కూడా నియమించలేదని ఆయన పేర్కొన్నారు. నిధుల కేటాయింపులు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో సిద్దిపేట నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపించారు.ముఖ్యమంత్రి ప్రకటించిన పబ్లిక్ స్కూల్ హామీ ఏమైందని ప్రశ్నించిన ఆయన, సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు ఈ అంశాలపై స్పందించాలని డిమాండ్ చేశారు. హరీష్ రావుపై పోటీ చేస్తామంటూ కొందరు నాయకులు చేస్తున్న ప్రకటనలు ప్రజల్లో గుర్తింపు కోసం చేస్తున్నవేనని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిద్దిపేట జిల్లాలోని పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని అమలు చేయాలని, లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన ఉద్యమం చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. అలాగే గతంలో సిద్దిపేటకు మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పిండి అరవింద్, సాయి ప్రేమ్, మోహిజ్, మహిపాల్ గౌడ్, బెదురు తిరుపతి, పరశు రామ్ గౌడ్, వేణు, నాగరాజు, లెగిశెట్టి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల నిర్లక్ష్యం సహించం

### బి ఆర్ ఎస్ అండగా ఉంటది:ఎస్ ఆర్ రెడ్డి




నారాయణపేట జూన్ 20(లోకల్ గైడ్ న్యూస్)::రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం సహించబోమని అండగా ఉంటామని నారాయణపేట జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి స్పష్టంచేశారు.నారాయణపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం రైతుల నుంచి పంటలను పూర్తిగా కొనుగోలు చేయ మని చెబుతుందని, ఒక గింజ కూడా ఎక్కువగా కొనము అనే విధంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపిన రైతులను ఈరోజు కష్టాల్లోకి నెట్టే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2013లో 40 లక్షల ఎకరాల్లో సాగు జరిగితే, 2014 తర్వాత అది 2 కోట్ల 30 లక్షల ఎకరాలకు పెరిగిందని తెలిపారు. పంజాబ్‌ను తలదన్నే స్థాయిలో పంటలు పండించి ఫుడ్ బౌల్ ఆఫ్ ఇండియా గా పేరొందిన తెలంగాణ రైతాంగం, ప్రస్తుతం కరెంట్, ఎరువులు, నీటి కొరతతో ఇబ్బందులు పడుతోందని పేర్కొన్నారు. నారాయణపేట నియోజకవర్గంలో ప్రధానంగా వరి, మొక్కజొన్న చిరుధా న్యాలు సాగవుతున్నాయని, ముఖ్యంగా వరి పంటపై ఆధారపడే రైతులకు ప్రభు త్వం స్పష్టమైన భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పండించొద్దు, మార్కెట్ చేసు కోండి అని చెప్పడం ద్వారా రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో రైతు లకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు ద్వారా రూ.72 వేల కోట్లు, రైతుభీమా కోసం రూ.6,800 కోట్లు, రుణమాఫీకి రూ.29 వేల కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. అయితే గత మూడు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోంద ని ఆరోపించారు. ప్రతి పంటకు మద్దతు ధర ప్రకటించి, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వరి, మొక్కజొన్న, పప్పులు, నువ్వులు, చిరుధాన్యాలు సహా అన్ని పంటలకు సరైన ధర ఇవ్వాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బి ఆర్ ఎస్ పార్టీ రైతులతో కలిసి ఉద్యమం చేస్తుందని, ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమ ములో పట్టణ, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ, మండల పార్టీ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు 'పీఎస్ఆర్' భరోసా

### - 44 కుటుంబాలకు ?10వేల చొప్పున ఆర్థిక సహాయం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనతో ట్రస్ట్ వితరణ



ఈదులాపురం ':లోకల్ గైడ్ :ఏదులాపురం : మున్సిపాలిటీ పరిధిలో గత నెల మరణించిన వ్యక్తుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కొండంత అండగా నిలిచింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు శనివారం బాధిత కుటుంబాలను నేరుగా కలిసి ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 44 కుటుంబాలకు ఒక్కో ఇంటికి ?10,000 చొప్పున నగదును పంపిణీ చేశారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న తమను ఆదుకునేందుకు మంత్రి పొంగులేటి, ట్రస్ట్ ప్రతినిధులు ముందుకు రావడంపై బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షుడు బానోత్ కిశోర్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర అశోక్ నాయక్, గోనె భుజంగ రెడ్డి, వెంపటి రవి, వీరా రెడ్డి, మహేష్, భద్రకాళి, నూకల రామ్ మోహన్ రెడ్డి, రంజిత్ నాయక్, వెంకట నారాయణ, సాయి, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.
- డివిఎంసి అధ్యక్షుడు కిరణ్ కు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే.
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అట్టహాసంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.



లోకల్ గైడ్/ తాండూర్: భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం డీవీఎంసీ అధ్యక్షుడు కిరణ్‌కు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కేక్ తినిపించి వేడుకల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషిని కొనియాడారు.దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలిగి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారతదేశ సీఎస్ఆర్ సదస్సు 2026 పోస్టర్‌ను ఆవిష్కరించిన తెలంగాణ శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్



లోకల్ గైడ్ .నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.దక్షిణ భారత దేశంలోనే అతిపెద్ద (సీఎస్ఆర్) కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సదస్సుగా నిర్వ హించబడనున్న సౌత్ ఇండియా సీఎస్ఆర్ సమ్మిట్ 2026 అధికారిక పోస్టర్‌ను గౌరవనీయ తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం ఆవిష్కరించారు.“మార్పు నుండి వారసత్వం వైపు అనే థీమ్‌తో ఈ సదస్సు 2026 జూలై 25న హైదరాబాద్‌లో నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి దక్షిణ భారతదేశం నలుమూలల నుంచి సుమారు 300 ప్రముఖ కార్పొరేట్ సంస్థలు, 1,200కు పైగా స్వచ్ఛంద సంస్థలు హాజరుకానున్నాయి.కార్పొరేట్ సంస్థలు స్వచ్ఛంద సంస్థల మధ్య బలమైన భాగస్వామ్యాలను ఏర్పరచడం, ప్రభావవంతమైన సీఎస్ఆర్ కార్యక్రమాలను ప్రదర్శించడం, అలాగే దీర్ఘకాలిక , స్థిరమైన సామాజిక మార్పు కోసం వ్యూహాలను రూపొందించడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన గడ్డం ప్రసాద్ కుమార్ , ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ సమగ్ర అభివృద్ధి, సామాజిక పురోగతి మరియు జాతి నిర్మాణంలో వ్యాపార సంస్థలు, పౌర సమాజ సంస్థల మధ్య సహకారం అత్యంత కీలకమని పేర్కొన్నారు.సదస్సు నిర్వాహక బృందం స్పీకర్ కి సదస్సు లక్ష్యాలు, నిర్వహణ విధానం మరియు ముఖ్యాంశాలను వివరించింది. ఈ సదస్సు సీఎస్ఆర్ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, సమాజంలో శాశ్వతమైన సానుకూల మార్పుకు దారితీసే కార్యక్రమాలకు స్ఫూర్తినిస్తుందని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలి... జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి

24 గంటల పాటు మూడు షిఫ్టుల్లో కంట్రోల్ రూమ్ సేవలు

అత్యవసర సమయాలలో టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు కాల్ చేయాలి

భారీ వర్షాలు, ఇతర అత్యవసర పరిస్థితులపై తక్షణ స్పందన

ఖమ్మం, జూన్ - 20:లోకల్ గైడ్ :జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కలెక్టరేట్ లో జిల్లా కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి సి.హెచ్. రాంమూర్తి శనివారం తెలిపారు.జిల్లా కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు మూడు షిఫ్టుల్లో నిరంతరాయంగా పని చేస్తుందని అన్నారు. భారీ వర్షాలు, వరదలు, ప్రకృతి వైపరీత్యాలు, తదితర అత్యవసర పరిస్థితుల సమాచారాన్ని ప్రజలు వెంటనే కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1077 లేదా మొబైల్ నంబర్ 9063211298 కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని తెలిపారు. అలాగే వ్యవసాయానికి సంబంధించి జిల్లాలో నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల విక్రయాలు, ఇతరాలపై కూడా ప్రజలు కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి కాల్, ఫిర్యాదును నమోదు చేసి సంబంధిత శాఖలకు వెంటనే సమాచారం అందజేసి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి సి.హెచ్. రాంమూర్తి కోరారు.

## బదిలీ అయిన ఉద్యోగులకు ఘన సన్మానం



నారాయణపేట జూన్ 20::లోకల్ గైడ్ :మాగనూర్ ఎంపీడీఓ కార్యాలయంలో పని చేస్తూ బదిలీ పై వెళుతున్న ఉద్యోగులకు శనివారం సిబ్బంది ఘనంగా సన్మానించారు. మాగనూరు మండల ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న టైపిస్ట్ రాజేశ్వరి నారాయణ పేట్ జిల్లా పరిషత్ కు, ఎంపీడీవో ఆఫీస్ లో పనిచేస్తున్నటు వంటి ఆఫీస్ సబ్ఇడ్నేట్ ప్రకాష్ గౌడ్ మాగనూరు మండలం నేరడగం జిల్లా పరిషత్ హై స్కూల్ కు బదిలీపై వెళుతున్న శుభ సందర్భంగా శాలువతో సన్మానిస్తూ వీడుకోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మండల పంచాయతీ సెక్రెటరీలు సిబ్బంది పాల్గొన్నారు.అదేవిధంగా మాగనూరు ఎంపీడీవో కార్యాలయానికి నూతన టైపిస్ట్ ఎండి సమార్ స్వాగతం పలికారు.

## అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలి... జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి

24 గంటల పాటు మూడు షిఫ్టుల్లో కంట్రోల్ రూమ్ సేవలు

అత్యవసర సమయాలలో టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు కాల్ చేయాలి

భారీ వర్షాలు, ఇతర అత్యవసర పరిస్థితులపై తక్షణ స్పందన



ఖమ్మం, జూన్ - 20:లోకల్ గైడ్ :జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కలెక్టరేట్ లో జిల్లా కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి సి.హెచ్. రాంమూర్తి శనివారం తెలిపారు.జిల్లా కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు మూడు షిఫ్టుల్లో నిరంతరాయంగా పని చేస్తుందని అన్నారు. భారీ వర్షాలు, వరదలు, ప్రకృతి వైపరీత్యాలు, తదితర అత్యవసర పరిస్థితుల సమాచారాన్ని ప్రజలు వెంటనే కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1077 లేదా మొబైల్ నంబర్ 9063211298 కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని తెలిపారు. అలాగే వ్యవసాయానికి సంబంధించి జిల్లాలో నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల విక్రయాలు, ఇతరాలపై కూడా ప్రజలు కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి కాల్, ఫిర్యాదును నమోదు చేసి సంబంధిత శాఖలకు వెంటనే సమాచారం అందజేసి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి సి.హెచ్. రాంమూర్తి కోరారు.

## ఊళ్లో ఎలా బ్రతుకుతారో చూస్తా.

- ఇద్దరు మహిళలను అసభ్య పదజాలంతో దూషించిన సర్పంచ్ భర్త.
- సర్పంచ్ భర్త లాల్ రెడ్డి పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు.
- తమకు ప్రాణహాని ఉంది రక్షణ కల్పించాలని బాధితులు పోలీసులకు వినతి.




లోకల్ గైడ్ తాండూర్: ఇందిరమ్మ ఇళ్లు అడిగినందుకు డబ్బులు డిమాండ్ చేయడమే కాకుండా, మహిళలు అని చూడకుండా అసభ్య రీతిలో దూషించి “ఊళ్లో ఎలా బ్రతుకుతారో” చూస్తానంటూ గాజీపూర్ గ్రామ సర్పంచ్ భర్త.... లాల్ రెడ్డి ఇష్టానుసారంగా బెదిరింపులకు పాల్పడ్డారని ఘాజీపూర్ గ్రామానికి చెందిన ఇద్దరూ అత్తా కోడలు పెద్దేముల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బాధితులను తెలిపిన వివరాల ప్రకారం... పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామ వాసి దేవనూరు సత్యమ్మ, గ్రామంలో వ్యవసాయ కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాను.సత్యముకు ఇద్దరు కుమారులు ఉన్నారు.అయితే గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు కోసం అని గ్రామ సర్పంచ్ భర్త లాల్ రెడ్డినీ అడుగగా.... ఆయన “మీరు మాకు సర్పంచ్ ఎలక్షన్ సమయంలో ఓట్లు వేసారా రావే లంజలు” అంటూ మహిళలం అని కూడా చూడకుండా నన్ను మరియు నా కోడలు నాగమ్మను అసభ్య పదజాలంతో దూషించాడు. అంతేకాకుండా మా వీధిలోకి వచ్చి “మీ సంగతి చూస్తా, ఊర్లో ఎలా బ్రతుకుతారో చూస్తా, మీ కొడుకుల అంతు చూస్తా” అంటూ పదేపదే బెదిరింపులకు పాల్పడుతున్నాడు.ఇప్పటికే సుమారు 15 సార్లకు పైగా మమ్మేల్ని అవమానకరంగా దూషిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. దీంతో మాకు మరియు మా కుటుంబ సభ్యులకు ఆయనతో ప్రాణహాని జరుగుతుందేమోనని భయంతో జీవిస్తున్నాము.కాబట్టి గాజీపూర్ సర్పంచ్ భర్త లాల్ రెడ్డి పై చట్టరీత్యా చర్యలు తీసుకొని మాకు రక్షణ కల్పించి న్యాయం చేయవలసిందిగా పోలీస్ లను కోరారు.బెదిరింపులు, అసభ్య పదజాలం అవాస్తవం... సర్పంచ్ భర్త.గ్రామ సర్పంచ్ భర్త లాల్ రెడ్డిని వివరణ కోరగా.. గాజీపూర్ గ్రామానికి చెందిన అంజి అనే యువకుడు నేను లేని సమయంలో మా ఇంటి వద్దకు వచ్చి విచక్షణ రహితంగా ప్రవర్తించాడు. అంతటితో ఆగకుండా ఫోన్ కాల్ చేసి ఏడున్నవ్ ఇంటికిరా నీ అంత చూస్తా అని బెదిరించాడు. వాస్తవంగా ఇందిరమ్మ ఇల్లు అనే విషయాన్ని ముందుకు తీసుకొస్తున్నారు. అది పూర్తిగా అవాస్తవం. గ్రామంలో అంజి అనే యువకుడు గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా వాటర్ ప్లాంట్ నిర్వహిస్తున్నాడు.ఆది అడిగితే కక్షపూరితంగా కావాలని ఇందిరమ్మ ఇల్లు, అసభ్య పదజాలంతో బూతులు తిట్టారు అని వదంతులు సృష్టించారు. అవన్నీ అవాస్తవం అని గ్రామ సర్పంచ్ భర్త లాల్ రెడ్డి స్పష్టం చేశారు.

## దళితుల భూములకు అరకొర డబ్బులు ఇచ్చి మూడు ఎకరాల3-31 భూమినీ కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి.

సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ డిమాండ్.



లోకల్ గైడ్ వికారాబాద్ :వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండల పరిధిలోని సర్పన్ పల్లి గ్రామంలో సర్వే నంబర్ 34లో 2-03, సర్వే నెంబర్ 35లో 1-18 ల భూమికి దళితుల భూములకు అరకొర డబ్బులు ఇచ్చి అధికరా పార్టీకి చెందిన పూడూరు మండల కోపరేటివ్ చైర్మన్ సతీష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాణిక్ రెడ్డి వారి అనుచరులు దాడులకు ప్రయత్నించారు.వీరిపై చట్టపరిమా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సతీష్ రెడ్డి అధికార పార్టీ నాయకుడు ఇక్కడ ఇదే గ్రామంలో 4-22 ఎకరాలు భూమి ఇతరులవద్ద కొని, పక్కనే ఉన్న దళితుల భూమి మూడు ఎకరాల 3-31 భూమికి అరకొర డబ్బులు ఇచ్చి, అన్యాయం చేస్తూ ఈ భూములకు దళితులు రావద్దు ఈ భూములకు వస్తే మీ అందరిని చంపేస్తాం మీ అంతు చూస్తామంటూ నిరంతరం ఇక్కడే మాటు వేస్తూ రోజు తాగి తందనాలు వేస్తూ రైతులను దళితులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఈ వ్యక్తులపై మరి ఇక్కడ దళితుల భూములు పంటలు పండకుండా జీజదీ లతో భూములలో రోడ్లు వేస్తున్న రెండు జెసిబిలు నాలుగు లారీలు పై మరియు ఈ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకొని,ప్రభుత్వం దళిత రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాము. గతంలో అనేకసార్లు ఇట్టి భూమి విషయంలో కులంపేరుతో దూషించి, దళితులపై దాడి చేసేందుకు మహిళలపై దాడి చేసేందుకు ప్రయత్నించిన పైన పేర్కొన్న వ్యక్తులపై వికారాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన నేటికీ కేసులు బుక్ చేయకుండా కాలయాపన చేస్తున్న వికారాబాద్ పోలీసులు. అధికార పార్టీని అడ్డం పెట్టుకొని దళితుల భూములు కబ్జాలు చేస్తూ దౌర్జన్ చేస్తున్న వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, లేనిచో ఎస్పీ, కలక్టర్ కార్యాలయం ముందు ఆందోళన పోరాటాలు చేస్తామని సిపిఎం నాయకులు భూ బాధితులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భూ బాధితులు చింతల యాదయ్య. సత్యమ్మ లక్ష్మమ్మ ఆనంద్ లక్ష్మి కుమార్ మణిందర్ నాగలక్ష్మి స్వప్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కడియాల కుంట తండా పాఠశాలలో సామూహిక అక్షరభ్యాసం

అంగన్వాడి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట

ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్

పాల్గొన్న వార్డు సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు





( లోకల్ గైడ్ షాద్ నగర్ )ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి పూర్వ వైభవం తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కడియాల కుంట తండా సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ అన్నారు. ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా పాఠశాల ఉపాధ్యాయులు మరియు అంగన్వాడీ టీచర్లు గ్రామ సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ ఆధ్వర్యంలో శనివారం బడిబాట మరియు సామూహిక అక్షరభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. అమ్మ మాట అంగన్వాడి బాట కడియాల కుంట తండా లోనే అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ సుజాత ఆధ్వర్యంలో సామూహిక అక్షరభ్యాసం మరియు పాఠశాల దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కడియల కుంట తండా సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ మాట్లాడుతూ... ప్రభుత్వ అందిస్తున్న ఉచిత విద్య మరియు మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను వినియోగించుకోవాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్. పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్, సురేశ్ ఉప సర్పంచ్ తావు సింగ్, మరియు వార్డు సభ్యులు చాట్ పాట రవీందర్, తావు సింగ్, సేవాలాల్ యూత్ అధ్యక్షుడు శ్రీను నాయక్,అంగన్వాడీ టీచర్ సుజాత, వివో అధ్యక్షురాలు రాత్లావత్ మాన్ని మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.



## హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించాలి: సర్పంచ్ హసీనా బాను - అక్బర్ ఖాన్

ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీ

విద్యార్థులతో ముచ్చటించి, భోజన నాణ్యతను పరిశీలించిన పాలకవర్గం



భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)మహదేవపూర్ గ్రామ పరిధిలోని ఎస్సీ ఎస్టీ , బీసీ విద్యార్థుల వసతి గృహాలను హాస్టళ్లను శనివారం గ్రామ సర్పంచ్ హసీనా బాను - అక్బర్ ఖాన్ మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఆకస్మికంగా సందర్శించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందుతున్న సేవలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారు స్వయంగా పరిశీలించారు.ఈ సందర్శనలో భాగంగా సర్పంచ్, పాలకవర్గ సభ్యులు హాస్టళ్లలోని మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు పెడుతున్న భోజన నాణ్యత, వంటగది మరియు పరిసరాల పరిశుభ్రతను దగ్గరుండి చూశారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి.. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? తాగునీటి సదుపాయం ఎలా ఉంది? ఏవైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్ వార్డెన్లతో మాట్లాడి, విద్యార్థులకు రోజూ షెడ్యూల్ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.పేద విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా నాణ్యమైన వసతులు చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. విద్యార్థులంతా కష్టపడి, ఉన్నత చదువులు చదివి మన గ్రామ కీర్తిని నిలబెట్టాలి అని హాస్టళ్లలో ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే మా దృష్టికి తీసుకురావాలి. గ్రామ పంచాయతీ తరపున వసతి గృహాల అభివృద్ధికి, విద్యార్థులకు అవసరమైన పూర్తి సహకారం ఎల్లప్పుడూ అందిస్తాం.అని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మరియు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.లల

# పుట్ట మధు జోలికొస్తే ఖబర్దార్..

బిఆర్ఎస్ నాయకుల హెచ్చరిక

దేవస్థాన నిర్మాణాన్ని మేము అడ్డుకోవట్లేదు

శిథిలావస్థకు రాకపోయినప్పటికీ, కూల్చివేసి కొత్త నిర్మాణం దేనికి?

ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని స్వయంగా ముఖ్యమంత్రే చెప్తున్నారు

100 కోట్లు కలెక్టర్ ఖాతాలో వేసాకే గుడి పనులు ప్రారంభించాలి..

ఆర్చి కట్టడం చేతకాని వారు గుడి కడతారా?: గీతాభాయ్..

ఊసరవెల్లి రాజకీయాలు సిగ్గుచేటు!

శ్రీధర్ బాబుపై కాళేశ్వరం ప్రెస్ మీట్‌లో నిప్పులు చెరిగిన గులాబీ నేతలు..



భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు శనివారం అత్యవసర ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ గారిపై అధికార పార్టీ నాయకులు చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండించారు. మా నాయకుడి జోలికొస్తే సహించేది లేదని, ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.నిధులు జమ చేశాకే నిర్మాణం చేపట్టాలి: శ్రీపతి బాపుప్రెస్ మీట్‌లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీపతి బాపు మాట్లాడుతూ.. దక్షిణ కాశిగా పేరుగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానం శిథిలావస్థకు రాకపోయినప్పటికీ, దానిని కూల్చివేసి కొత్త నిర్మాణం చేపడతామనడం సరికాదన్నారు.దేవస్థాన నిర్మాణాన్ని మేము అడ్డుకోవట్లేదు.కానీ ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని స్వయంగా ముఖ్యమంత్రే చెప్తున్నారు. అలాంటప్పుడు ఈ నిర్మాణం పూర్తి అవుతుందనే నమ్మకం ప్రజలకు కలగాలంటే, మొదటగా జిల్లా కలెక్టర్ ఖాతాలో రూ.100 కోట్లు జమ చేయాలని మా నాయకుడు పుట్ట మధు డిమాండ్ చేశారు. ఆయన అన్న మాటలను అర్థం చేసుకోకుండా, కావాలనే తప్పుడు తోవ పట్టిస్తున్నారు."శ్రీపతి బాపు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అన్నారు.కనీసం ధన్వాడ దగ్గర రోడ్డు నిర్మాణం చేయడం చేతకాని మంత్రి శ్రీధర్ బాబు, ఇంత పెద్ద గుడిని నిర్మిస్తాడంటే ప్రజలు ఎలా నమ్మాలని ఆయన ప్రశ్నించారు.ఆర్చి కట్టడం చేతకాని వారు గుడి కడతారా?: గీతాభాయ్బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గీతాభాయ్ మాట్లాడుతూ.. మహాదేవపూర్ దగ్గర ఆర్చి నిర్మాణం కోసం నిధులు మంజూరై మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ అలాగే ఉంచేశారని మండిపడ్డారు. ఒక ఆర్చి కట్టడం చేతకాని శ్రీధర్ బాబుకి గుడి కట్టడం ఎలా సాధ్యమవుతుందని నిలదీశారు.వచ్చే ఏడాది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే గోదావరి పుష్కరాలు రాబోతున్నాయని.. ఈలోగా గుడి నిర్మాణం పూర్తికాకపోతే భక్తులు రాక, వారిపైనే ఆధారపడి షాపులు పెట్టుకున్న చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే లక్షల రూపాయలతో టెండర్లు పాడుకున్న చిరు వ్యాపారుల పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందన్నారు.

### ఊసరవెల్లి రాజకీయాలు సిగ్గుచేటు!

నిన్నటి వరకు పదవుల కోసం వంగి వంగి తిరిగి, ఈరోజు ఊసరవెల్లిలా పార్టీలు మారి.. అన్నం పెట్టిన నాయకుడినే దూషించడం సిగ్గుచేటని గీతాభాయ్ ధ్వజమెత్తారు. ప్రజల మనిషి అయిన పుట్ట మధుకర్ గారిని విమర్శించే అర్హత ఎవరికీ లేదని, ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ ప్రెస్ మీట్‌లో కాటారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అంకరి ప్రకాష్, దేవస్థానం మాజీ ధర్మకర్త అడప సమ్మయ్య, కాళేశ్వరం గ్రామ నాయకులు ఆరుట్ల పవన్, రెండవ వార్డు మెంబర్ నిట్టూరి మహేష్, అడప సంతోష్, బడికెల మహేందర్, నిట్టూరి సాయి, చకినారపు శశి, సుంకరి రంజిత్, జుబేర్, అస్లాం, చిగురు సంతోష్, మోతె సాయి, కాటారపు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం

- విద్యార్థులు, ఉద్యోగుల కోసం అదనపు బస్సు ట్రిప్పులు!

- ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ ప్రయాణమే సురక్షితం!

- గ్రామాల్లో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు!

వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ నమృత



వికారాబాద్ ,జూన్ 20 (లోకల్ గైడ్ తెలంగాణ)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యాల కల్పన లక్ష్యంగా 2023 డిసెంబర్ 9 నుంచి అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిందని వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ నమ్రత తెలిపారు. ఈ పథకం వల్ల మహిళలు, కూలీలు, గ్రామీణ ప్రాంత ప్రజలు బస్సు చార్జీల భారం నుంచి ఉపశమనం పొందుతున్నారని పేర్కొన్నారు.వికారాబాద్ ఆర్టీసీ డిఎం మాట్లాడుతూ, వికారాబాద్ డిపో పరిధిలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలలు, కళాశాలలు, ఉద్యోగాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని బస్సులను సమయపాలనతో నడిపిస్తున్నామని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మార్గాల్లో బస్సు సేవలను అందుబాటులో ఉంచుతున్నామని, ప్రయాణికుల అవసరాలను బట్టి అదనపు ట్రిప్పులను కూడా నిర్వహిస్తున్నామని వివరించారు. విద్యార్థులు, ఉద్యోగులు తమ గమ్యస్థానాలకు సమయానికి చేరుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు.ప్రైవేటు వాహనాలపై ఆధారపడడం వల్ల ప్రమాదాలకు గురైన అనేక ఘటనలు చోటుచేసుకున్నాయని, అందుకే ప్రజలు సురక్షితమైన ఆర్టీసీ బస్సు సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు.గ్రామాల్లో చేతివేళ్లతో సంకేతం ఇచ్చిన ప్రతి బస్ స్టాప్ వద్ద బస్సులు ఆగేలా డ్రైవర్లు, సిబ్బందికి సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ఉదయం పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే సమయాల్లో, అలాగే ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్లి తిరిగి వచ్చే సాయంత్రం వేళల్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు ట్రిప్పులు నడిపేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకుని సహకరించాలని కోరిన నమ్రత ,ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు, అసౌకర్యాలు ఎదురైనట్లయితే నేరుగా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల సూచనలు, ఫిర్యాదులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళలకు ఆర్థికంగా తోడ్పాటు అందించడమే కాకుండా, గ్రామీణ ప్రాంత ప్రజలకు సురక్షితమైన, అందుబాటులో ఉన్న రవాణా సేవలను మరింత చేరువ చేస్తోందని ఆమె పేర్కొన్నారు. ప్రజలందరూ ఆర్టీసీ సేవలను వినియోగించుకొని సురక్షితమైన ప్రయాణాన్ని ఎంచుకోవాలని పిలుపునిచ్చారు.

## పచ్చదనమే భావితరాలకు వరం

## జిల్లాలో ఘనంగా ప్రారంభమైన వన మహోత్సవం కార్యక్రమం,

రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు.నాగర్ కర్నూల్ పట్టణంలోని ఇందిరా మహిళ శక్తి భవన సమీపంలో గల ప్రభుత్వ స్థలంలో మన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలను నాటిన రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి , అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సురేంద్ర, మొక్కలు నాటారు.జిల్లా అటవీశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..., పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ



మార్పులు, భూగర్భ జలాల క్షీణత వంటి సమస్యలను ఎదుర్కోవాలంటే విస్తృత స్థాయిలో వృక్షారోపణ చేపట్టడం అత్యంత అవసరమని అన్నారు. మొక్కలు మన జీవితానికి ఆధారం అని, అవి ఆక్సిజన్‌ను అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనాన్ని పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని, వాటిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. మొక్కలు నాటడం ఒక మంచి కార్యక్రమమే అయినప్పటికీ, వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా పెంచినప్పుడే ఆ కార్యక్రమానికి నిజమైన ఫలితం దక్కుతుందని అన్నారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని తన కుటుంబ సభ్యుడిలా సంరక్షించాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రం దేశంలోనే పచ్చదనం పెంపులో ఆదర్శంగా నిలిచిందని, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ఫలితంగా అటవీ విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని తెలిపారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందించాలంటే చెట్ల పెంపకాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు.ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ,......... ప్రకృతి సంపదను పరిరక్షించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు.నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ,...... జిల్లాలో పచ్చదనం పెంపు కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యతతో పాటు గ్రామాలు, పట్టణాల సౌందర్యం కూడా పెరుగుతుందని తెలిపారు.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ,..... ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద, కార్యాలయాల వద్ద మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని కోరారు.జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ,....... నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ సంవత్సరం మన మహోత్సవ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 35 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన మొక్కల లక్ష్యాలను చేరుకోవాలని పచ్చదనం, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు, జిల్లాలో వృక్షారోపణ లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.వనమహోత్సవపు కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సురేంద్ర, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ అమరేందర్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, వివిధ శాఖల అధికారులు తదితరులు అధికారులు, పాల్గొన్నారు.

# ఉద్యోగులకు విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా బస్సు సర్వీసులు

– హైదరాబాద్‌కు ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సులు యథావిధిగా కొనసాగింపు!

వికారాబాద్ డిపో మేనేజర్ నమ్రత




లోకల్ గైడ్,వికారాబాద్, జూన్ 20 :వికారాబాద్ జిల్లాలోని పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో హైదరాబాద్ రూట్‌లో ఆర్డినరీ వికారాబాద్ జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్‌కు ప్రస్తుతం మూడు ఎక్స్‌ప్రెస్ బస్సులు, యాదగిరిగుట్టకు ఒక ఎక్స్‌ప్రెస్ బస్సు యథావిధిగా నడుస్తున్నాయని తెలిపారు. ప్రయాణికుల విజ్ఞప్తి మేరకే హైదరాబాద్ మహానగరానికి ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.ఎక్స్‌ప్రెస్ బస్సులు నడుస్తున్నప్పటికీ, వికారాబాద్ నుంచి హైదరాబాద్ మెహిదీపట్నం వరకు పల్లె వెలుగు ఆర్డినరీ బస్సులు కూడా యథావిధిగా నడుస్తున్నాయని, విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని, ఆర్డినరీ,ఎక్స్‌ప్రెస్ బస్సుల సర్వీసులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రయాణికులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.అలాగే ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రారంభానికి ముందు రెండు ట్రిప్పుల మేర ఆర్డినరీ సర్వీసులు తగ్గినా, ప్రస్తుతం పరిస్థితులకు అనుగుణంగా ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల ట్రిప్పులను పెంచుతూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తున్నామని డీఎం నమ్రత ఒక ప్రకటనలో వెల్లడించారు.

# వనమహోత్సవం 2026 లక్ష్యాలను పూర్తి చేయాలి

వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

– వివిధ శాఖలకు నిర్దేశించిన మొక్కలు నాటడం, మరియు

సంరక్షణ లక్ష్యాలను తప్పని సరిగా పూర్తి చేయాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



లోకల్ గైడ్ తెలంగాణ :(వికారాబాద్ జిల్లా )కలెక్టరేట్‌లో వన మహోత్సవం--2026 ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ, హరిత విస్తీర్ణం పెంపు, భూగర్భ జలాల సంరక్షణకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి శాఖకు కేటాయించిన మొక్కల నాటకం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.అటవీ శాఖతో సమన్వయం చేసుకొని అవసరమైన మొక్కల సరఫరా, నాటడం , సంరక్షణ చర్యలను పక్కాగా అమలు చేయాలని, నాటిన మొక్కల మనుగడపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. కేవలం మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటి సంరక్షణకు కంచెలు ఏర్పాటు చేయడం, నీటి వసతి కల్పించడం, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.పంచాయతీరాజ్, మున్సిపల్, విద్య, వ్యవసాయం, ఉద్యానవన, రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, విద్యుత్, నీటి సరఫరా తదితర శాఖలు తమ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, రహదారి పక్క ప్రాంతాలు, గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా మొక్కలు నాటేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.వన మహోత్సవం--2026ను ప్రజా భాగస్వామ్యంతో ఉద్యమంలా నిర్వహించి, ప్రతి శాఖకు కేటాయించిన లక్ష్యాలను శాతం వందకు వంద పూర్తి చేయడంతో పాటు మొక్కల మనుగడను కూడా నిర్ధారించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నాటిన మొక్కల జీవన శాతాన్ని పెంచేందుకు నీటి సౌకర్యం, రక్షణ కంచెల ఏర్పాటు, నిరంతర పర్యవేక్షణ వంటి చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, యువత మరియు ప్రజలు వనమహోత్సవంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మండలం వారిగా లక్ష్యం మేరకు ఫిట్టింగ్ మొదలు పెట్టాలని ,జిల్లాను పచ్చదనంతో నింపేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని కలెక్టర్ కోరారు.మండల స్థా యి అధికారులు మీ మీ మండలాలలో ఉన్న రెసిడెన్షియల్ ను ప్రతి రోజు క్షేత్ర స్థాయి లో పరిశీలించి , విద్యార్థులకు మెనూ ప్రకారము ఆహారము అందించాలని , రైస్ చెక్ చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. వర్షా కాలం సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని , మలేరియా చికెన్ గున్యా వ్యాధులు ప్రబలకుండా మెడికల్ అధికారులతోమాట్లాడి తగు చర్యలు తీసుకోవాలనిఅధికారులకు ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రజా పాలనలో చేసిన కార్యక్రమ వివరాలకు సంబంధించి రిపోర్ట్ పంపించాలని ఆదేశించారు.సమావేశములో అదనపు కలెక్టర్లు ఉమాశంకర్ ప్రసాద్, వెంకటాచారి, డిఆర్ డి ఎ శ్రీనివాస్,డి ఆర్ ఓ స్వర్ణలత , జూమ్ ద్వార అన్ని మండలాల ఏం పి డి ఓ లు, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే మోదీ లక్ష్యం పీఎం కిసాన్ 23వ విడత నిధుల విడుదల సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో సంబరాలు

ముఖ్యఅతిథిగా హాజరైన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి




( లోకల్ గైడ్ షాద్ నగర్ )కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 23వ విడత ఆర్థిక సహాయాన్ని రైతుల బ్యాంకు ఖాతాలలో విడుదల చేసిన సందర్భంగా కొందుర్గు మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో రైతు వేదికలో ప్రభుత్వ అధికారులతో కలిసి మోడీ ప్రసంగాన్ని వీక్షించి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని ఆనందాన్ని పంచుకున్నారు. రైతుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్న గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పీఎం కిసాన్ పథకం ద్వారా దేశంలోని కోట్లాది మంది రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందుతోందని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. రైతులకు అండగా నిలుస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లక్ష్మయ్య గౌడ్, గుండేటి శివారెడ్డి, కొమరబండ శ్రీశైలం, సున్నాల అంజయ్య, బోయ శ్రీశైలం, బోయ వీరన్న, బోయ శేఖర్, అంజిరెడ్డి, చంద్రశేఖర్ చారి, శ్రీకాంత్, నరసింహ, బాల్ రెడ్డి, గంగాధర్, కృష్ణ యాదవ్, భాస్కర్ పటేల్, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# SBI స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో లో నిత్యవసర సరుకులు పంపిణీ..



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూనియన్ మాజీ నేత కామ్రేడ్ తారకానాథ్ వర్ధంతిని పురస్కరిం చుకొని జిల్లా కేంద్రంలోని జ్ఞానేశ్వర వాత్సల్య మందిర్ ఆశ్రమం లో ఎస్బీఐ బ్యాంక్ ఉద్యోగులు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్బీఐ యూనియన్ మాజీనేత తారక్ నాథ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు కావలసిన బియ్యం, నూనె,పప్పు ఇతర అన్ని నిత్యవసర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు, ఙఫ్‌వఎ, ఐతోల్, తెలకపల్లి, బిజినపల్లి, ఉయ్యాలవాడ, మంగనూర్ శాఖల లోకల్ సెక్రెటరీస్ , స్టాఫ్, జ్ఞానేశ్వర వాత్సల్య మందిర్ విద్యార్థులు , సిబ్బంది పాల్గొన్నారు.

# మధిర కోర్టు ఆవరణలో జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.



మధిర :లోకల్ గైడ్ :ఈ సందర్భంగా మధిర జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల మాట్లాడుతూ,లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర రాజీ ద్వారా త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. న్యాయస్థానాల్లో సంవత్సరాల పాటు కొనసాగే వివాదాలను సులభంగా,తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో పరిష్కరించేందుకు లోక్ అదాలత్‌లు ఉత్తమ వేదికలని ఆమె పేర్కొన్నారు.ముఖ్యంగా చెక్కు బౌన్స్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, బ్యాంకు రుణాలు,కుటుంబ వివాదాలు తదితర కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి అనేక సివిల్ మరియు క్రిమినల్ కేసులను ప్రజల ముందు పరిష్కరించి అవార్డు కాపీలు అందజేశారు.లోక్ అదాలత్‌లో కుదిరిన రాజీ తీర్పులకు చట్టబద్ధత ఉండటంతో పాటు వాటిపై అప్పీల్‌కు అవకాశం ఉండదని,ఇరు పక్షాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆమె వివరించారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చావలి రామరాజు, ఏపీ పి జన్ను భద్రయ్య,పట్టణ సీఐ రమేష్,సబ్ ఇన్స్పెక్టర్స్ నవిత,విశ్వ తేజ,ఎం అబ్రహాం సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు,డి.జగన్మోహన్ రావు,బి పుల్లారావు,నంబూరి జనార్దనరావు,పల్లపోతుల కృష్ణారావు,టి.వెంకట్రావు,విజయ్ కుమార్,జే రమేష్,మాధురి తేజ తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి కార్మికుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.

– కార్మికుల సంక్షేమమే మున్సిపాలిటీ లక్ష్యం.

– చైర్‌పర్సన్ పట్లోల్ల నీరజ బాల్ రెడ్డి

– మున్సిపల్ కార్యాలయంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహణ.



లోకల్ గైడ్/ తాండూర్: ప్రతి కార్మికుడు నెలకోసారి తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పి. నీరజ బాల్ రెడ్డి సూచించారు. శనివారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పాతకిండ్, యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపును ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ నీరజ మాట్లాడుతూ... మున్సిపల్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కార్మికులు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని పేర్కొన్నారు.కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే సమర్థవంతంగా విధులు నిర్వహించగలరని, వారి ఆరోగ్య పరిరక్షణకు మున్సిపాలిటీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమిషనర్ రాకేష్ రెడ్డి, మేనేజర్ నరేందర్ రెడ్డి, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రాములు, యశోద హాస్పిటల్ కార్పొరేట్ రిలేషన్స్ డిప్యూటీ మేనేజర్ ఎన్. శ్రీధర్, వైద్యులు వీరారెడ్డి, అఖిల్, నీలోఫర్, కౌన్సిలర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రనేతకు కేక్ కరువాయే!

– రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకు దూరంగా స్థానిక నేతలు.

– కాంగ్రెస్ శ్రేణుల్లో కనిపించని ఉత్సాహం

– పార్టీ కోసం పోరాటమా, పదవుల కోసమేనా?.

– తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పార్టీ కార్యకర్తలు.



లోకల్ గైడ్ తాండూర్: అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఘనంగా జరుపుకున్నారు.కానీ పెద్దేముల్ మండల కేంద్రంలో ఆశించిన స్థాయిలో జరగలేదు. ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే జన్మదిన కార్యక్రమాలు ఈసారి కనిపించకపోవడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్, పేదలకు పండ్ల పంపిణీ, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా ఉన్నప్పటికీ, ఈసారి మండల కేంద్రంలో అలాంటి కార్యక్రమాలు పెద్దగా కనిపించలేదు. స్థానిక నాయకులు, ముఖ్య ప్రజాప్రతినిధులు కూడా వేడుకలకు దూరంగా ఉండటంతో కార్యకర్తలు నిరాశ వ్యక్తం చేసినట్లు సమాచారం.కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలు వ్యక్తిగతంగా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపినప్పటికీ, అధికారికంగా పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించకపోవడం చర్చకు దారితీసింది.దీంతో అగ్రనేత జన్మదినం సందర్భంగా నాయకత్వం చొరవ చూపకపోవడంపై పార్టీ కార్యకర్తల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా కొందరు నాయకులు పార్టీ కోసమే పని చేస్తున్నారా? లేక పదవుల కోసమేనా అంటూ పలువురు కాంగ్రెస్ కార్యకర్తల మధ్య చర్చలు జరిగినట్లు సమాచారం. రానున్న రోజుల్లో పార్టీ శ్రేణులను మరింత చైతన్యవంతం చేసే దిశగా నాయకత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

# త్రివేణిలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు




లోకల్ గైడ్' ఖమ్మం+అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మంలోని త్రివేణి పాఠశాల ఆధ్వర్యంలో శనివారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆరోగ్యం, ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెంపొందించడమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం ఈ యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "యోగ" భారతదేశం ప్రపంచానికి అందించిన ఒక గొప్ప వరం అని,యోగ ద్వారా ఒక ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు.ఎక్కువ పగటి సమయం ఉన్న రోజు జూన్ 21 కావటం వలన,ఈ ప్రత్యేకతని పురస్కరించుకుని ఈ రోజుని అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవాలని 2014, సెప్టెంబర్ 27 న మన ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి కి సూచించగా, 193 ప్రతినిధులు ఉన్న ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యులుగా ఉన్న దేశాలతో సహా 175 మంది 2014 లో ఆమోదించారు. మొదటి యోగ అంతర్జాతీయ దినోత్సవం 2015, జూన్ 21న జరుపుకున్నారని తెలియజేశారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ యోగా ని నిత్యజీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ చైతన్య కిషోర్ పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయుల తో వివిధ యోగాసనాలు, ప్రాణాయామాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు యోగా ప్రదర్శనలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి యోగా యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలపై పాఠశాల యాజమాన్యం అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్,ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# రాజి మార్గమే రాజ మార్గం జడ్జి స్వరూప కాటం.




ఇల్లందు జూన్ 19 లోకల్ గైడ్ : శనివారం స్థానిక ఇల్లందు కోర్టు నందు ఈరోజు ఉదయం మండలా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వరూప కాటం ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ కక్షిదారులు గ్రామస్థాయిలో క్షణికావేశలకు వెళ్లకుండా సామరస్యంగా జీవనం గడపాలని, ఆదర్శ జీవితం గడపాలని, విలువైన సమయాన్ని డబ్బును వృధా చేసుకోకుండా పంతాలకు పోకుండా క్షణికావేశంలో పెట్టుకున్న రాజీ పడదగిన కేసులు ఇరుపక్షాలు సమన్వయంతో కోర్టుకి వచ్చి రాజి కుదుర్చుకొని ఈ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపినారు. గృహింస కేసులు, మనోవర్తి కేసులు, చెక్ బౌన్స్ కేసులు, సివిల్ ధావాలు,బ్యాంకు కేసులు, అన్ని కలిపి మొత్తం 807 కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి గారితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్. కే. యం. డి కాసిం, సీనియర్ న్యాయవాదులు, ఎన్. మల్లికార్జునరావు, పి. బాలకృష్ణ, దంతాల ఆనంద్, పెద్దూరి వెంకట నరసయ్య, జూనియర్ న్యాయవాదులు కే. ఉమామహేశ్వరరావు, కీర్తి కార్తిక్, కోర్టు సూపర్డెంట్ శ్రీరంగం రామకృష్ణ, కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

5,447 కేసులకు పరిష్కారం..వీటి ద్వారా రూ.78,67,509 పరిహారం మంజూరైంది




లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 20: తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సిద్దిపేట ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ శ్రీమతి కే. సాయి రమాదేవి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎన్. సంతోష్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు.జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 5,420 క్రిమినల్ కేసులు, 27 సివిల్ మరియు మోటారు ప్రమాద పరిహార కేసులు పరిష్కరించబడ్డాయి. వీటి ద్వారా రూ.78,67,509 పరిహారం మంజూరైంది. అదేవిధంగా బ్యాంకు పీఎల్‌సీ కేసుల్లో రూ.3,47,160 మేరకు రాజీ కుదిరింది.కరీంనగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఏ. సత్యనారాయణ దాఖలు చేసిన ఎంవీఓపీ నెం.65/2025 కేసులో, గో డిజిట్ ఇన్సూరెన్స్ కంపెనీ తరఫు న్యాయవాది టి. ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.6.70 లక్షల పరిహారంపై రాజీ



కుదిరింది.ఈ కార్యక్రమంలో ఐ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వై. జయప్రసాద్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎ. కుమారస్వామి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సాధన, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. తరణి, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కే. సౌజన్య, రెండో తరగతి మేజిస్ట్రేట్ ఎ. కాంతారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ బాబు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు మరియు న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో 5వేల 3వందల కేసుల పరిష్కారం

జిల్లా జడ్జి బోయ శ్రీనివా సులు




నారాయణపేట జూన్ 20:లోకల్ గైడ్ :నారాయణపేట జిల్లా కోర్ట్ ప్రాంగణంలో శనివారం జరిగిన లోక్ అదాలత్ నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది.శనివారం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ ఆధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ, లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో నారాయపేట జిల్లా ప్రాంగణంలో 5 బెంచులను ఏర్పాటు చేసి, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ నారాయణపేట బోయ శ్రీనివాసులు,లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి.సాయి మనోజ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే.అవినాష్, జూనియర్ సివిల్ జడ్జి మక్తల్ సుష్మిత, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి మురళీధర్ హాజరయ్యారు. నారాయణపేట,మక్తల్ కోస్గి కోర్టు ఆవరణలలో జరిగిన రెండవ జాతీయ లోక్ అదాలత్ లో అన్ని కోర్టుల పరిధిలో 5300 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్క రించారు. జిల్లాలో 14 పోలీస్ స్టేషన్లతో పాటు రెండు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల కోస్గి, నారాయణపేట, మక్తల పిరిధిలో ఉన్న కేసులకు న్యాయవాదులు సహకరించి పరిష్కారానికి కృషి చేశారు అన్నారు. కాగా మొత్తం కేసుల పరిష్కారానికి గాను రూ 44,57,474ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందని ప్రధాన న్యాయమూర్తి తగిన అవార్డులు కక్షిదారులకు అందచేశారు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దామోదర్ గౌడ్, ఉపాధ్య క్షుడు నందు నామాజీ , సీతారామారావు, పి.సతీష్ కుమార్, కే. నవీన్ గౌడ్ ఇతర న్యాయవాదులు, కక్షిదారులు, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## చింతకాని మండలంలో జరిగే సీఎం సభకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

మూడురోజుల పాటు నిర్వహించే రైతు మేళా ను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి

150 స్టాల్స్ ద్వారా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు

మధిర నియోజకవర్గంలో రైతు మేళా, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూన్ - 20:లోకల్ గైడ్ :చింతకాని మండలంలో ఈనెల 28, 29, 30 తేదీల్లో రైతుమేళా నిర్వహించనున్నట్లు, అట్టి రైతు మేళా లో ఈ నెల 30 న ముఖ్యమంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నే సభ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మూడురోజుల



పాటు నిర్వహించే రైతు మేళా, ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. రైతు మేళా విజయవంతానికి పకడ్బందీ ప్రణాళిక, సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో కార్యచరణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఈనెల 28, 29, 30 తేదీల్లో మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో రైతు మేళా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 150 స్టాల్స్ ఏర్పాటు చేసే ఈమేళాకు జిల్లా నుండి రైతులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని వ్యవసాయాన్ని పండుగలా మార్చుకోవాలని, ఈ అవకాశాన్ని అన్న దాతలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. శాస్త్రవేత్తలు రైతు మేళాలో పాల్గొననున్నందున వారికి బస, రవాణా ఏర్పాట్లు చేయాలన్నారు. రైతు మేళాకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీవో శ్రీరామ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. పురందర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, పిడి మెప్మా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలకులో 21 సివిల్, 4196 క్రిమినల్,

69 మోటర్ వాహనాల ప్రమాద బీమా కేసులు, 68 90 ట్రాఫిక్ చాలన్ కేసులు, 34 బ్యాంకు రికవరీ కేసులు ,5 ఎలక్ట్రిసిటీ కేసులు, 45 సైబర్ కేసులు ,మొత్తం 11 260 కేసుల పరిష్కారం.

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ , నల్లగొండ

**లోకల్ గైడ్ . నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశాలతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, నల్లగొండ వారి ఆధ్వర్యం లో శనివారం జిల్లా లోని అన్ని కోర్ట్ ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడింది. ఈ లోక్ అదాలత్ కొరకు జిల్లా వ్యాప్తంగా 17 లోక్ అదాలత్ బెంచిలను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ లోక్ అదాలత్ లో 21 - సివిలు, 4196 - క్రిమినలు, 69- మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు, 6890-ట్రాఫిక్ చలాన్ కాసులు, 34 - బ్యాంకు రికవరీ కేసులు ,5-ఎలక్ట్రిసిటీ కేసులు మరియు 45 - సైబర్ క్రైమ్ కేసులు, మొత్తం -- 11260 (పెండింగ్ మరియు ప్రి-లిటిగేషన్) కేసులు పరిష్కరించబడినవి. ఇందులో ప్రమాద భీమా కేసులలో రూ.3,15,73,000/- నష్టపరిహారం ఇప్పించగ, బ్యాంకు రికవరీ -3585300/-, ట్రాఫిక్ చలాన్ -20,31,300, ఎలక్ట్రిసిటీ - 16000/- మరియు సైబర్ క్రైమ్ కేసులలో రూ.3,72,138/- రికవరీ డబ్బులు యిప్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా జడ్జి , చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ పి .వసంత్ , ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి , కార్యదర్శి పి.పురుషోత్తం రావు , ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎ .సతీష్ కుమార్, బి.అశోక్ కుమార్, ఇతర న్యాయవాదులు, బ్యాంకు, బిఎస్ఎన్ఎల్ అండ్ ఇతర ఫైనాన్స్ ఇన్స్టిట్యూషన్స్ ఆఫీసర్స్ , కక్షిదారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.**

# కేసీఆర్ ప్రభుత్వంలోనే రైతులకు నిజమైన మేలు

షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

రైతుబంధును ఏకకాలంలో విడుదల చేయాలి

రైతులకు యాప్ అవసరం లేదు.. ఎరువులు అందుబాటులో ఉంచాలి

వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే సహించబోం

అన్ని రకాల పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

కాంగ్రెస్ హయాంలో ఎరువుల కరువు..



( లోకల్ గైడ్ షాద్ నగర్ )మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో వ్యవసాయ రంగానికి జరిగిన మేలును తెలంగాణ రైతాంగం ఎన్నటికీ మర్చిపోదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులకు అదే స్థాయిలో మేలు చేసే విధంగా పాలన అందించాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రైతులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. షాద్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ రంగానికి నాణ్యమైన, అంతరాయం లేని 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించడం వల్ల రైతులు రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లే ఇబ్బందులు తప్పాయని గుర్తు చేశారు. ప్రస్తుతం నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడంతో పాటు విద్యుత్ కోతలు పెరిగాయని ఆరోపించారు. రైతుబంధు పథకం ద్వారా ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.10 వేల పెట్టుబడి సాయాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం వల్ల విత్తనాలు, ఎరువుల కోసం రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా పోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు పెట్టుబడి సాయం ఏకకాలంలో అందడం లేదని విమర్శించారు. రైతుబంధు నిధులను గతంలో మాదిరిగానే ఒకేసారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు బీమా పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతు ఏ కారణంతో మరణించినా వారి కుటుంబ సభ్యులకు వారం రోజుల్లోగా రూ.5 లక్షల బీమా సాయం అందేలా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం, మిషన్ కాకతీయతో పాటు పలు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా బీడు భూములకు సైతం సాగునీరు అందిందని, దీంతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందన్నారు. పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అనేక లిఫ్టులను పూర్తి చేశారని, లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులు పూర్తికాకపోయినా ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రణాళికలు, చర్యలు గత ప్రభుత్వ హయాంలోనే చేపట్టినట్లు గుర్తు చేశారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ఆలోచన కూడా కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించిందని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని, ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో కొన్ని రకాల పంటలను మాత్రమే కొనుగోలు చేస్తున్న పరిస్థితి నెలకొందని విమర్శించారు. ప్రభుత్వం అన్ని రకాల పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మార్కెట్లకు భారీగా ధాన్యం వచ్చినా కొనుగోలు ప్రక్రియను సమర్థంగా నిర్వహించేవారని, ప్రస్తుతం వచ్చిన కొద్దిపాటి ధాన్యాన్ని కూడా పూర్తిస్థాయిలో కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో రైతులకు న్యాయం జరిగిందని అన్నారు. ఎరువుల కొనుగోలు కోసం యాప్ విధానాన్ని తీసుకురావడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. రాష్ట్రంలో ఎంతోమంది రైతులకు చదువు రాకపోవడంతో యాప్ ఆధారిత విధానం వారికి ఇబ్బందికరంగా మారుతుందని, వెంటనే ఆ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎరువుల కొరత ఏర్పడిందని ఆరోపించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేసే ప్రయత్నాలను రైతాంగం సహించబోదని హెచ్చరించిన అంజయ్య యాదవ్, ఈ విషయంలో ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, ఈట గణేష్, నటరాజన్, లక్ష్మణ్ నాయక్, దేవేందర్ యాదవ్, చీపిరి రవి యాదవ్, నక్కల వెంకటేష్, యాదగిరి, గోవిందు అశోక్, గోపాల్, ఎస్పీ శివ, జెట్ట కుమార్, యుగంధర్, రామకృష్ణ, అశోక్, బాబ ఖోరీ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ముసుగులో రైతు నోట్లో మట్టి! సుందరీకరణ పేరిట సాగు భూముల కబ్జా!

అశ్వారావుపేటలో వింత పోకడలు

ఐదు కోట్ల పనుల కోసం పామాయిల్ తోటల ధ్వంసం

ఆవేదనలో అన్నదాతలు!



లోకల్ గైడ్ : అశ్వారావుపేట:రైతే దేశానికి వెన్నెముక ఇది కేవలం వేదికలపై చెప్పే ఉపన్యాసాలకే పరిమితమా? క్షేత్రస్థాయిలో అన్నదాతల పరిస్థితి చూస్తే అవుననే అనక తప్పదు. ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకంటూ ప్రభుత్వం చేపట్టిన ఒక అభివృద్ధి కార్యం, రైతుల నోట్లో మట్టి కొడుతోంది. అశ్వారావుపేటలో ఐదు కోట్ల రూపాయల భారీ వ్యయంతో సాగుతున్న దొంతికుంట చెరువు సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ పనులు స్థానిక రైతాంగాన్ని రోడ్డున పడేస్తున్నాయి.

### నిబంధనలు పాతరేసి.. పొలాలను మింగేసి!

దొంతికుంట చెరువు చుట్టూ ఎనిమిది మీటర్ల వెడల్పుతో వాకింగ్ ట్రాక్ నిర్మించి స్థానికులకు అందుబాటులోకి తేవాలన్నది ప్రభుత్వ సంకల్పం. అయితే, ఈ ట్రాక్ నిర్మాణం ప్రస్తుతం ఉన్న చెరువు కట్ట



లోపలి వైపు మాత్రమే జరగాల్సి ఉంది. గతంలో బఫర్ జోన్‌కు సంబంధించిన వివాదంలో కోర్టు సైతం ఇదే విషయాన్ని స్పష్టం చేస్తూ, అధికారుల హామీ మేరకు అనుమతులు ఇచ్చింది. కానీ, క్షేత్రస్థాయిలో కాంట్రాక్టర్లు, అధికారులు కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ వింత పోకడలకు తెరలేపారు.చెరువు కట్ట లోపల చేయాల్సిన పనులను వదిలేసి, నిబంధనలకు విరుద్ధంగా పక్కనే ఉన్న రైతుల ఆయకట్టు భూముల్లోకి జెసిబిలతో దూసుకువచ్చారు. పద్దం ప్రసాదు, సంకురాత్రి దుర్గాప్రసాద్ అనే రైతుల సొంత భూములను దౌర్జన్యంగా ఆక్రమించి, వాకింగ్ ట్రాక్ కోసం భారీగా మట్టిని కుమ్మరించారు. దశాబ్దాలుగా వారు ఎంతో ఆశతో పెంచుకుంటున్న పామాయిల్ చెట్లను జెసిబిలతో పీకిపారేశారు. మరికొన్ని చోట్ల చెట్లను మట్టితో కప్పివేస్తూ అన్నదాతల కడుపు కొడుతున్నారు. దశాబ్దాలుగా ఈ భూమినే నమ్ముకుని బతుకుతున్నాం. సుందరీకరణ పేరుతో మా పొలాలను స్మశానాలుగా మారుస్తారా? ఐదు కోట్ల అభివృద్ధి పనులపై ఉన్న ప్రేమ, మా లాంటి రైతులపై ఎందుకు లేదంటూ బాధిత రైతులు తమ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

### ఆయకట్టు నీటి కాలువలు పూడ్చివేత!

ఈ దౌర్జన్యం ఇంతటితో ఆగలేదు. దొంతికుంట చెరువు నీటిపై ఆధారపడి చుట్టుపక్కల వందలాది ఎకరాల్లో రైతులు పంటలు పండిస్తున్నారు. కాగా, పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పంట పొలాలకు నీరందించే ప్రధాన కాలువలను సైతం పూడ్చివేశారు. దీనివల్ల భవిష్యత్తులో ఈ కాలువలను పునరుద్ధరించడం కూడా అసాధ్యంగా మారే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. నీరు అందక పంటలు ఎండిపోతే తమ పరిస్థితి ఏమిటని ఆయకట్టు రైతాంగం గగ్గోలు పెడుతోంది.

### న్యాయం జరగకపోతే పనులు అడ్డుకుంటాం!

తమకు జరుగుతున్న అన్యాయంపై రైతులు ఇప్పటికే స్థానిక ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తున్న అధికారుల తీరుపై మరోసారి న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు. ?జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించాలని, ?నష్టపోయిన రైతులకు తక్షణమే న్యాయం చేయాలని, కాలువలను పునరుద్ధరించాలని, ?నిబంధనల ప్రకారం చెరువు కట్ట లోపలి భాగంలోనే వాకింగ్ ట్రాక్ నిర్మించాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు. ?అధికారులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడకపోతే, సుందరీకరణ పేరుతో జరుగుతున్న ఈ రూ. 5 కోట్ల పనులను క్షేత్రస్థాయిలో అడ్డుకుంటామని, ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోమని రైతాంగం హెచ్చరిస్తోంది. అభివృద్ధి అవసరమే కానీ అది అన్నదాతల బతుకులను బలితీసుకునేదిగా ఉండకూడదని వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

# రైతులకు పంట బీమా రక్షణ కల్పించాలి

## పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

## వ్యవసాయ శాఖ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు

ప్రకృతి వైపరీత్యాల నుంచి రైతులను కాపాడేందుకు చర్యలు అవసరం

వ్యవసాయ శాఖ ఏడిఏ రమాదేవికి వినతిపత్రం సమర్పణ





( లోకల్ గైడ్ షాద్ నగర్ )రైతులు ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితులు, పంటల నష్టాలతో తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో వారికి ఆర్థిక భరోసా కల్పించే పంట బీమా పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలని బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని రైతులకు పంట బీమా సౌకర్యాన్ని పునరుద్ధరించి సమర్థవంతంగా అమలు చేయాలని కోరుతూ ఆయన ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ఏడి రమాదేవికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయం అనేది పూర్తిగా ప్రకృతిపై ఆధారపడి ఉంటుందని, వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, కరువు పరిస్థితుల కారణంగా రైతులు పెట్టుబడులు కోల్పోయి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో పాటు ఇతర పంట బీమా పథకాలను రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేయాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు సకాలంలో బీమా పరిహారం అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పంట బీమా ప్రయోజనాలను రైతులకు వివరించాలని, బ్యాంకులు మరియు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి బీమా అమలులో పారదర్శకతను పాటించాలని సూచించారు. రైతుల భవిష్యత్తు భద్రత, వ్యవసాయ రంగ స్థిరత్వం కోసం పంట బీమా అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన, ప్రభుత్వం ఈ అంశంపై తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హాజీపల్లి గ్రామ డిప్యూటీ సర్పంచ్ గంగాధర్, శ్రీనివాస్ చారి, బీజేపీ సీనియర్ నాయకుడు బాలిరెడ్డి, భాస్కర్ పటేల్, కృష్ణ యాదవ్, ప్రభాకర్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు..

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

ఆదివారం - 21-జూన్ - 2026

## అశ్వారావుపేటలో గులాబీ శంఖారావం

## హరీష్ రావు పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాసాని చంద్రమోహన్

క్షేత్రస్థాయిలో జోష్ నింపుతున్న కాసాని వ్యూహాలు



లోకల్ గైడ్ : ?అశ్వారావుపేట నియోజకవర్గంలో గులాబీ దళం సరికొత్త వ్యూహాలతో కదనరంగంలోకి దూకుతోంది. పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ ఈ నెల 23వ తేదీన బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అశ్వారావుపేట నియోజకవర్గానికి రానున్నారు. ఈ పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీ ముఖ్య నేత కాసాని చంద్రమోహన్, కార్యక్రమ విజయవంతం కోసం తన భుజస్కంధాలపై పూర్తి బాధ్యతలు వేసుకొని అహర్నిశలు కృషి చేస్తున్నారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసేందుకు శరవేగంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ??హరీష్ రావు పర్యటనను గ్రాండ్ సక్సెస్ చేయడం కోసం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో ప్రత్యేక సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రతి మండల కమిటీలో 6 నుండి 8 మంది చొప్పున సభ్యులు ఉంటారని, మొత్తంగా దాదాపు 40 మందితో కూడిన ఈ భారీ సమన్వయ బృందం ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి. 23న అవగాహన సదస్సు కాసాని చంద్రమోహన్ పిలుపు అశ్వారావుపేట నియోజకవర్గ భవిష్యత్తుకు, పార్టీ బలోపేతానికి ఈ పర్యటన అత్యంత కీలకమని, సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారి ఆధ్వర్యంలో జరగబోయే ఈ అవగాహన సదస్సుకు నియోజకవర్గంలోని గులాబీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అంతా భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని, ?ఈ పర్యటనను విజయవంతం చేయడం ద్వారా అశ్వారావుపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపేందుకు కాసాని చంద్రమోహన్ నేతృత్వంలోని బృందం చేస్తున్న కృషి ఇప్పుడు స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది.

## మోడల్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం.



లోకల్ గైడ్/బంట్వారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని శనివారం ప్రిన్సిపాల్ బ్యూలా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వివిధ యోగాసనాలు చేసి యోగ ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ బ్యూలా మాట్లాడుతూ... యోగ భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప ఆధ్యాత్మిక, ఆరోగ్య సంపద అని అన్నారు. యోగాభ్యాసం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. నేటి ఆధునిక జీవనశైలిలో ఒత్తిడిని అధిగమించడానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ యోగను జీవితంలో భాగంగా చేసుకొని ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా యోగాసనాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.




నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 20 (లోకల్ గైడ్) కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విజయ డైరీ పురోగతిపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత శాఖల అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ డైరీ ద్వారా పాడి రైతులకు అందుతున్న సేవలు, పాల సేకరణ సామర్థ్యం పెంపు, మార్కెటింగ్ లో చేపట్టాల్సిన మార్పులపై చర్చించారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పాడి పరిశ్రమను లాభాల బాటలో నడిపించేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆదేశించారు. పాల సేకరణ కేంద్రాల విస్తరణ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రధాన ధ్యేయంగా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విజయ డైరీ ఉత్పత్తులు ఎల్లప్పుడూ నాణ్యతను పాటిస్తూ, మార్కెట్లో వాటి లభ్యతను విస్తృతం చేయడం ద్వారా వినియోగదారుల నమ్మకాన్ని చూరగొనాలని సూచించారు. పాడి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, రాయితీలను అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మహిళా సంఘాల ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పాడి పరిశ్రమ అభివృద్ధికి ఉన్న అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పేర్కొన్నారు. విజయ డైరీని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వ రంగ పాడి పరిశ్రమ అభివృద్ధి వల్ల పాడి రైతులు ఆర్థికంగా లాభం పొందడమే కాకుండా, ప్రజలకు మెరుగైన పాలు, పాల ఉత్పత్తులు అందుతాయని తెలిపారు. అనంతరం కలెక్టర్ కు విజయ డైరీ ఉత్పత్తులు సంస్థ అధికారులు అందించారు. ఈ సమావేశంలో విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, డిఆర్డీఓ విజయలక్ష్మి, పశుసంవర్ధక అధికారి బాలిగ్ అహ్మద్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఎల్డీఎం రాంగోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలి

## ప్రజల అర్జీలపై నిర్లక్ష్యం సహించేది లేదు: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 20 (లోకల్ గైడ్)ప్రజల నుంచి వచ్చే అన్ని రకాల రెవెన్యూ దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న భూభారతి, సాదా బైనామా, ప్రజావాణి అర్జీలు, పౌర సేవల ధ్రువీకరణ పత్రాల జారీ పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందుతున్న అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావివ్వకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా భూభారతి, ప్రజావాణి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం 60 రోజుల గడువు నిర్దేశించిందని, ఈ గడువులోపే ప్రక్రియ పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పౌర సేవల కింద జారీ చేసే కులం, ఆదాయం, నివాసం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలతో పాటు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాల దరఖాస్తులను సత్వరమే పరిశీలించి అర్హులైన వారికి వెంటనే ఆమోదం తెలపాలని తహసీల్దార్లకు స్పష్టం చేశారు. దరఖాస్తులను తిరస్కరించే పరిస్థితి ఏర్పడితే, సంబంధిత కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. సాదా బైనామా దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డి ఆర్ ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం,,

రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు




,లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను సాగునీటి పరంగా సస్యశ్యామలం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, జిల్లాలోని రైతాంగం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నీటి కలను సాకారం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సాగునీటి ప్రాజెక్టుల సమీక్ష సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, భూసేకరణ, నిధుల అవసరం, సాంకేతిక సమస్యలు, పెండింగ్ పనులపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. మీడియా సమావేశంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ....., ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా చారిత్రాత్మకంగా కరువు, వలసలు, నీటి కొరతకు ప్రతీకగా నిలిచిందని, ఆ పరిస్థితిని పూర్తిగా మార్చి పాలమూరును పచ్చని పంటలతో కళకళలాడే జిల్లాగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని సూచించారు. ఈ నెల 3, 4 తేదీలలో ముఖ్యమంత్రి స్వయంగా జిల్లాలో పర్యటించి వివిధ సాగునీటి ప్రాజెక్టులను పరిశీలించారని, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పనుల వేగంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని గుర్తు చేశారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భూసేకరణ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్న మంత్రి, ప్రస్తుతం భూసేకరణకు సంబంధించిన పెండింగ్ అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. ఎక్కడ భూ యజమానుల అభ్యంతరాలు ఉన్నాయి, ఎక్కడ పరిహారం సమస్యలు ఉన్నాయి, ఎక్కడ పరిపాలనా అనుమతులు అవసరమవుతున్నాయి అనే అంశాలన్నింటినీ సమీక్షించినట్లు వెల్లడించారు. రైతుల హక్కులకు భంగం కలగకుండా, చట్టబద్ధంగా, పారదర్శకంగా భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించినట్లు చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, జూరాల, నెట్టెంపాడు, భీమ తదితర ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి రంగంలో కొత్త చరిత్ర సృష్టిస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టుల ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా భూగర్భ జలాలు పెరిగి గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు కూడా గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం ద్వారా అచ్చంపేట, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల పరిధిలో సుమారు 4 లక్షల 45 వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా, గత కొన్నేళ్లుగా కేవలం మూడు మోటార్ల ద్వారానే నీటిని ఎత్తిపోస్తున్న పరిస్థితి నెలకొన్నట్లు మంత్రి తెలిపారు. దీనివల్ల రైతులకు పూర్తిస్థాయిలో ప్రయోజనం అందడం లేదని చెప్పారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఎల్లూరు నుంచి నీటిని తరలించే చర్యలు చేపట్టడంతో పాటు మోటార్ల పునరుద్ధరణ, ఆధునీకరణకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని, ప్రాజెక్టుల నిర్వహణలో సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రాజెక్టులను కేవలం నిర్మించడం మాత్రమే కాకుండా రైతులకు నిజమైన ప్రయోజనం చేకూరేలా సమర్థవంతంగా నిర్వహించడంపైనా దృష్టి సారిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ......, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలమూరు ప్రాంతానికి సంబంధించిన అన్ని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు తప్పకుండా పూర్తి అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. పాలమూరు జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండడం వల్ల ఈ ప్రాంత అభివృద్ధిపై ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూసేకరణ కోసం ఇప్పటికే రూ. 650 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, దీంతో భూసేకరణ ప్రక్రియ వేగవంతం అవుతోందని ఎంపీ తెలిపారు. రైతులకు న్యాయం జరిగేలా, ప్రాజెక్టు పనులు ఆలస్యం కాకుండా ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. నేటి సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలన్నింటినీ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఎంపీ వెల్లడించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి అవసరమైన నిధుల విడుదల, పరిపాలనా అనుమతులు, భూసేకరణ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను కేవలం అభివృద్ధి కార్యక్రమాలుగా కాకుండా రైతుల భవిష్యత్తును మార్చే మహత్తర కార్యక్రమాలుగా భావిస్తోందని సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ప్రాజెక్టుల పూర్తి ద్వారా వ్యవసాయోత్పత్తి పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, వలసలు తగ్గి రైతుల ఆదాయం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి విప్లవానికి నాంది పలికే ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షలాది మంది రైతుల జీవితాల్లో గుణాత్మక మార్పు చోటుచేసుకోనుందని, పాలమూరును సస్యశ్యామల జిల్లాగా మార్చాలన్న ప్రభుత్వ సంకల్పం త్వరలోనే ఫలితాలను ఇస్తుందని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# నల్గొండ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడ కోమటిరెడ్డి ప్రతీక్ ఉన్నత పాఠశాలలో నెలరోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ప్రారంభం.

బొట్టుగూడ స్కూల్ ద్వారా పదవ తరగతిలో 95 శాతం మార్కులు సాధించిన విద్యార్థులను విమానం ద్వారా వివిధ ప్రాంతాల పర్యటనకు పంపిస్తాము .

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడి.



లోకల్ గైడ్ .నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఆగస్టు నాటికి నల్గొండ నియోజకవర్గ పరిధిలోని 40 ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించి మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడలో ఉన్న కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అంతేకాక ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను, ఒకేషనల్ జూనియర్ కళాశాలను సైతం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అభివృద్ధి నిర్మాణాలలో కనిపించదని, విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడం ద్వారా వారి జీవితా లు మారిపోతాయని ,అందువలన విద్య పైన తాను ఎక్కువగా దృష్టి సారించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నిర్మించిన బొట్టు గూడా కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ద్వారా విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, ఐఐటీలను సాధించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ సంవత్సరం పదవ తరగతిలో ప్రతీక్ ప్రభుత్వ పాఠశాల ద్వారా 95% పైగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను తన సొంత నిధులతో ఢిల్లీకి విమానంలో పంపిస్తామని, అందువల్ల విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు .గత సంవత్సరం నల్గొండ జిల్లా, తిప్పర్తి పాఠశాల విద్యార్థులు 13 మంది 97 ,98% ఉత్తీర్ణత సాధిస్తే వారందరినీ విమానంలో విశాఖపట్నం పంపించడమే కాకుండా, స్టార్ హోటల్ ఏర్పాటు చేసి అరకు ఇతర పర్యాటక ప్రాంతాలన్నింటిని ఉచితంగా తిరిగి వచ్చేలా ఏర్పాటు చేశామన్నారు. కోమటిరెడ్డి ప్రతీక్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఐఐటి, ఎంబీబీఎస్ ,ఐపీఎస్, ఐఏఎస్లు సాధించాలని ఆ విధంగా లక్ష్యంతో చదవాలని, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లల లాగా చదివించాలని, ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివించాలని అవసరమైన విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహించాలని, పదవ తరగతికి తప్పనిసరిగా ప్రైవేటు క్లాసులు తీసుకోవాలన్నారు. ప్రతీక్ పాఠశాలలో నెలరోజుల్లో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేర్పించే విధంగా ల్యాబ్ ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు .బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 600 వరకు విద్యార్థుల సంఖ్య చేరుకున్నందున ఇకపై ఎలాంటి ప్రవేశాలు తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. త్వరలోనే హరే రామ హరే కృష్ణ వారి సహకారంతో పాఠశాల పిల్లలకు మంచి నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నల్గొండ నియోజకవర్గ పరిధిలోని 30 నుండి 40 పాఠశాలలను పైలెట్ మోడల్ లో తీసుకుని ఆ పాఠశాలల్లో తాగునీరు, టాయిలెట్లు, డ్యూయల్ డెస్క్ కంప్యూటర్లు, ఇతర సౌకర్యాలు కల్పించి మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దుతామని మంత్రి వివరించారు. జిల్లావ్యాప్తంగా పదవ తరగతిలో 95 % పైగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఇంటర్, మెడిసిన్, ఐఐటి వంటి కోచింగ్ లకు ఆర్థిక సహకారం అందిస్తామని తెలిపారు తెలంగాణలోనే నల్గొండ జిల్లా పాఠశాలలను మోడల్ పాఠశాలలు గా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను, ఒకేషనల్ జూనియర్ కళాశాలలను సందర్శించి 2 కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య, సౌకర్యాలు,అవసరమైన సౌకర్యాలు, తదితర వివరాలను ప్రిన్సిపల్స్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. కాగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 800 మంది, ఒకేషనల్ జూనియర్ కళాశాలలో 900 మంది విద్యార్థుల సంఖ్య ఉందని, వారికి సరిపడా గదులు లేవని గదుల కొరత ఉందని, అలాగే ఒకేషనల్ కళాశాలలో సామాగ్రి ఏర్పాటుకు గదులు అవసరం ఉన్నాయని, ప్రిన్సిపల్స్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని, చదువుకుంటే తప్పనిసరిగా మార్పు వస్తుందని ,ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గుణత్మక విద్యను అందిస్తే వారి భవిష్యత్తు మారిపోతుందని అన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం .రాజేందర్, ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ. ఉపేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు మంత్రి వెంట ఉన్నారు

## చర్ల మండలంలో రూ 1.73 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శంకుస్థాపన

దేవరపల్లి పంచాయతీలో సీసీ, గ్రావెల్ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభం



చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యమని భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం చర్ల మండలంలోని దేవరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 1.73 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. గ్రామాల్లో రహదారుల నిర్మాణం పూర్తయితే ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా కూడా సులభతరం అవుతుందని తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాల్లో ప్రస్తుతం అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ప్రతి గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి దశలవారీగా నిధులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. దేవరపల్లి పంచాయతీ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని పేర్కొంటూ, పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి, చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయుడు, లంక రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సభ్యులు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమకొండ గుండ్ల సింగారంలో ఉద్రిక్తత

300 పేదల గుడిసెల కూల్చివేత




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్20(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ గుండ్ల సింగారంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. శనివారం ఉదయం 5 గంటలకు హనుమకొండ ఆర్డీవో వెంకటేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది సుమారు 200 మంది పోలీసుల బందోబస్తుతో హనుమకొండ గుండ్ల సింగారంలోని గుడిసెల తొలగింపు ప్రక్రియ చేపట్టారు. దీంతో గుడిసె వాసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా తమకు కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయని అడ్డుకుంటే లీగల్ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు హెచ్చరించారని గుడిసె వాసులు వాపోయారు. గత ఐదు సంవత్సరాలుగా ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకొని ఆధార్ కార్డు, రేషన్ కార్డు కలిగి జీవిస్తున్నామని తమను ఇప్పటికిప్పుడు బయటికి పొమ్మంటే ఎక్కడికి పోవాలని గుడిసె వాసులు కన్నీటి పర్యంతమయ్యారు. గుడిసెల కూల్చివేతను నిరసిస్తూ నిరసన తెలిపిన సుమారు 30 మంది గుడిసె వాసులను పోలీసులు అరెస్టు చేసి కేయూ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\